సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి ...

visit us @ https://www.suryaepaper.com

సోమవారం | 26 జనవరి 2026 | విజయవాడ

నేటి దినపత్రిక 77 సూర్య www.suryaa.com

సంపుటి 19 | సంచిక 96

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర రుతువు, మాఘ మాసం బహుళ పక్షం అష్టమి రా.7.06, అశ్విని ఉ.10.58, వర్జ్యం ఉ.7.00 నుంచి 8.42 వరకు తిరిగి రా.7.58 నుంచి 9.28 వరకు రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.27 నుంచి 1.11 వరకు తిరిగి మ.2.39 నుంచి 3.23 వరకు

# అనంత ప్రజలు భేష్

- తాగు, సాగు నీటి సమస్యను పరిష్కరించుకున్నారు
- మన్‌కి బాత్‌లో అనంతపురం ప్రజలపై ప్రధాని మోడీ ప్రశంసలు
- ప్రజలు స్వయంగా 10 జలాశయాలను పునరుద్ధరించారని ప్రశంసలు
- 7 వేలకుపైగా చెట్లను నాటి పర్యావరణకు జవసత్వాలిచ్చారు
- 'భారత ఉత్పత్తులు అత్యుత్తమ నాణ్యతకు ప్రతీకలుగా నిలవాలి
- స్టార్టప్ ఇండియా ప్రారంభమై పది సంవత్సరాలు పూర్తి
- 2026 తొలి మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

6లో

తయారీ రంగంలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పేలా సంకల్పించాలని పరిశ్రమలు, స్టార్టప్‌లకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. భారతీయ ఉత్పత్తులు అత్యుత్తమ నాణ్యతకు మారుపేరుగా నిలవాలని చెప్పారు. 130వ 'మన్ కీ బాత్' ప్రసంగంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. పదేళ్ల క్రితం 2016లో ప్రారంభమైన దేశ స్టార్టప్ ప్రయాణంలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న యువత కృషిని ఆయన ప్రశంసించారు. భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతోందని ప్రధాని మోడీ తెలిపారు. ప్రపంచం మన వైపు చూస్తోందని, ఇలాంటి సమయంలో నాణ్యతపై దృష్టి పెట్టడమే మన అతిపెద్ద బాధ్యత అని పేర్కొన్నారు.



## ఓటర్ల దినోత్సవమే నాటకం



6లో

- ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఈసీ
- ఎన్నికల కమిషన్‌పై మమతా ఫైర్
- ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం చేస్తున్నారన్న వ్యాఖ్యలు

## యువగళంతో గేమ్ ఛేంజర్



2లో

- రాష్ట్ర రాజకీయాల్లో గేమ్ ఛేంజర్ యువగళం
- రాష్ట్ర రాజకీయాల దిశ దశను మార్చిన యువగళం
- యువగళం...రాష్ట్ర రాజకీయాలకు టర్నింగ్ పాయింట్
- యువత హృదయాల్లో నమ్మకం నింపిన లోకేశ్ పాదయాత్ర
- లోకేశ్ పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహం
- యువత ఆశలకు అజెండాగా మారిన ప్రస్థానం
- ప్రజాచైతన్యానికి ప్రతిరూపంగా నిలిచిన లోకేష్ పాదయాత్ర
- చారిత్రాత్మక పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి దేశ ఐక్యతకు పునాది

- అది దేశ విధిరాతను మార్చిన మహత్తర ఘట్టం స్వాతంత్ర్య పోరాటం
- న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాత్వత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువు
- మేడ్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మిషన్, డిజిటల్ చెల్లింపుల దిశగా భారతావని
- 77వ రిపబ్లిక్ డే సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు. సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు.



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## విరబూసిన పద్మాలు



- పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం
- ధర్మేంద్రకు పద్మవిభూషణ్, మమ్ముట్టికి పద్మభూషణ్
- మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్‌లకు పద్మశ్రీ పురస్కారం

వివరాలు-6లో

## రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం

- కేంద్ర నిధులతో నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టండి
- ఏపీ అభివృద్ధికి నల్లమల సాగర్, పూర్వోదయ ముఖ్యం
- బడ్జెట్ సెషన్‌లోనే అమరావతి రాజధానిగా రాజముద్ర
- జిల్లాల కలెక్టర్ల సదస్సుకూ ఎంపీల వర్చువల్ హాజరు
- టీడీపీపీ సమావేశంలో ఎంపీలకు సీఎం చంద్రబాబు నిర్దేశం

రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకంగా ఉండాలని, మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చనే దానిపై ఆలోచించి నిధులను రాబట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి అవకా శాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలన్నారు. ఆదివారం క్యాంపు కార్యాల యంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన టీడీపీపీ సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశా లు... కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులు వంటి అంశాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి టీడీపీ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రి లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు.



2లో

## భారతీయులకు హెచ్-1బీ వీసా కష్టాలు




6లో

**2027 వరకు ఇంటర్వ్యూ స్లాట్లు లేనట్టే!**

అమెరికాలో స్థిరపడాలనే సాఫ్ట్‌వేర్ నిపుణుల కలలకు 'వీసా స్టాంపింగ్' గండం చుట్టుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్లోని అమెరికా కాన్సులేట్లలో హెచ్-1బీ వీసా ఇంటర్వ్యూల వెయిటింగ్ పీరియడ్ ఇప్పుడు ఏకంగా 2027 వరకు పెరిగిపోయింది. ఈ పరిణామం వేలాది మంది భారతీయ ఐటీ నిపుణుల జీవితాలను అతలాకుతలం చేస్తోంది.

## అంతా ఇంతే!




ఫోన్ ట్యాపింగ్‌కు ఇచ్చారా! అని అడుగుతున్నారు సార్

## ఫిబ్రవరి 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలనుద్దేశించి ప్రసంగం
- స్పీకర్ అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ జరిగే అవకాశం
- సభ ఎజెండా, జరగాల్సిన రోజులపై నిర్ణయానికి చాన్స్
- ఈ సారికూడా వైసీపీ సభకు హాజరు అనుమానమే




2లో

## నాందేడ్ గురుద్వారాలో పవన్ ప్రార్ధనలు

- సిక్కుల మతగురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరం సందర్శన
- మహారాష్ట్ర సిఎంతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన డిప్యూటీ సిఎం

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్?తో కలిసి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాందేడ్?లోని తఖ్త్ సచ్ ఖండ్ హజూర్ సాహిబ్ గురుద్వారాను ఆదివారం దర్శించారు. సిక్కుల పదవ మతగురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరాన్ని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారాలో పవన్ కళ్యాణ్ పవిత్ర చాదర్?ను సమర్పించి నమస్కరించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమం నేపథ్యంలో నాందేడ్?కు వచ్చిన పవన్ కళ్యాణ్ మధ్యాహ్న సమయంలో సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు.



2లో

## పేద విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- విశాఖలోని సీతమ్మధార సాంఘిక సంక్షేమ వసతి గృహం ఆకస్మిక తనిఖీ



2లో

పేద విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నాడు విశాఖలోని సీతమ్మదార సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.




# యువగళంతో.. గేమ్ ఛేంజర్ !



- రాష్ట్ర రాజకీయాల్లో గేమ్ ఛేంజర్ యువగళం
- రాష్ట్ర రాజకీయాల దిశ దశను మార్చిన యువగళం
- యువగళం...రాష్ట్ర రాజకీయాలకు టర్నింగ్ పాయింట్
- యువత హృదయాల్లో నమ్మకం నింపిన లోకేశ్ పాదయాత్ర
- లోకేశ్ పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో కొత్త ఉత్సాహం
- యువత ఆశలకు అజెండాగా మారిన ప్రస్థానం
- ప్రజాచైతన్యానికి ప్రతిరూపంగా నిలిచిన లోకేష్ పాదయాత్ర
- చారిత్రాత్మక పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తికి గళం ఇచ్చిన ఉద్యమంగా, రాష్ట్ర రాజకీయాల దిశనే మార్చిన పాదయాత్రగా నారా లోకేష్ చేపట్టిన 'యువగళం'కు మూడేళ్లు పూర్తయ్యాయి. కోట్లాది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిబింబంగా సాగి.. ప్రజాచైతన్యమే లక్ష్యంగా చేపట్టిన ఈ పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు దారితీసిందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. జగన్?మోహన్ రెడ్డి పాలనపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని సమీకరించి ఉద్యమరూపం దాల్చిన కార్యక్రమంగా యువగళం గుర్తింపు పొందింది. 2023 జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత ప్రారంభమైన యువగళం పాదయాత్ర... ఉమ్మడి 11 జిల్లాల్లో విస్తృతంగా సాగింది. 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు,మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు నిరంతరంగా కొనసాగి మొత్తం 3,132 కిలోమీటర్ల మేర పాదయాత్ర జరిగింది. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా వినడమే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశంగా సాగింది. ఉద్యోగాల లేమితో నిరాశలో ఉన్న యువత, భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన మహిళలు, పెరిగిన పన్నులు,బాదుడుతో ఇబ్బందులు ఎదుర్కొన్న సామాన్య ప్రజలు యువగళం పాదయాత్రలో తమ సమస్యలను వెల్లడించారు. ప్రజల కష్టాలను వింటూ, భరోసా ఇస్తూ నారా లోకేష్ సాగిన తీరు రాజకీయంగా కొత్త చర్చకు దారితీసింది. పాదయాత్ర సందర్భంగా చేసిన ప్రసంగాల్లో ప్రభుత్వ విధానాలపై విమర్శలతో పాటు భవిష్యత్తు అభివృద్ధిపై స్పష్టమైన దృక్పథాన్ని లోకేష్ వెల్లడించారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు భద్రత, సామాన్యులకు పాలనా పారదర్శకత వంటి అంశాలు యువగళం అజెండాగా నిలిచాయి.యువగళం పాదయాత్ర జరిగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఈ ఉద్యమ ప్రభావానికి నిదర్శనంగా భావిస్తున్నారు. పాదయాత్రతో ప్రజల్లో ఏర్పడిన రాజకీయ చైతన్యం ఎన్నికల ఫలితాల్లో ప్రతిఫలించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువగళం పాదయాత్రతో టీడీపీకి కొత్త ఊపిరి వచ్చిందని, పార్టీ క్యాడర్?లో ఆత్మవిశ్వాసం పెరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నారా లోకేష్ ఈ పాదయాత్రతో రాష్ట్ర రాజకీయాల్లో తనదైన స్థానం సంపాదించుకున్నారని, ఇది కేవలం ఒక పాదయాత్ర కాకుండా రాజకీయ పునర్జీవనానికి బాటలు వేసిన ఉద్యమమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

కుప్పం నుంచి సమరశంఖం

జగన్?మోహన్ రెడ్డి పాలనపై ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తికి గళం ఇచ్చిన ఉద్యమంగా 'యువగళం' పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచింది. యువనేత నారా లోకేష్ చేపట్టిన ఈ పాదయాత్ర... అధికార అహంకారానికి ఎదురుగా ప్రజాస్వామ్య సమరశంఖంగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.2023 జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత ప్రారంభమైన యువగళం పాదయాత్ర...ఉమ్మడి 11 జిల్లాల మీదుగా విస్తరించింది. 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు,మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల గుండా 226 రోజుల పాటు నిరంతరంగా సాగింది. మొత్తం 3,132 కిలోమీటర్ల మేర సాగిన ఈ మహాప్రస్థానం...ప్రజల మధ్య రాజకీయ పోరాటాన్ని నడిపిన కార్యక్రమంగా గుర్తింపు పొందింది.ఉద్యోగాల లేమితో నిరాశలో ఉన్న యువత, భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన మహిళలు, అధిక పన్నులు—బాదుడుతో నలిగిన సామాన్య ప్రజలు యువగళం పాదయాత్రలో తమ సమస్యలను నేరుగా వెల్లడించారు. ప్రజల కష్టాలను వింటూ, కన్నీళ్లను తుడుస్తూ సాగిన లోకేష్ యాత్ర... రాజకీయ నాయకత్వంపై నమ్మకాన్ని తిరిగి తీసుకువచ్చిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందే ఎండగట్టడమే కాకుండా, భవిష్యత్తు పాలనపై స్పష్టమైన దృక్పథాన్ని నారా లోకేష్ ఈ పాదయాత్రలో వెల్లడించారు. యువతకు ఉద్యోగాలు, మహిళలకు భద్రత, సామాన్యులకు న్యాయం వంటి అంశాలు యువగళం అజెండాగా నిలిచాయి. కుప్పం నుంచి మొదలైన యువగళం... రాష్ట్రవ్యాప్తంగా ప్రజల గళంగా మారి రాజకీయ సమీకరణాలను మార్చిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది కేవలం ఒక పాదయాత్ర కాకుండా... అధికారాన్ని ప్రశ్నించిన ప్రజా ఉద్యమంగా చరిత్రలో నిలిచిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. యువగళం పాదయాత్ర జగన్మోహన్ రెడ్డి మాదిరి శని, ఆదివారాల్లో వీక్లీ ఆఫ్ లతో ఆషామాషీగా ముందుకు సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామం లేకుండా నారా లోకేష్ పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండల్లో సైతం యువగళం ఆగలేదు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జోరువర్షంలో సైతం యాత్రను కొనసాగించారు. పాదయాత్ర సందర్భంగా వేరుకున్న సమయంలో అభిమానుల తాకిడికి గాయపడి చేయినొప్పితో బాధపడుతున్న సమయంలో కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని దాక్టర్లు చెప్పినా యువనేత లెక్కచేయలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఓర్పుతో ముందుకు సాగారు. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70 బహిరంగ సభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు, 8 రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి రాతపూర్వకంగా 4,353 వినతిపత్రాలు అందగా, 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నరమందికి పైగా ప్రజలు నేరుగా యువనేతను కలుసుకుని తమ కష్టాలు చెప్పుకున్నారు.

రాయలసీమ ప్రేమ

రాయలసీమ రాజకీయాల్లో గతంలో ఎవరూ చేయని విధంగా సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి యువనేత నారా లోకేష్ చరిత్ర సృష్టించారు. 'యువగళం' పేరుతో సాగిన ఈ పాదయాత్ర... సీమ ప్రజల ఆవేదనకు స్వరం ఇచ్చిన ఉద్యమంగా మారింది. అధికారంలో ఉన్నప్పటికీ సీమను విస్మరించారన్న ఆరోపణలకు ఇది ప్రత్యక్ష ప్రతిస్పందనగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.124 రోజుల పాటు విరామం లేకుండా సాగిన యువగళం పాదయాత్ర... రాయలసీమలోని 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,587 కిలోమీటర్ల మేర కొనసాగింది. ఎండా, వానా, అలసట అన్నది లెక్కచేయకుండా గ్రామం గ్రామం తిరుగుతూ ప్రజల మధ్యే నడిచిన లోకేష్... సీమ ప్రజల బాధలను నేరుగా విన్నారు. ఈ పాదయాత్ర అనుకున్నా ప్రజలతో మమేకమైన రాజకీయ ఉద్యమంగా నిలిచింది.యువగళం పాదయాత్రకు రాయలసీమలో లభించిన అపూర్వ స్పందన... నాటి అధికార పార్టీ పెద్దలకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ప్రజల నుంచి వెల్లువెత్తిన మద్దతుతో అధికార వర్గాల్లో ఆందోళన మొదలైందన్న వ్యాఖ్యలు వినిపించాయి. పాదయాత్రను అడ్డుకునేందుకు అనుమతుల పేరుతో, పోలీసు బలగాల మోహరింపుతో అధికార పార్టీ అన్ని రకాల ప్రయత్నాలు చేసిందని టీడీపీ వర్గాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.అయితే అధికార అడ్డంకులకు లోనుకాకుండా ఉక్కుసంకల్పంతో యువగళం పాదయాత్రను నారా లోకేష్ కొనసాగించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ వేసిన ప్రతి అడ్డుగోడను ఛేదిస్తూ ముందుకుసాగిన యువగళం... అధికారానికి ఎదురు నిలిచిన ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంది. యువగళాన్ని అడ్డుకోవడం అధికార పార్టీ తరం కాలేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. రాయలసీమలో యువగళం పాదయాత్రతో టీడీపీకి కొత్త ఊపిరి వచ్చింది. క్యాడర్?లో ఆత్మవిశ్వాసం పెరిగింది. యువనేత నారా లోకేష్ సీమ ప్రజల మనసులను గెలుచుకున్నారని, ఈ పాదయాత్ర సీమ రాజకీయాల్లో శాశ్వత ముద్ర వేసిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

దద్దరిల్లిన దక్షిణకోస్తా

యువనేత నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర దక్షిణకోస్తా జిల్లాలను కుదిపేసింది. నెల్లూరు నుంచి కృష్ణా వరకు సాగిన ఈ పాదయాత్ర... సమస్యలతో అల్లాడుతున్న మారిన అధికార వర్గాల్లో ప్రకంపనలు రేపిందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. యువగళం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపిందో దక్షిణకోస్తాలో స్పష్టంగా కనిపించిందని విశ్లేషకులు అంటున్నారు.ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 10 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ 31 రోజులపాటు 459 కిలోమీటర్ల మేర యువగళం పాదయాత్ర సాగింది. అడుగడుగునా ప్రజల నుంచి లభించిన స్పందనతో ఈ యాత్ర జనసంద్రంలా మారింది. గ్రామం గ్రామం, పట్టణం పట్టణం యువనేతకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ప్రకాశం జిల్లాలో 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 17 రోజులపాటు 220 కిలోమీటర్లు, గుంటూరు జిల్లాలో 7 నియోజకవర్గాల్లో 16 రోజులపాటు 236 కిలోమీటర్లు, కృష్ణా జిల్లాలో 6 నియోజకవర్గాల పరిధిలో 8 రోజులపాటు 113 కిలోమీటర్ల మేర యువగళం పాదయాత్ర కొనసాగింది. ప్రతి జిల్లాలోనూ ప్రజల స్పందన అంతకంతకూ ఉధృతమైందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.విజయవాడ నగరంలో యువగళం పాదయాత్రకు లభించిన స్పందన ప్రత్యేకంగా నిలిచింది. తెల్లవారుజామున 4.30 గంటల వరకూ కూడా ప్రజలు రోడ్ల వెంట నిలబడి యువనేత కోసం ఎదురుచూశారు. రాత్రి,పగలు తేడా లేకుండా ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావడం అధికార వర్గాలను ఆందోళనకు గురిచేసిందన్న వ్యాఖ్యలు వినిపించాయి.దక్షిణకోస్తాలో యువగళం పాదయాత్ర ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని నింపిందని, అధికారంపై వ్యతిరేకతను సమీకరించడంలో కీలక పాత్ర పోషించిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. యువనేత నారా లోకేష్ ప్రజల మధ్యకు వెళ్లిన తీరు... ఈ పాదయాత్రను కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

గోదావరి ఉప్పొంగింది

యువనేత నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర గోదావరి జిల్లాల్లో ఉప్పొంగింది. ఉభయగోదావరి జిల్లాల్లో సాగిన ఈ పాదయాత్ర... జనజాతరను తలపిస్తూ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తి యువగళం రూపంలో బయటపడిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.ఉభయగోదావరి జిల్లాల్లోని 17 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 23 రోజులపాటు యువగళం పాదయాత్ర సాగింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 8 నియోజకవర్గాల పరిధిలో 11 రోజులపాటు 225.5 కిలోమీటర్ల మేర, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 9 నియోజకవర్గాలు.. రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, పెద్దాపురం, పిఠాపురం, తుని , పరిధిలో 12 రోజులపాటు 178.5 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. మొత్తం 404 కిలోమీటర్ల మేర సాగిన ఈ మహాప్రస్థానం... ప్రజల స్పందనతో మరింత ఉధృతమైంది.పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో 79 రోజుల విరామం తర్వాత నవంబర్ 27న రాజోలు నియోజకవర్గంలోని పొదలాడ వద్ద 'యువగళం 2.0'గా పాదయాత్ర పునఃప్రారంభమైంది. ఈ దశలో యువగళానికి లభించిన స్పందన గణాన్ని మించి ఉండటం రాజకీయ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది.విరామం తర్వాత పునఃప్రారంభమైన యువగళం 2.0లో ప్రజలు రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. చంద్రబాబు అరెస్టుపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం, అధికారంపై వ్యతిరేకత పాదయాత్రకు బలంగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అడుగడుగునా ప్రజలు యువనేతకు నీరాజనాలు పలికారు.గోదావరి జిల్లాల్లో యువగళం పాదయాత్రతో టీడీపీ క్యాడర్?లో కొత్త ఉత్సాహం కనిపించిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. యువనేత నారా లోకేష్ ప్రజల మధ్యకు వెళ్లిన తీరు... ఈ పాదయాత్రను కేవలం రాజకీయ కార్యక్రమంగా కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

ఉత్తరాంధ్ర ఉత్తేజం

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇచ్ఛాపురం వరకు కొనసాగించాలనుకున్న 'యువగళం' పాదయాత్రను యువనేత నారా లోకేష్ అనివార్య పరిస్థితుల్లో విశాఖ జిల్లా అగనంపూడి వద్దే ముగించాల్సి వచ్చింది. అయితే యాత్ర పరిమితంగా సాగినప్పటికీ... ఉత్తరాంధ్రలో యువగళం కలిగించిన ఉత్తేజం మాత్రం తగ్గలేదు. రాజకీయ వర్గాల్లోనూ ఈ స్పందనపై చర్చ మొదలైంది.ఉమ్మడి విశాఖ జిల్లాలో కేవలం 7 రోజుల పాటు 113 కిలోమీటర్ల మేర యువగళం పాదయాత్ర కొనసాగినా... ప్రజలు ఉత్సాహంగా యువనేత వెంట నడిచారు. పాయకరావుపేట, యలమంచిలి, అనకాపల్లి, పెందుర్తి, గాజువాక నియోజకవర్గాల్లో సాగిన పాదయాత్ర... అడుగడుగునా జనసంద్రమైంది. యువనేతకు లక్షలాది ప్రజలు, అభిమానులు, మహిళలు నీరాజనాలు పలికారు.టీడీపీ,జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యువగళానికి ఊతమిచ్చారు. రోడ్డుపైకి వచ్చిన జనంతో అధికార వర్గాలు అప్రమత్తమయ్యాయన్న వ్యాఖ్యలు వినిపించాయి. పరిమిత దూరంలోనే యువగళం ఉత్తరాంధ్రలో రాజకీయ వేడి పెంచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ వివిధ వర్గాలతో ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. మహిళలు, బీసీలు, రిటైర్డ్ ఉద్యోగులు, మత్స్యకారులు, యాదవులు, అగ్రిగోల్డ్ బాధితులు, మీ సేవా ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను లోతుగా తెలుసుకున్నారు. ఆయా వర్గాల ఆవేదనలను గమనించి పరిష్కారాలపై పలు హామీలు ఇచ్చారు.ఉత్తరాంధ్రలో యువగళం పాదయాత్రతో ప్రజల్లో రాజకీయ చైతన్యం మరింత పెరిగిందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. యాత్ర పూర్తి స్థాయిలో సాగకపోయినా... యువనేత నారా లోకేష్ ప్రజల మధ్యకు వెళ్లిన తీరు ఈ ప్రాంత రాజకీయాల్లో స్పష్టమైన ప్రభావం చూపిందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

హామీల అమలుదిశగా ప్రజాప్రభుత్వం అడుగులు

సుదీర్ఘ యువగళం పాదయాత్రలో ప్రజల మధ్యకు వెళ్లి అన్నివర్గాల ఆకాంక్షలను నేరుగా తెలుసుకున్న యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీల అమలుదిశగా ప్రజాప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మాటలకే పరిమితం కాదన్న విషయాన్ని చేతల్లో చూపిస్తూ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తొలిరోజునే మెగా డీఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేయడం దీనికి స్పష్టమైన ఉదాహరణగా మారింది. మెగా డీఎస్సీకి సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేసి, కేవలం 150 రోజుల వ్యవధిలోనే నియామక ప్రక్రియను పూర్తిచేసి 15,941 మందికి టీచర్ ఉద్యోగ నియామక పత్రాలు అందించడం ప్రభుత్వ వేగానికి నిదర్శనంగా నిలిచింది.యువగళం పాదయాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఆ హామీ అమలుకు ఇప్పటికే బలమైన పునాది పడింది. ఇప్పటివరకు 16 లక్షల ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో రూ.23.5 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు సంబంధించి అవగాహన ఒప్పందాలు కుదిరినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ – నిప్పాన్ స్టీల్స్, టీసీఎస్, కాగ్నిజెంట్, ఎల్?జీ ఎలక్ట్రానిక్స్ వంటి దేశ, విదేశీ దిగ్గజ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం విశేషంగా మారింది.







## రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకంగా ఉండాలని, మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చనే దానిపై ఆలోచించి నిధులను రాబట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన టీడీపీ సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు... కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులు వంటి అంశాలపై చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి టీడీపీ లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రి లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపీలకు కొన్ని శాఖలను అప్పజెప్పామని... ఆయా శాఖలకు సంబంధించి ఏపీలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు మంత్రులు, సెక్రటరీలతో మాట్లాడాలని అన్నారు. కేంద్రంతో సంప్రదింపులు జరపాల్సిన సమయంలో ఆయా శాఖలకు సంబంధించి కేంద్రంలో ఉన్న ప్రతిని ధులతో మాట్లాడి.. రాష్ట్రానికి మేలు జరిగేలా పనులను, నిధులను సాధించాల్సిన బాధ్యతను ఎంపీలు తీసుకోవాలని సీఎం చెప్పారు. రాష్ట్ర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపీలు అందరూ పాల్గొనాలని ఆదేశించారు. వెనకబడిన ఉత్తరాంధ్ర–రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకం, పోలవరం–నల్లమల సాగర్.. ఈ మూడింటిని ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలన్నారు. అలాగే ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ సెషన్లోనే బిల్లు పెట్టబోతున్నారని... దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులతో టచ్ లో ఉండాలని సీఎం సూచించారు. వీటితో పాటు.. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందనే అంశాలను పార్లమెంటులో వివిధ సందర్భాల్లో ప్రస్తావించాలని సూచించారు. సభలో టీడీపీకి చెందిన ఎంపీలందరూ మాట్లాడాలని, సమస్యల ఉత్పన్నమైనా పట్టు వదలకుండా ప్రయత్నించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వివాదాలు వద్దు.. నీళ్లు కావాలి :** కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెడుతున్న క్రమంలో ఏపీ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపేలా చూడాలని ఎంపీలకు సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాల ఇచ్చామని సీఎం సమావేశంలో ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు.. ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలని... దీనికి సంబంధించి రూ.12,000 కోట్లు ఇంకా కేంద్రం నుంచి రావాలని చెప్పారు. 2027 జూన్?లో జరిగే గోదావరి పుష్కరాల లోపు పోలవరం నిర్మాణం పూర్తి చేయగలిగితే బాగుంటుంది. రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన జలవనరుల ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. నల్లమల సాగర్ వంటి అంశాలు పార్లమెంటులో ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే ఏపీ వాదనలు గట్టిగా వినిపించాలని సూచించారు. తెలంగాణ కాళేశ్వరం నిర్మించి... మంజీరకు నీళ్లను తరలించింది... ఏపీ అభ్యంతరం చెప్పలేదన్న విషయాన్ని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఇదే సందర్భంలో నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం కరెక్ట్ కాదనే అంశాన్ని వివరించాలని సీఎం ఎంపీలకు స్పష్టం చేశారు. ఇక అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని, రెండో దశ అమరావతి కూడా ప్రారంభం కానుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఎక్కువ నిధులు రాబట్టడమే లక్ష్యం :** పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలను రూపొందించామని సీఎం చంద్రబాబు ఎంపీలకు వివరించారు. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ వేసేలా చూడాలని చెప్పారు. ముఖ్యంగా రైల్వే శాఖలో ఎక్కువగా నిధులు ఉంటాయని... వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను రైల్వే శాఖ పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉందని... పార్లమెంట్ నియోజకవర్గాల్లో అలాంటివి ఏమైనా ఉంటే... ఆ పనులను గుర్తించి.. నిధులను తెచ్చుకుని పనులు చేపట్టాలని సీఎం ఎంపీలకు సూచించారు. వైద్య రంగంలో ప్రస్తుతం రెండో స్థానంలో ఏపీ ఉందని... పీపీపీ పద్ధతుల్లో ఆస్పత్రుల నిర్మాణం చేపట్టేందుకు, వీజీఎఫ్ కూడా ఇచ్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు.

## పేద విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాఖ, జనవరి 25 : పేద విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమం పట్ల సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం నగరంలోని సీతమ్మధార సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో మంత్రి డివిజన్ బీవీ స్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ లో వంటగది, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశీలించిన మంత్రి అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి హాస్టల్ లో మెనూ వివరాలు, వసతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తరువాత విద్యార్థులతో కలసి మంత్రి టిఫిన్ చేశారు. హాస్టల్లో పరిశుభ్రత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతున్న సందర్భంలో పుట్టుకతో కాళ్ళు, చేతులు కలసి పోయి వంకర్లతో బాధపడుతున్న విద్యార్థి మారిపెల్లి చందును మంత్రి గమనించారు. వెంటనే విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వీడియో కాల్ లో ప్లాస్టిక్ సర్జరీ దాక్టర్ సుబ్బారెడ్డికి మంత్రి వివరించారు. విద్యార్థికి ఉచితంగా వైద్యం చేయించేలా చర్యలు తీసుకుంటానని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## ఫిబ్రవరి 11 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. ఫిబ్రవరి 14వ తేదీన రాష్ట్ర ఆర్థిక మంత్రి శాసనసభలో పూర్తిస్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. గతంలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ గడువు ముగియనుండటంతో, ఈసారి సమగ్రమైన వార్షిక బడ్జెట్ను ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. సమావేశాల తొలిరోజైన ఫిబ్రవరి 11న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం రాబోయే ఏడాది కాలంలో చేపట్టబోయే కీలక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రాధాన్యతలను వివరించనుంది. గవర్నర్ ప్రసంగం ముగిసిన వెంటనే, అదే రోజున స్పీకర్ అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించి, సభ ఎన్ని రోజులు జరగాలి, చర్చించాల్సిన అంశాలపై స్పష్టతనిస్తారు. ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఈ బడ్జెట్ సమావేశాలు మార్చి రెండో వారం వరకు కొనసాగే అవకాశం ఉంది. ఈ సుదీర్ఘ సెషన్లో బడ్జెట్పై చర్చతో పాటు, రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక బిల్లులను కూడా ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు అవసరమైన నిధుల కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ బడ్జెట్ సమావేశాల్లో కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పథకాలకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్ రూపకల్పన జరుగుతోంది. అదేవిధంగా, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతికి సంబంధించిన ప్రత్యేక నిధుల కేటాయింపులు ఉండవచ్చని సమాచారం. మరోవైపు, విపక్షాలు కూడా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమవుతున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు, హామీల అమలులో జాప్యం వంటి అంశాలపై సభలో వాడివేడి చర్చలు జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య వాదోపవాదాలతో ఈ సమావేశాలు అత్యంత కీలకంగా మారనున్నాయి. ప్రజలు కూడా తమకు మేలు చేసే పథకాలపై ఎలాంటి స్పష్టత వస్తుందోనని ఈ బడ్జెట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# నాందేడ్ గురుద్వారాలో పవన్ ప్రార్థనలు

- సిక్కుల మతగురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరం సందర్శన
- మహారాష్ట్ర సింఎంతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన డిప్యూటీ సీఎం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్?తో కలిసి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాందేడ్?లోని తఖ్త్ సచ్ ఖండ్ హజూర్ సాహిబ్ గురుద్వారాను ఆదివారం దర్శించారు. సిక్కుల పదవ మతగురువు గురు గోవింద్ సింగ్ సమాధి మందిరాన్ని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటైన ఈ గురుద్వారాలో పవన్ కళ్యాణ్ పవిత్ర చాదర్?ను సమర్పించి నమస్కరించారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షహీదీ సమాగమం నేపథ్యంలో నాందేడ్?కు వచ్చిన పవన్ కళ్యాణ్ మధ్యాహ్నం సమయంలో సచ్ ఖండ్ గురుద్వారాను సందర్శించారు. సిక్కు చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ గురుద్వారా వద్ద ఆయనకు సిక్కు మత పెద్దలు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. గురుద్వారా ప్రెసిడెంట్ డాక్టర్ విజయ్ సత్బీర్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్?కు సంప్రదాయ సిక్కు తలపాగాను ధరింపజేసి సత్కరించారు. అనంతరం దేవేంద్ర ఫడ్నవీస్?తో కలిసి గురుద్వారాలో ప్రవేశించిన పవన్ కళ్యాణ్ ప్రధాన మందిరంలో ప్రార్థనలు నిర్వహించారు. ప్రధాన మందిరంలో గురు గోవింద్ సింగ్ సాయుధ స్మృతికి చిహ్నంగా ఉంచిన ఆయుధాలను సమర్పించిన అనంతరం గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రాన్ని పవన్ కళ్యాణ్?తో పాటు దేవేంద్ర ఫడ్నవీస్?కు వేసి ఆశీర్వదించారు. ఆ తర్వాత సమాధి మందిరంలో ప్రదక్షిణలు నిర్వహించి ప్రార్థనలు పూర్తిచేశారు. అనంతరం గురుద్వారా ఎదుట సిక్కులు అత్యంత పవిత్రంగా భావించే నిషాన్ సాహిబ్ ధ్వజానికి మొక్కి భక్తిశ్రద్ధలు తెలిపారు. దర్శనం అనంతరం గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషిన్?ను పవన్ కళ్యాణ్, దేవేంద్ర ఫడ్నవీస్?తో కలిసి ప్రారంభించారు. భక్తులు సులభంగా విరాళాలు అందించేలా ఈ సదుపాయం ఉపయోగపడుతుందని గురుద్వారా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సిక్కు మత పెద్దలు గురుద్వారాకు పవన్ కళ్యాణ్ అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. సచ్ ఖండ్ గురుద్వారాను తొలిసారిగా సందర్శించిన సందర్భంగా పవన్ కళ్యాణ్?ను సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా జ్ఞాపికతో పాటు సిక్కులు ధరించే పవిత్ర ఆయుధమైన కిర్పాన్?ను బహూకరించారు. సిక్కు సంప్రదాయాలు, ఆచారాలపై పవన్ కళ్యాణ్ ఆసక్తిగా తెలుసుకున్నారు. గురుద్వారా సందర్శన అనంతరం పవన్ కళ్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడారు. గురు తేగ్ బహదూర్ సింగ్ దేశానికి త్యాగం, ధైర్యం, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆయన చేసిన త్యాగం భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. అలాంటి మహనీయుని 350వ షహీదీ సమాగమంలో పాల్గొనడం తనకు గర్వకారణమని తెలిపారు. ఈ సందర్శన ద్వారా సిక్కు సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలు మరింత దగ్గరగా అనుభూతి చెందానని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.




## అరసవల్లిలో అంగరంగ వైభవంగా రథసప్తమి

### భక్తులతో కిక్కిరిసిన ఆదిత్యుని ఆలయం



శ్రీకాకుళం : ఆదిత్య క్షేత్రం వెలిగిపోయింది విశ్వకోటికి వెలుగునిచ్చే దినకరుడి పండగ మొదలైంది. అరసవల్లిలో రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతున్నాయి. ఓ వైపు సూర్యజయంతి మరోవైపు ఆదివారం ఈ పర్వదినాన ఆదినారాయణుడి నిజరూపాన్ని చూసి తరించేందుకు భక్తజనం పోటెత్తింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శనివారం రాత్రి 9 గంటల నుంచే క్యూలైన్లలో నిరీక్షించారు. అర్ధరాత్రి 12.30 గంటలకు దేవస్థానంలో ఆరంభమైన మహాక్షీరాభిషేక సేవ నయనానందకరంగా సాగింది. మఘశుద్ధ సప్తమి రోజున అశేష భక్తజనుల కోలాహలం మధ్య సూర్యనారాయణస్వామి దేవస్థానంలో శనివారం అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభమయ్యాయి. భానుడి నిజరూపం దర్శనంతో భక్తులు పులకించిపోయారు. ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఇప్పిలి నగేష్‌శర్మ నిర్వహణలో అర్చకులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ క్షీరాభిషేకాన్ని కనుల పండువగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు సంప్రదాయ ఆచారాలతో మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం మహాక్షీరాభిషేకాన్ని అర్చకులు నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఈ వేడుకలను తిలకించేందుకు తరలివచ్చారు. జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని సూర్యభగవానుని ప్రార్థించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. తిరుమలలో వైభవంగా రథసప్తమి వేడుకలు : తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. రథసప్తమి సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు తరలివచ్చారు. వాహనసేవలో అత్యంత ప్రధానమైన రథసప్తమి వాహనసేవ సూర్యప్రభవాహనం. సర్వలోకాలకు చైతన్యాన్ని కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు, తన తొలికిరణాలతో అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీ మలయప్పస్వామిపై ప్రసరించి అంజలి ఘటిస్తాడు. ఈ వాహనసేవ అపూర్వ దృశ్యాన్ని తిలకించడానికి భక్తులు పోటెత్తారు. భక్తుల గోవిందనామస్మరణ మధ్య స్వామివారి వాహనసేవ వైభవంగా సాగింది. ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో కన్నుల పండువగా నిర్వహిస్తారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో వేంచేసి ఉన్న సూర్యదేవాలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. రథసప్తమి రోజు స్వామివారిని దర్శించుకుంటే సమస్త వ్యాధులు తొలగిపోతాయని, దీర్ఘకాలిక రోగాల నుంచి విముక్తి పొందుతామని ఆయురారోగ్యాలు పెంపొందుతాయని భక్తుల విశ్వాసం. భక్తుల రద్దీని దృష్టిలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## ఫిబ్రవరి 17న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

- 1-19 ఏళ్లలోపు ఉన్న 1.11 కోట్ల మందికి ఇవ్వాలని లక్ష్యం!
- రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడి






ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఫిబ్రవరి 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 21వ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జరగనుంది. ఏడాది నుంచి 19 ఏళ్లలోపు ఉన్న రాష్ట్రంలోని 1,11,63,762 మందికి అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. ఏడాది నుంచి ఐదేళ్లలోపు పిల్లలు రాష్ట్రంలో 23,09,699 మంది ఉన్నారని ఆదివారం విడుదలచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మిగిలిన వారు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్నారని తెలిపారు కొందరు బడి బయట ఉన్నారన్నారు. వీరందరికీ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మహిళా, శిశు సంక్షేమ, ఇతర శాఖల సమన్వయంతో నిర్వహించబోతున్నామన్నారు.

**నులి పురుగులతో రక్తహీనత, ఇతర సమస్యలు**

మట్టి ద్వారా వ్యాపించే నులి పురుగులవల్ల రక్తహీనత, శారీరక ఎదుగుదల లోపం, కడుపు నొప్పి, బలహీనతకు నులిపురుగులు దోహదం చేస్తున్నాయి. వీటివల్ల ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. ఓ అంచనా ప్రకారం రాష్టంలో నులిపురుగుల వ్యాప్తి 34% వరకు ఉంది. ఇది ప్రజారోగ్య సమస్యగా మారుతోంది. ఆల్బెండజోల్ మాత్రలు వాడడంద్వారా రక్తహీనత అదుపులోనికి వస్తోంది ఇతర ప్రయోజనాలు ఉంటాయి మాత్రల పంపిణీపై. ఏ.ఎన్.ఎంలు, ఆశా, అంగన్వాడీ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. వయసుల వారిగా మాత్రల పంపిణీ పై విధివిధానాలు రూపొందించి, జిల్లాలకు పంపించామన్నారు. ప్రతి ఏడాది రెండుసార్లు మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.




# విజన్‌కు దిశానిర్దేశం..

# టీడీపీ ఫ్యూచర్ ఫ్యాక్టరీ..!

- నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీగా టీడీపీ
- విజన్ రాజకీయాలకు పర్యాయపదం సీఎం చంద్రబాబు
- శ్రమకు ప్రత్యామ్నాయం లేదు అదే లోకేశ్ స్టైల్
- క్రమశిక్షణే టీడీపీకి మరింత బలం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : నాయకత్వం అంటే యాదృచ్ఛికంగా తయారయ్యేది కాదు. స్పష్టమైన సిద్ధాంతం, క్రమశిక్షణ, ఒక విజన్, ముందుచూపు ఉంటేనే నిజమైన నాయకులు తయారవుతారు. ఆ దిశగా దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన పార్టీ తెలుగుదేశం పార్టీ. అక్కడ రాజకీయాలు పదవుల కోసం కాదుప్రజల జీవితాలు మార్చే సాధనంగా నడుస్తాయి. 74 ఏళ్ల వయసులోనూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తుండగా, భావి తరాల ఆశాజ్యోతిగా నారా లోకేశ్ విజన్‌తో ముందుకు సాగుతున్నారు. రాష్ట్రానికి భవిష్యత్తు ఎవరు ఇస్తారు అనే ప్రశ్నకు టీడీపీ నాయకత్వం తన పనితీరుతో సమాధానం ఇస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో నాయకత్వానికి పర్యాయపదంగా నిలుస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ. పదవులు కాదుప్రజల కోసం పని చేసే నాయకులను తయారు చేయడమే లక్ష్యంగా టీడీపీ ముందుకెళ్తోంది. క్రమశిక్షణ, విజన్, క్యాడర్ ఆధారిత రాజకీయాలే బలంగా టీడీపీ నాయకత్వ తయారీ వ్యవస్థ కొనసాగుతోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. గ్రాస్‌రూట్ స్థాయి నుంచి నాయకత్వాన్ని తయారు చేసే విధానమే పార్టీకి ప్రధాన బలంగా మారింది. పార్టీ ఆవిర్భావం నుంచే క్రమశిక్షణ, స్పష్టమైన సిద్ధాంతం, అభివృద్ధి విజన్‌ను కేంద్రంగా పెట్టుకొని నాయకులను తయారు చేస్తున్నట్లు టీడీపీ నేతలు చెబుతున్నారు. కార్యకర్తగా మొదలైన అనేక మంది నాయకులు క్రమంగా మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదిగి కీలక బాధ్యతలు చేపట్టిన ఉదాహరణలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీకి స్పష్టమైన దిశ ఏర్పడిందని విశ్లేషకులు అంటున్నారు. అభివృద్ధి, పరిపాలన, సాంకేతికత వంటి అంశాలపై ఆయన ఇచ్చే మార్గదర్శనం పార్టీ నాయకత్వ నిర్మాణానికి బాటలు వేసిందని అభిప్రాయపడుతున్నారు. 74 ఏళ్ల వయసులోనూ రాష్ట్ర పురోగతే లక్ష్యంగా ఆయన నిరంతరం పనిచేస్తుండటం పార్టీ శ్రేణులకు ప్రేరణగా మారిందని చెబుతున్నారు. భావి తరాల నాయకుడిగా నారా లోకేశ్‌పై పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టిందని సమాచారం. యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చి బాధ్యతలు అప్పగిస్తూ, ఆధునిక ఆలోచనలతో రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నాయకత్వాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం కొనసాగుతోందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలపై అవగాహన పెంచుకునే విధానం కూడా నాయకత్వ తయారీలో కీలకంగా మారిందని అంటున్నారు. క్యాడర్‌కు కేంద్రబిందువుగా పనిచేసే పార్టీగా టీడీపీకి ప్రత్యేక గుర్తింపు ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీలో స్థానం ఉందన్న భావనను కల్పించడం, పని చేసిన వారికి అవకాశాలు ఇవ్వడమే టీడీపీ ప్రత్యేకతగా నిలుస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే విధానం రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన నాయకత్వాన్ని అందించే ఫ్యాక్టరీగా టీడీపీని నిలబెడుతోందని వారు అంటున్నారు.

## క్రమశిక్షణే టీడీపీకి బలం

రాష్ట్ర రాజకీయాల్లో క్రమశిక్షణకు చిరునామాగా తెలుగుదేశం పార్టీ నిలుస్తోందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పార్టీ స్థాపన నుంచే నియమ నిబంధనలు, బాధ్యతలు, వ్యవస్థబద్ధమైన పని సంస్కృతి అమలు చేయడమే టీడీపీ బలంగా మారిందని వారు విశ్లేషిస్తున్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో క్రమశిక్షణకు మరింత ప్రాధాన్యం లభించిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. నిర్ణయాలు తీసుకునే ముందు సమీక్ష, అమలు తర్వాత పరిశీలన అనే విధానాన్ని ఆయన బలంగా అమలు చేశారని, అదే పార్టీ పని తీరు గా మారిందని వ్యాఖ్యానిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు, పర్యటనలు, సమావేశాలు అన్నింటిలోనూ సమయపాలన, బాధ్యతాయుత ప్రవర్తనను టీడీపీ నాయకత్వం నిరంతరం నొక్కి చెబుతోందని సమాచారం. ఈ విధానం వల్ల పార్టీ క్యాడర్‌లో నమ్మకం, ఐక్యత పెరిగిందని పార్టీ నేతలు అంటున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ క్రమశిక్షణ తగ్గలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రతికూల పరిస్థితుల్లోనూ పార్టీ వ్యవస్థ చెదరకుండా నిలబడటం క్రమశిక్షణ ఫలితమేనని విశ్లేషిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే రాజకీయ సంస్కృతిని కొనసాగించడంలో క్రమశిక్షణ కీలక పాత్ర పోషిస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే కారణంగా క్రమశిక్షణే టీడీపీకి అసలైన బలంగా మారిందని వారు భావిస్తున్నారు.

**భావి తరాల ఆశాజ్యోతి నారా లోకేశ్**

రాష్ట్ర రాజకీయాల్లో భావి తరాల ఆశాజ్యోతిగా నారా లోకేశ్ ఎదుగుతున్నారని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. యువత, విద్య, ఉపాధి, సాంకేతికత వంటి అంశాలను కేంద్రంగా పెట్టుకొని ఆయన ముందుకు సాగుతున్న విధానం భవిష్యత్ నాయకత్వానికి సంకేతంగా కనిపిస్తోందని చెబుతున్నారు. పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నారా లోకేశ్ ప్రజలతో నేరుగా మమేకమవుతూ సమస్యలను తెలుసుకునే విధానాన్ని అవలంబిస్తున్నారని సమాచారం. గ్రామాలు, పట్టణాల్లో పర్యటనలు చేస్తూ ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకుంటూ, పరిష్కారాల దిశగా అడుగులు వేస్తున్నారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. విద్య, ఐటీ, మానవ వనరుల అభివృద్ధి వంటి రంగాల్లో ఆధునిక ఆలోచనలతో ముందుకెళ్తున్న నాయకుడిగా లోకేశ్ ప్రత్యేక గుర్తింపు సంపాదిస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. గ్లోబల్ దృష్టికోణంతో రాష్ట్ర అవసరాలను అర్థం చేసుకొని విధానాలు రూపొందించడమే ఆయన బలంగా మారిందని అభిప్రాయపడుతున్నారు. రాజకీయాల్లో మాటలకన్నా పనికే ప్రాధాన్యం ఇవ్వాలనే సిద్ధాంతంతో నారా లోకేశ్ పనిచేస్తున్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రతి కార్యక్రమం వెనుక ప్రణాళిక, అమలు, ఫలితం ఉండాలనే విధానాన్ని ఆయన అనుసరిస్తున్నారని అంటున్నారు. యువతకు ఉద్యోగాలు, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లకు ప్రోత్సాహం వంటి అంశాలను లక్ష్యంగా పెట్టుకొని ఆయన చేపడుతున్న చర్యలు రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడతాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. భావి తరాల అవసరాలను ముందే అంచనా వేసే రాజకీయాలు అరుదని, ఆ దిశగా నారా లోకేశ్ అడుగులు వేస్తున్నారని వారు వ్యాఖ్యానిస్తున్నారు. రాష్ట్రానికి స్థిరమైన అభివృద్ధి, భద్రమైన భవిష్యత్తు అందించాలంటే కొత్త తరం నాయకత్వం అవసరమని విశ్లేషకులు అంటున్నారు. ఆ ఆశను నెరవేర్చగల నాయకుడిగా నారా లోకేశ్ ఎదుగుతున్నారని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**రాష్ట్ర పురోగతికి టీడీపీ రోడ్‌మ్యాప్**

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు తెలుగుదేశం పార్టీ స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో పనిచేస్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. తక్షణ అవసరాలతో పాటు దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించిన ఈ అభివృద్ధి ప్రణాళిక రాష్ట్ర పురోగతికి దిశానిర్దేశం చేస్తోందని పేర్కొన్నాయి. మౌలిక వసతుల అభివృద్ధికి టీడీపీ ప్రధాన ప్రాధాన్యం ఇస్తోందని సమాచారం. రహదారులు, రవాణా వ్యవస్థ, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక వసతుల విస్తరణ వంటి అంశాలను సమగ్రంగా అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. పెట్టుబడుల ఆకర్షణ, పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగాల కల్పనను ప్రధాన లక్ష్యంగా టీడీపీ రోడ్‌మ్యాప్ రూపొందించిందని తెలుస్తోంది. ఐటీ, తయారీ రంగాలు, స్టార్టప్‌లకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలన్న దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంటున్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కూడా రోడ్‌మ్యాప్‌లో కీలక అంశంగా ఉందని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. రైతులకు ఆధునిక సాంకేతికత, సాగునీటి సదుపాయాలు, మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెబుతున్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, మానవ వనరులపై పెట్టుబడి పెట్టడం ద్వారా భవిష్యత్ తరాలకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించాలన్నదే టీడీపీ విధానమని సమాచారం. పాఠశాలల నుంచి ఉన్నత విద్య వరకూ నాణ్యత పెంచే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొంటున్నారు. సాంకేతికత ఆధారిత పరిపాలన ద్వారా పారదర్శకత, వేగవంతమైన సేవలందింపే లక్ష్యంగా టీడీపీ రోడ్‌మ్యాప్ కొనసాగుతోందని పార్టీ నేతలు చెబుతున్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తుదిలక్ష్యంగా ఈ అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రానికి స్థిరమైన అభివృద్ధి, భద్రమైన భవిష్యత్తు అందించేందుకు అవసరమైన దిశానిర్దేశాన్ని ఈ రోడ్‌మ్యాప్ అందిస్తోందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించిన అభివృద్ధి మార్గపటమే టీడీపీ రోడ్‌మ్యాప్‌గా నిలుస్తోందని వారు అభిప్రాయపడుతున్నారు. పెట్టుబడులు, ఉద్యోగాలే లక్ష్యంగా దావోస్ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు, లోకేశ్ రాష్ట్రానికి భారీ పెట్టుబడులు ఆకర్షించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ దావోస్ పర్యటనకు వెళ్లారు. స్విట్జర్లాండ్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) సమావేశాల్లో పాల్గొని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఈ పర్యటనలో రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, ప్రభుత్వ విధానాలు, మౌలిక వసతులు, నైపుణ్య మానవ వనరుల లభ్యతపై చంద్రబాబు, లోకేశ్ దృష్టి సారించారు. ముఖ్యంగా ఐటీ, తయారీ రంగాలు, గ్రీన్ ఎనర్జీ, స్టార్టప్‌లు, విద్య, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులపై దృష్టి పెట్టినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దావోస్ వేదికపై ప్రపంచ స్థాయి సీఈఓలు, కార్పొరేట్ ప్రతినిధులతో జరిగిన సమావేశాల ద్వారా రాష్ట్రానికి దీర్ఘకాలిక పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యమని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. పరిశ్రమల స్థాపనతో పాటు స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చలు జరగనున్నట్లు సమాచారం. చంద్రబాబు నాయుడు గతంలోనూ అంతర్జాతీయ వేదికలపై రాష్ట్రాన్ని ప్రోత్సహిస్తూ పెట్టుబడులు ఆకర్షించిన అనుభవం ఉందని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. అదే తరహాలో ఈసారి కూడా అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుతున్నారని వారు అభిప్రాయపడుతున్నారు. యువ నాయకుడిగా నారా లోకేశ్ ఈ పర్యటనలో కీలక పాత్ర పోషిమచ్చారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆధునిక ఆలోచనలు, గ్లోబల్ విజన్‌తో పెట్టుబడిదారులతో చర్చలు జరిపి రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడే ఒప్పందాలకు బాటలు వేస్తున్నారని అంటున్నారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధి వేగవంతం కావడంతో పాటు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా సాగిన ఈ దావోస్ పర్యటన పై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. పెట్టుబడులు, ఉద్యోగాలే లక్ష్యంగా చేపట్టిన ఈ పర్యటన రాష్ట్ర పురోగతికి దోహదపడుతుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



## విజన్ రాజకీయాలకు పర్యాయపదం

రాష్ట్ర రాజకీయాల్లో విజన్ రాజకీయాలకు పర్యాయపదంగా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. తక్షణ రాజకీయ లాభాల కంటే దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న నిర్ణయాలే ఆయన రాజకీయ జీవితానికి ప్రత్యేక గుర్తింపుగా మారాయని చెబుతున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో మౌలిక వసతులు, సమాచార సాంకేతికత, పరిశ్రమలు, వ్యవసాయం వంటి రంగాల్లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టారని పార్టీ నేతలు గుర్తు చేస్తున్నారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడం, పెట్టుబడులను ఆకర్షించడం, పరిపాలనలో సాంకేతికతను ప్రవేశపెట్టడం వంటి నిర్ణయాలు ఆయన ముందుచూపును ప్రతిబింబించాయని అంటున్నారు. వయసు 74 దాటినప్పటికీ చంద్రబాబు నాయుడు ఇప్పటికీ అదే ఉత్సాహంతో రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని టీడీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రజా సమస్యలపై లోతైన అవగాహన, ప్రతి అంశంపై సమగ్ర అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకునే విధానం ఆయన పనితీరుకు నిదర్శనమని వ్యాఖ్యానిస్తున్నారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అభివృద్ధి అజెండాను వదలని నాయకుడిగా చంద్రబాబు ప్రత్యేకతను రాజకీయ విశ్లేషకులు ప్రస్తావిస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్తుపై స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో ముందుకెళ్లే నాయకత్వం అరుదని, ఆ లోటును చంద్రబాబు నాయుడు భర్తీ చేస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. భావి తరాల అవసరాలకు అనుగుణంగా విధానాలను రూపొందించడమే కాకుండా, యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో కూడా చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధే రాజకీయ అజెండాగా ఉండాలని ఆయన నిరంతరం నొక్కి చెబుతూ పార్టీని అదే దిశగా నడిపిస్తున్నారని అంటున్నారు. రాష్ట్రానికి స్థిరమైన అభివృద్ధి, భద్రమైన భవిష్యత్తు అందించాలంటే విజన్ ఉన్న నాయకత్వం అవసరమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఆ విజన్ రాజకీయాలకు చంద్రబాబు నాయుడు ప్రతీకగా నిలుస్తున్నారని వారు అభిప్రాయపడుతున్నారు.

# వృద్ధాప్య రాష్ట్రంగా ఏపీ

- రిజర్వు బ్యాంకు తాజా నివేదిక
- మరో పదేళ్లలో యువత కంటే వృద్ధులే ఎక్కువగా ఉండే పరిస్థితి
- తగ్గనున్న ఉత్పాదకత, కార్మిక శక్తి
- పెరుగనున్న ప్రభుత్వ బాధ్యత ముందే చెప్పిన ముఖ్యమంత్రి

**ఎం. గణేశ్, సూర్య ఏపీ స్టేట్ బ్యూరో ఇన్చార్జి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవకాశం వచ్చిన ప్రతీ సందర్భంలోనూ ఎక్కువ మంది పిల్లలు కనాలని సూచనలు చేస్తుంటారు. సభల్లోనూ, సమావేశాల్లోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించినప్పుడు అక్కడికి వచ్చిన చాలామందికి ఆ మాటల వెనుక ఉన్న కారణం పూర్తిగా అర్థం కాకపోవచ్చు. సాధారణ సలహాగా మాత్రమే చాలామంది వాటిని తీసుకుంటారు. కానీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన తాజా నివేదికను చదివితే, చంద్రబాబు ఎందుకు అలా మాట్లాడుతున్నారో స్పష్టంగా అర్థం అవుతుంది. ఆర్‌బీఐ నివేదిక ప్రకారం 60 ఏళ్లు పైబడిన జనాభా శాతం 15 దాటితే ఆ రాష్ట్రాన్ని 'వృద్ధాప్య రాష్ట్రం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఈ దశకు దగ్గరలోనే ఉంది. 2026 నాటికి రాష్ట్రంలో వృద్ధుల శాతం సుమారు 14 శాతంగా ఉండగా, 2031 నాటికి అది 16 శాతాన్ని దాటుతుందని నివేదిక స్పష్టం చేస్తోంది. అంటే మరో పది సంవత్సరాల్లో ఏపీలో యువత కంటే వృద్ధులే ఎక్కువగా ఉండే పరిస్థితి రాబోతోంది. ఈ జనాభా మార్పు వల్ల రాష్ట్రానికి ఎదురయ్యే నష్టాలు స్వల్పమైనవి కావు. పని చేసే వయసు జనాభా తగ్గిపోతే ఉత్పాదకత తగ్గుతుంది. పరిశ్రమలు, సేవారంగాల్లో అవసరమైన కార్మిక శక్తి కొరత ఏర్పడుతుంది. దీనితో పాటు ప్రభుత్వానికి వచ్చే పన్నుల ఆదాయం కూడా మందగించే ప్రమాదం ఉంది. ఒకవైపు ఆదాయం తగ్గుతుంటే, మరోవైపు పెన్షన్లు, వైద్య ఖర్చులు, సామాజిక భద్రత పథకాలపై వ్యయం భారీగా పెరుగుతుంది.

వృద్ధుల సంఖ్య పెరగడం వల్ల ఆరోగ్య రంగంపై అదనపు ఒత్తిడి పడుతుంది. దీర్ఘకాలిక వైద్య చికిత్సలు, వృద్ధుల సంరక్షణకు సంబంధించిన ఖర్చులు రాష్ట్ర బడ్జెట్‌పై భారంగా మారతాయి. గ్రామీణ ప్రాంతాల్లో యువత వలసలు పెరగడంతో అక్కడ వృద్ధులే ఎక్కువగా మిగిలే పరిస్థితి కూడా ఏర్పడుతుంది. ఇది సామాజిక సమతుల్యతను దెబ్బతీసే ప్రమాదం ఉంది.

ఈ అన్ని అంశాలను ముందుగానే అంచనా వేసే విజన్ ఉన్న నాయకుడిగానే చంద్రబాబు నాయుడు పిల్లలు కనాలని సూచనలు చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. అది కేవలం వ్యక్తిగత లేదా కుటుంబ స్థాయిలో ఇచ్చిన సలహా కాదు. రాష్ట్ర భవిష్యత్తు, ఆర్థిక స్థిరత్వం, సామాజిక సమతుల్యత అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని చేసిన సూచనగా ఈ కథనం చెప్పకనే చెబుతుంది. విజన్ ఉన్న నాయకుడు చెప్పే సూచనలు పాటిస్తే అది ఒక్కో కుటుంబానికే కాదు, మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది.

**ఇది ఎందుకు జరుగుతోంది?**

యువతీ యువకులు జీవితంలో పూర్తిగా సెటిల్ అయ్యే వరకు వివాహాలు చేసుకోవడం లేదు. యువకులైతే 32,33 సంవత్సరాల వరకు వివాహం కాకుండా ఉండిపోతున్నారు. యువతుల పరిస్థితి కూడా ఇందుకు మినహాయింపు కాదు. వీరు కూడా కెరీర్ కే ప్రాధాన్యత ఇస్తుండటంతో వివాహాలు ఆలస్యం అవుతున్నాయి. దీనికి తోడు వివాహం జరిగిన వెంటనే సంతానం కలగడం లేదు. ఉద్యోగం, వృత్తిలో వత్తిడి ఉండటంతో దాంపత్య జీవనం సవ్యంగా సాగడం లేదు. దీని వలన పిల్లలు ఆలస్యంగా పుడుతున్నారు.



అదే విధంగా యువత పెద్ద ఎత్తున ఇతర రాష్ట్రాలు, దేశాలకు వలస వెళ్లడం వలన కూడా వారికి వివాహం అయినా సంతానం కలిగే పరిస్థితులు ఉండటం లేదు. వైద్య సదుపాయాలు మెరుగుపడటంతో ఆయుష్షు పెరుగుతోంది. దీనితో వృద్ధుల సంఖ్య తగ్గడం లేదు. ప్రతీ అనారోగ్యానికి మందులు అందుబాటులో ఉండటంతో మరణాల రేటు కూడా తగ్గిపోతుంది. ఒక వైపున జననాల సంఖ్య తగ్గి, మరో వైపున మరణాల రేటు తగ్గడంతో ఏపీ వృద్ధ్యాప్త రాష్ట్రంగా మారిపోతుంది. వీటిని పరిగణనలోకి తీసుకుని ఇప్పుడే ప్రణాళికలు సిద్ధం చేయకపోతే భవిష్యత్‌లో ఆర్థిక, సామాజిక ఒత్తిడి తప్పదనే అభిప్రాయం వినపడుతోంది.

# ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటు హక్కు పునాది

**ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి బాధ్యత : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ తెలిపారు. స్థానిక తుమ్మల పల్లి కళాక్షేత్రం లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ హాజరై మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న స్థాపించబడిన ప్రకారం ఈ రోజున నిర్వహిస్తామన్నారు. ఓటింగ్ ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం, ముఖ్యంగా యువ ఓటర్లను ప్రోత్సహించడం మరియు వారి హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ ఏడాది నా భారత్ – నా ఓటు థీమ్ తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదు...ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దీని బలం పౌరుల భాగస్వామ్యంలోనే ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేసి, వారికి ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు ఎన్నికల సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకొని, ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ పిలుపునిచ్చారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం అక్టోబర్ 1950 లో స్థాపించబడిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. గతంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి కేవలం జనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునేవారు. ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం, 18 ఏళ్లు నిండిన వారు సంవత్సరంలో నాలుగు తేదీలలో (జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1) ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. కొత్త ఓటర్లు ఆన్‌లైన్ ద్వారా లేదా సంబంధిత బి.ఎల్.ఓ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫారం-8 ద్వారా తమ చిరునామాను మార్చుకోవచ్చన్నారు. కేవలం ఎపిక్ కార్డ్ ఉండటం వల్ల ఓటు వేసే హక్కు రాదని,. ఓటరు జాబితాలో మీ పేరు ఉందో లేదో సీఈఓ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలన్నారు. యువతను ప్రోత్సహించడానికి ఎన్నికల సంఘం పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు, పోలింగ్ స్టేషన్లు, పాఠశాలలు వద్ద ఓటర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాట్లాడుతూ.. ఓటు వేయడం అనేది ఆర్టికల్ 19 ప్రకారం లభించే భావ ప్రకటన, వ్యక్తిగత స్వేచ్ఛలో భాగమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎన్నికల నియమావళి) ని ఎటువంటి రాజీ లేకుండా పారదర్శకంగా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందన్నారు. పౌరుల్లో ఎటువంటి భయం లేదా నిర్బంధం లేకుండా ఓటు వేసేలా కలెక్టర్లు పటిష్టమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఒక వ్యక్తి సాధారణంగా ఎక్కడ నివసిస్తుంటే అక్కడ ఓటు హక్కు కల్పించాలన్నారు. ఒక వ్యక్తి పుట్టిన చోటు, ఉద్యోగం చేసే చోటు వేర్వేరుగా ఉండవచ్చు, కాబట్టి ఓటు ఎక్కడ ఉండాలో నిర్ణయించుకునే స్వేచ్ఛను ఓటరుకు ఇవ్వాలన్నారు. తొలుత భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వర్చువల్ గా తన సందేశాన్ని అందిస్తూ.. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ మన దేశంలో గౌరవనీయ ఓటర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. భారత ఎన్నికల కమిషనర్ 1950, జనవరి 25న, అంటే గణతంత్ర దినోత్సవానికి ఒక రోజు ముందు స్థాపించబడిందన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీని మన గొప్ప ప్రజాస్వామ్య ఓటర్ల కోసం అంకితం చేస్తూ జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు.

2025 సంవత్సరం ఎన్నికల కమిషన్‌కు గణనీయమైన విజయాలు, ఆవిష్కరణల సంవత్సరంగా నిలిచిందన్నారు. ఓటర్ల జాబితాలో ఖచ్చితత్వాన్ని, సమగ్రతను పెంపొందించడం, ఓటింగ్ ప్రక్రియను ప్రతి ఓటరుకు మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడం, ఎన్నికల సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం ద్వారా ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా, దృఢంగా, నమ్మదగినదిగా మార్చడం వంటి చర్యలు తీసుకున్నామని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తెలియజేశారు.

ఓటరుగా నూతనంగా నమోదు చేసుకున్న 4 ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేసిన అనంతరం ఓటు హక్కు ప్రాముఖ్యతపై మతం, కులం, జాతి లేదా భాషా పరమైన ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం బెస్ట్ ఎలక్షన్ జిల్లా అవార్డు-2025 కు గత ఎన్నికల నిర్వహణలో జిల్లా కలెక్టర్లుగా పనిచేసిన వారికి ఉత్తమ అవార్డులు, ఉత్తమ ఎన్నికల నిర్వహణ, ఎన్ రోల్ మెంట్ పెంచడంలో కృషి చేసిన జిల్లా కలెక్టర్లకు అవార్డులను అందించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎలక్టోరల్ అధికారి డా. జి. లక్ష్మీశ, ఎన్నికల విభాగం అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4

సోమవారం 26 జనవరి 2026

suryaeditpage@gmail.com

## నిన్ను వదిలి వెళ్లి పోతున్నా...



వెళ్లి పోతున్నా నేస్తం
నిన్ను వదిలి వెళ్లి
పోతున్నా..
అన్నింటినీ వదిలి..
కన్నీటిని మిగిల్చి..
ఆనందాన్ని ఆవిరిచేసి..
బాధల బంధాన్ని తెగ్గొట్టి..
సంతోషాలు అనుభూతుల
దొంతర్లను భద్రంగా
దాచి...
వెళ్లి పోతున్నా నేస్తం
నిన్ను వదిలి వెళ్లి
పోతున్నా..
నీకు కనిపించనంత
దూరం..
నువ్వు చేరుకోలేని తీరం..

కలుద్దాం అనుకున్నా
సాధ్యం కాని తిమిరానికి..
జీవితంలో ఒక సంవత్సర
కాలాన్ని తగ్గించి...
వెళ్లి పోతున్నా నేస్తం

నిన్ను వదిలి వెళ్లి పోతున్నా..
చరిత్ర పుటల్లో
చేరబోతున్నా..
చరిత్రగా
మిగిలిపోతున్నా..
అందుకు ఆనందమే
అయినా..
నిన్ను వదిలి వెళ్తున్నందుకు
గుండె పిండే బాధ..
తప్పదు నేస్తం...
ఇక సెలవు...
365 రోజులు నన్ను
భరించినందుకు
ధన్యవాదములు..!!

**– ఏడుకొండలు కళ్ళేపల్లి**
**9490832338**

## ఉపాధ్యాయులకొక ప్రేరణ గ్రేట్ టీచర్




దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద బడుతుంది కొఠారి కమీషన్ చెప్పినట్టు ఈ మాటలు ముమ్మాటికి సత్యాలు. భవిష్యత్తు తరాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యత తన భుజస్కంద మీద ఎత్తుకున్న గురువు నేటి ఆధునిక సమాజానికి దీప స్తంభం లాంటివాడు.తల్లి, తండ్రి ,తర్వాత ఉపాధ్యాయుడికే ఉత్కృష్టమైన స్థానం అందించబడినందుకే మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అనే సంస్కృత సూక్తి మనకు తెలిసిందే.స్వామి వివేకానందని విశ్వవిజేతగా నిలబెట్టడానికి ప్రధాన కారణం గురువు రామకృష్ణ పరమహంసయే కదా. శ్రీరాముడినీ అంత గొప్పగా తీర్చిదిద్దిన గురువులు వశిష్ట , విశ్వామిత్రులే. శ్రీకృష్ణుడు కుచేలులను అద్భుతంగా తీర్చిదిద్దింది సాందిపుడే.. అంబేద్కర్ లో జిజ్ఞాస రగిలించి గొప్ప విద్యా వంతుణ్ణి చేసింది గురువులే కదా. కలాం ను కూడా మిస్సైల్ మ్యాన్‌గా నిలిపింది గురువులే కదా. గురువు అంటే శిలను శిల్పంగా మలిచే శక్తి. గురు వంటే ఒక అనంతశక్తి. విద్యార్థులలోని అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే సమున్న తమైనటువంటి బాధ్యత గురువుది. గురు శబ్దంలో గు అంధకారాన్ని సూచిస్తుంది. రు అంధకారాన్ని నిరోధిస్తుంది.గురువు తలుచుకుంటే ఏదైనా సాధ్యమే ఉత్తమ గురువు కేవలం బోధించడు. తన అనుభవమును మొత్తం రంగరించి తన ప్రవర్తన, పరిచర్యలు, ప్రయోగాల ద్వారా సన్నివేశాలను కల్పించడం ద్వారా విద్యార్థుల్లో దృష్టిలో జిజ్ఞాసను రగిలిస్తాడు. పాఠ్యపుస్తకాలతో బోధన సరి పుచ్చుకోకుండా పిల్లల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికి తీస్తాడు గ్రేట్ టీచర్.

ఉపాధ్యాయులందరికీ ప్రేరణను అందించడానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లాల్ గడి మలక్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న యువ కవి ,అవధాని, పాఠ్యపుస్తక రచయిత, అవుసుల భాను ప్రకాష్ గారు చేసిన మరో ప్రయత్నమే ఈ గ్రేట్ టీచర్. భాను ప్రకాష్ పద్యసారస్వత పీఠం తెలంగాణ పేరుతో ఎన్నో రకాలైన సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు ఈయన నామధేయం అందరికీ సుపరిచితమే.

పుస్తకాల్లోని పాఠాలు చెప్పడమే కాదు బతుకు పాఠాలు చెప్పడం నిరంతర విద్యార్థి అయిన ఉపాధ్యాయుడు తాను నేర్చుకుంటూ విద్యార్థులకు నేర్పుతాడు. అటువంటి వారే గ్రేట్ టీచర్ అవుతారంటాడు అవధాన యువకేసరి భాను ప్రకాష్. ఉపాధ్యాయులందరికీ గొప్ప టీచర్ గా ఎదగడానికి మనకు మనం మనలో ఉన్న లోటుపాట్లను సరి చేసుకుంటూ నిరంతర విద్యార్థిగా పుస్తక పఠన చేస్తూ విద్యార్థులను గొప్పవారిగా తీర్చిదిద్దే శక్తి మనలో ఉందంటాడు రచయిత గారు. ఈ గ్రేడ్ టీచర్ పుస్తకంలో 14 అంశాలతో ఉపాధ్యాయుడిలో మంచి లక్షణాలను సరళంగా విపులుకరించాడు రచయిత. ఉపాధ్యాయుడు తనమూర్తిమత్వాన్నిపెంపొందింపజేసుకొని, జ్ఞానంలో అందనంత ఎత్తుకు ఎదిగి ,విద్యార్థి మానసిక స్థాయికి దిగి వాడి అభిరుచికి తగ్గట్టుగా బోధన చేయడమే నిజమైన బోధనంటాడు కవి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన నేటి కాలంలో వాటి ప్రభావం ఎంత ఉన్నా కూడా విద్యార్థిని అద్భుతంగా ప్రభావితం చేయగలిగింది కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే .అది డిజిటల్ పాఠమైన, ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ అయిన, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అయినా, బోధన ఉపకరణాలే తప్ప ఏమాత్రం ఉపాధ్యాయుడికి ప్రత్యామ్నాయం కావు. శాస్త్ర సాంకేతిక వ్యవస్థను అందిపుచ్చుకుంటూ తనదైన శైలిలో ఉపాధ్యాయుని బోధన, అభ్యసన ప్రక్రియలు సమర్థవంతంగా జరిగినప్పుడే సత్ఫలితాలు ఇస్తాయని రచయిత వివరించాడు .ఇది ముమ్మాటికి వాస్తవం.

తరగతి గదిలోకి ప్రవేశించిన ఉపాధ్యాయుడు తన మాటలతో చలక్తులతో విద్యార్థులను మంత్ర ముగ్ధుల్ని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది వాక్కుకున్న పదును వాడి కత్తికి లేదు మాట మనిషి కున్న గొప్ప శక్తివంతమైన సాధనం ఒక్క మాటలో చెప్పాలంటే ఉపాధ్యాయుని మాట పిల్లల జీవితాలను తీర్చిదిద్దే బాట అందుకే గ్రేట్ టీచర్ తన కమ్మకంఠస్థస్ కమ్మటి కంఠస్వరంతో తన వైపుకు తిప్పుకొని బోధన చేయాలి . పిల్లలకు విలువలను నేటి ఉపాధ్యాయుడు నూరి పోయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటాడు యువకవి భాను ప్రకాష్ .

బాల్యం నుండే విలువలతో కూడిన జీవన విధానాన్ని పిల్లలకు ఉపాధ్యాయుడు అందిస్తే భావి భారత పౌరులుగా నిలదొక్కుకుంటారు. విలువలు వ్యక్తి స్థాయిని నిర్దేశిస్తాయి విలువలతో కూడిన జీవన విధానమే అత్యున్నత జీవన విధానంగా భావిం చబడుతున్నది. ఇలాంటి చక్కటి విషయాలను ఈ గ్రేట్ టీచర్ పుస్తకంలో వివరించబడినవి . ఇది ప్రతి ఒక్కరు చదువదగ్గ గ్రంథమే .ప్రధానోపాధ్యాయుడు ఇటు బడికి అటు ప్రభుత్వానికి సంధానకర్త ఈ రెండింటిని సమన్వయంతో ముందుకు నడిపించే వ్యూహకర్త అంటాడు రచయిత. 21వ శతాబ్దపు నైపుణ్యాలను నాయకత్వ పట్టిమను వంట పట్టించుకున్న ప్రధానోపాధ్యాయులు ఎంతోమంది తమ బడులను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు

మరి ఇలాంటి అద్భుతమైనటువంటి లక్షణాలను స్మరణ చేసు కోవా లంటాడు ఈ గ్రంథంలో .పిల్లలలో పేరుకుపోయిన వెనక బాటుతనాన్ని దూరం చేయడానికి వేరే వేరే నైపుణ్యాలు కలిగి ఉన్న విద్యార్థులను వారి ఆసక్తులను గమనించి వారిలో ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయుడు వెలికి తీసి సాధన చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులుగా మనం ప్రోత్సహించి, మెరుగులు దిద్దితే, విద్యార్థి చర వాణి వినియోగం నుండి దృష్టి మరల చే అవకాశం తప్పకుండా కనిపిస్తుంది . ఇది నేటి కాలపు విద్యార్థులకు తప్పనిసరి.

అల్పాహారం చేయడం శరీరానికి ఎంత అవసరమో పుస్తక పఠనం చేయడం మనసుకి అంతే అవసరం అల్పాహారం దేహానికి శక్తినిస్తే అధ్యయనం మనసుకు పుష్టిని ఇస్తుంది . పుస్తక అధ్యయనానికి తొలిమెట్టు పఠనమే.ఇలా యువ కవి అవధాని భాను ప్రకాష్ గారు ఉపాధ్యాయుడు తనకు తాను గొప్పవాడుగా, ఎదగడానికి ఇంకా మంచి నాయకత్వ లక్షణాలను పెంపొం దించుకోవడానికి కొత్త బోధనా విధానాలతో విద్యార్థులనాకర్షించి బోధనలో వినూత్నమైన పద్ధతులను పాటించాలనీ చెబుతాడు.గ్రేట్ టీచర్‌గా ఈ సమాజానికి కనపడాలంటే ఈ తప్పనిసరిగా ఈ పుస్తకం చదవాల్సిందే . ఈ పుస్తకంలో చెప్పిన 14 అంశాలన్నీ కూడా వాస్తవానికి దగ్గరలో ఉన్నాయి .ఈ పుస్తకం చదివితేనే గ్రేట్ టీచర్ అని నేను అనను కానీ ,ఇంకా గొప్ప వాళ్ళుగా తమకు తాము స్వీయం గా నిర్మించబడతారనేది నా యొక్క వ్యక్తిగత అభిప్రాయం. తప్పనిసరిగా ప్రతి ఉపాధ్యాయుడి చేతిలో ఉండాల్సిన పుస్తకం గ్రేట్ టీచర్. ఇందులోని ప్రతి అక్షరం ఉపాధ్యాయుడిలో ఒక గొప్ప శక్తిని పునరు త్తేజాన్ని కలిగిస్తుంది అనడంలో ఎంత మాత్రం సందేహం లేదు.పుస్తకం ముఖచిత్రం అ అంటే అర్థం చేయించడం ఆ అంటే ఆలోచింప చేయడం వంటి ఉప శీర్షికతో గ్రేట్ టీచర్ గా శీర్షిక ఎంపిక చేయడం చాలా బాగుంది. పుస్తక ముఖ చిత్రాన్ని చూడగానే తప్పకుండా చదవాలనే ఆకాంక్షను రేకెత్తించడం అభినందనీయం. తన అనుభవాన్ని రంగరించి గ్రేట్ టీచర్ పుస్తకాన్ని అందించిన భాషోపాధ్యాయులు అవధాని అయిన భాను ప్రకాష్ గారికి ఈ సందర్భంగా అభినందనలు, శుభాకాంక్షలు పుస్తకంలోని మొత్తం పేజీల సంఖ్య 82 పుస్తకం ధర 100 రూపాయలు

పుస్తక ప్రతులకు : అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు , చరవాణి: 9603204507

**పుస్తక సమీక్షకులు: చంద్రకాంత్ గౌడ్ యాడవరం , 9441762105**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఖాండవ వన దహనం

## కృష్ణుడితో కాళింది, మిత్రవింద, నాగ్నజితి, భద్ర, లక్షణల వివాహం

### శ్రీ మహాభాగవత కథ-70





**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కంII చదివెదఁ భాగవతమిది, చదివించును కృష్ణ, దమ్మతురని పోతనయన్ చదివినను ముక్తి కలుగును, చదివెద నిర్భక్తిపరుడనై 'జ్వాలా' మతినై**

ఒకనాడు పాండవులను చూడాలన్న కోరికతో శ్రీకృష్ణుడు సాత్యకితో సహా ఇంద్రప్రస్థ పురానికి వెళ్లాడు. ఆయన్ను చూడగానే,తమ ప్రాణాలు లేచి వచ్చినట్లయ్యా అన్నట్లుగా పాండవులు శ్రీకృష్ణుడిని కౌగలించుకుని సంతోషంతో ఉప్పొంగిపోయారు. శ్రీకృష్ణుడు కూడా పెద్దవారైన ధర్మజుడికి, భీముడికి పాదాభివం దనంచేసి, తోటివాడైన అర్జునుడిని ఆలింగనం చేసుకుని, చిన్నవారైన నకులసహదేవులను ఆశీర్వదించాడు. ఇంతలో ద్రౌపదీదేవి వచ్చి, సిగ్గుతో తలవంచుకుని, శ్రీకృష్ణుడికి నమస్కారం చేసింది. పాండవులు సాత్యకిని గౌరవించి ఆసనం మీద కూచోబెట్టారు. కృష్ణుడు మేనత్త కుంతీదేవికి పాదాభివందనం చేశాడు. క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు.

దుర్యోధనుడు చేసిన అపకారానికి కుంతీదేవి కన్నీటిని నీళ్లు కారాయి. తాము పడ్డ కష్టాలన్నీ చెప్పుకుంది. కృష్ణుడు అనుక్షణం తమను తలచుకుంటూ తమ కష్టాలు పోగొడుతున్నాడని అన్నది. ఆయన దయ అపారం అన్నది. పూర్వజన్మల్లో ఎంతో తపస్సు చేయబట్టే ఆయన కరుణ తమకు లభించిందని స్తుతించింది. ధర్మరాజు ప్రార్థించడం వల్ల కృష్ణుడు ఇంద్రప్రస్థ పురంలో కొన్ని నెలలపాటు పాండవుల దగ్గర వుండిపోయాడు.

ఒకనాడు అర్జునుడు కృష్ణుడితో కలిసి అడవికి వేటకు వెళ్లాడు. వేటలో అలసిపోయిన అర్జునుడికి దాహం వేసింది. కృష్ణుడు, ఆయన దప్పిక తీర్చుకోవడానికి యమునానదికి వెళ్లారు. ఆచమనం చేసి తృప్తి తీరా యమున నీరు తాగారు. తరువాత పక్కనే వున్న ఇసుక తిన్నె మీద కూర్చున్నారు. వారికి యమునానది దగ్గర ఒక సుందరీమణి కనిపించింది. ఆమె కడు శోభాయమానంగా వున్నది. శ్రీకృష్ణుడు ఆమె వివరాలను తెలుసుకోవాలనుకున్నాడు. దానికోసం అర్జునుడిని పంపాడు ఆమె దగ్గరికి. అర్జునుడు ఆమె వివరాలు అడిగాడు. సమాధానంగా ఆ సుందరి, తాను సూర్యదేవుడి పుత్రికనని, పేరు కాళింది అని, యమునా నదిలో తన తండ్రి తనకోసం ఇల్లు కట్టించాడని, దాని మందిరంలో నివసిస్తూ విష్ణువే భర్తగా కావాలని కోరుకుంటూ తపస్సు చేస్తున్నానని, విష్ణు అంతటి అయిన కృష్ణుడు అక్కడికి వచ్చి తనను స్వీకరిస్తాడని తన తండ్రి తనకు చెప్పాడని అంటుంది. ఈ విషయాలను అర్జునుడు కృష్ణుడికి చెప్పగా, కాళిందిని మనోహరంగా గ్రహించిన ఆయన, ఆమెను రథం మీద ఎక్కించుకుని ధర్మరాజు దగ్గరకు వచ్చాడు.

పాండవుల కోరిక మేరకు శ్రీకృష్ణుడు విశ్వకర్మను పిలిపించి ఇంద్రప్రస్థ పురాన్ని బహు సుందరంగా మార్చాడు. ఒకనాడు కృష్ణుడు, దేవేంద్రుడి అధీనంలో వున్న ఖాండవ వనాన్ని అగ్నిహోత్రుడికి ఇవ్వాలని నిశ్చయించుకున్నాడు. అర్జునుడిని తీసుకుని తాను రథసారథిగా ఖాండవ వనానికి చేరుకున్నారు. కృష్ణార్జునుల సహాయంతో అగ్నిదేవుడు ఖాండవ వనాన్ని దహించి తన ఆకలి బాధను, రోగ బాధను నివారించుకున్నాడు. అగ్ని దేవుడు సంతోషించి, అర్జునుడికి అక్షయతూణీరమనే అమ్ములపొదిని, అభేద్యమైన కవచాన్ని, గాండీవమనే ధనుస్సును, దివ్యరథాన్ని, తెల్లటి గుర్రాలను ప్రసాదించాడు. దహన సమయంలో రక్షించబడ్డ మయుడు అర్జునుడు చేసిన ఉపకారానికి ఒక విచిత్రమైన, వినూత్నమైన సభను నిర్మించి అతడికి కానుకగా ఇచ్చాడు.

ఆ సభలోనే దుర్యోధనుడు అవమానాల పాలైనాడు.

ఆ తరువాత శ్రీకృష్ణుడు ద్వారకానగరం చేరాడు ఒకనాడు. ఒక పుణ్య తిథినాడు కాళిందిని వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లకు మేనత్త కూతురైన మిత్రవిందను స్వయంవర మంటపంలో కృష్ణుడు తన శౌర్యప్రతాపాలతో గెల్చుకున్నాడు. వివాహం చేసుకున్నాడు.

ఇదిలా వుండగా,కోసలదేశ రాజు నగ్నజిత్తు తన కూతురు నాగ్నజితిని వివాహం చేసుకోదలచిన వారు, బాగా మదించిన ఏడు ఆబోతులను, తన బాహుబలంతో కట్టి పడేయాలని నిబంధన పెట్టాడు. ఇది విని శ్రీకృష్ణుడు కోసలపురానికి వెళ్లాడు. అతిథి సత్కారాలు అందుకున్నాడు. నాగ్నజితి వివాహానికి తాను విధించిన నిబంధన చెప్పాడు నగ్నజిత్తు. ఆయన చూపించిన వృషభాలను అవలీలగా పట్టుకున్నాడు. తన కుమార్తె నాగ్నజితిని ఇచ్చి వివాహం చేశాడు నగ్నజిత్తు. నూతన దంపతులను రథం ఎక్కించి ద్వారకా నగరానికి సాగనంపాడు. ఆ విధంగా శ్రీకృష్ణుడు నాగ్నజితిని వివాహం చేసుకుని మామగారిచ్చిన ఆభరణాలన్నీ పుచ్చుకుని, సతీసమేతంగా ద్వారకా నగరానికి వచ్చి నాగ్నజితీదేవితో సంతోషంగా గడిపాడు.

శ్రీకృష్ణుడి మేనత్త శ్రుతకీర్తి. ఆమెకు, కేకయ రాజైన ధృతకేతుడికి జన్మించిన భద్ర అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నాడు శ్రీకృష్ణుడు. అదే విధంగా శ్రీకృష్ణుడు తన బలపరాక్రమాలను ప్రదర్శించి, శత్రు రాజులను జయించి, మద్రదేశపు రాజైన బృహత్సేనుడి కూతురు లక్షణను ద్వారకకు తీసుకు వచ్చి వివాహమాడాడు.

ఈ విధంగా రుక్మిణి, జాంబవతి, సత్యభామ, కాళింది, మిత్రవింద, నాగ్నజితి, భద్ర, లక్షణ అనే సద్గుణ సౌశీల్యవతులు శ్రీకృష్ణుడికి అష్ట భార్యలుగా ప్రసిద్ధి చెందారు. ఆ తరువాత నరకాసురుడిని సంహరించి ఆయన బంధించిన రోహిణి మొదలైన పదహారు వేలమంది కన్యలను పెళ్లి చేసుకున్నాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

### పాలమూరు సాహితి అవార్డు - 2023కు
## కవితా సంపుటాల ఆహ్వానం



తెలుగు సాహిత్యంలో ఉత్తమ వచన కవిత్వాన్ని ఆవిష్కరి స్తున్న కవులకు ప్రతి సంవత్సరం పాలమూరు సాహితీ అవార్డులను ప్రదానం చేస్తున్న సంగతి సాహితీవేత్తలందరికి తెలిసిందే. గతంలో ఈ అవార్డులను ప్రముఖ కవులు డా. రాధేయ, డా. కాసుల లింగారెడ్డి, డా. పెన్నా శివరామకృష్ణ, కందుకూరి శ్రీరాములు, అంబటి నారాయణ, ఎస్.హరగో పాల్, కోట్ల వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, చిత్తలూరి సత్యనారాయణ, తగుళ్ళ గోపాల్, డాక్టర్ జెల్ది విద్యాధర్ రావు లు ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ పురస్కారం కోసం 2023 సంవత్సరంలో ముద్రితమైన వచ న కవితా సంపుటాలను మాత్రమే మూడేసి ప్రతులను పంపి ంచాల్సిందిగా కోరుతున్నారు. కావున కవులు తమ ప్రతులను డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్, ఇ.నం. 8-5-38, టీచర్స్ కాలని, మహబూబ్ నగర్ - 509001, తెలంగాణ రాష్ట్రం అనే చిరునామాకు జనవరి 31 లోపున పంపాలని ఆయన కోరారు. బహుమతి పొందిన ఉత్తమ వచన కవితా సంపుటికి రూ.5,116/- నగదు బహుమతితో పాటు జ్ఞాపి కను అందజేస్తారు.

## కవన సౌందర్యం..!

యతి ప్రాసల మాధుర్యంతో
అలంకారాల జోడింపులతో
అర్థవంతమైన కవిత్వానికి
సద్భావన పూలతో స్వాగతం
సుమధుర భావంతో
ఛందస్సుల చమత్కారంతో
పదాల పొందిక వాక్యాలతో
నిత్య నూతన కవనానికి
మనసు తోరణాల ఆహ్వానం
చైతన్యపు వెలుగులతో
మార్పు కోరే తాత్పర్యంతో
మానవత్వపు నిగారింపుతో
అల్లుకుపోయే సాహిత్యానికి
మనఃపూర్వక సుస్వాగతం
సరళ పదాల మేళవింపుతో
నిగూఢ భావన లోతులతో
నిర్మాత్మకమైన మలుపులతో
తులతూగే సాహితీ గమనానికి
నిరంతర కృషి సాధనకు
సహృదయపు ఆరాధనం
కవన సౌందర్యపు అలంబనం

**– నరెద్దుల రాజారెడ్డి**
**9666016636**

## అంతరంగిక సంపద

పెద్ద పెద్ద విలాసమైన భవనాలు కడితే ఏం లాభం? మనసు గదులు చిన్నగా ఉంటే
వెండి వెన్నెలలో రోజు
తిరుగుతూ ఉంటే ఏం లాభం?
మనసు పొరల్లో చీకటి అమలుకుంటే
ఎంత ధనం ఉంటేనేమి దయ లేనిది
ఎంత బలముంటే నేమి ప్రేమ లేనిది
ఎంత పలుకుబడి ఉంటేనేమి
నిజాయితీ లేనిది సత్యము లేని శ్వాస
శాంతి లేని ఆశ నిండుతనాన్ని ఇవ్వవు
అహంకారం నశిస్తే ఆనందం వశమవుతుంది
సంతృప్తి నీ హృదయంలో
ఉంటే స్వర్గం దిగివస్తుంది
బాహ్య సంపద క్షణికమైతే
అంతరంగిక సంపద శాశ్వతమైనది
సంపూర్ణ ఆత్మ సమర్పణం కలిగిన వాడే
నిజమైన సంపద కలవాడు

**చల్లా.రమేష్ కుమార్ , 8431697653**

## గుడి ఒడి బడి

అమ్మ ఒడి..
చనుబాల నురగల తడి
తొలి పలుకులు నేర్పే బడి
అమృతానందామయ గుడి
ఆనంద భాష్పాల ఊట బాయి
స్వచ్ఛ ప్రేమలు పంచే సన్నిధి
తొలి తప్పటడుగుల పెన్నిధి
ఆపదలకు అడ్డుతగిలే
గొడుగు
నిష్కల్మష పంటలకు నెలవు !
అమ్మ గుడి..
దీవెనలు పంచే అమ్మోరు
ధైర్యాన్ని నూరిపోసే తావు
సరస్వతి కొలువైన తరువు
లక్ష్మీ కటాక్ష కామధేనువు
మహాశక్తి కేంద్ర బిందువు
అష్టలక్ష్ముల ఆశీర్వాద రేవు
కోరికలు తీర్చే ఆదరువు !
అందరి బడి..
సరస్వతి కటాక్ష పందిరి
అక్షర బలం కూర్చే ఆలయం
విచక్షణా విజ్ఞాన తావుల గని
అభివృద్ధికి రెక్కలు తొడిగే గది
సృజన ఆవిష్కరణల
చిరునామా
బడిలో ఆశ్రయం
పొందితే స్వర్గం
స్కూల్‌ను చులకన చేస్తే
పాతాళంల
ప్రపంచ ప్రగతి రథానికి..
కావాలి మూడు చక్రాలు
అవే కదా ఒడి.. గుడి.. బడి
అన్నీ అమృత అక్షయపాత్రలే
ఆశీర్వాదాల నిధి గుడి
ప్రేమిద్దాం అమ్మ ఒడి
ఆస్వాదిద్దాం విజ్ఞాన బడి !

**మధుపాళీ**
**9949700037**

## అలను చూసి



అలను చూసి కలవరపడితే,
ఇసుకలో కూరుకుపోతే,
శిలగా నిలిచిపోతే
అది జడత్వం.
సుడి ని చూసి,జడిసిపోనని
పడవ దూకి తోక ముడిచిపోనని
నేరుగా ఢీ కొడితే,
మిడిసిపడితే అది మూఢత్వం.
సహోదరా,
అలలతో చెలిమి చెయ్యాలి
సుడుల దారుల్ని దాటవెయ్యాలి
ఎరుకతో పడవ సాగితే
సంద్రమంతా సౌందర్యమే
సమాజ సంద్రమంతా
స్నేహ సౌందర్యమే.

**–డా. డి.వి.జి.శంకర రావు,**

## విషాద రాగం




మౌనమే భాషగా, రోదనమే శ్వాసగా మారుతున్న స్త్రీ జీవితం ఒక ముగింపు లేని కావ్యం. మనసు విప్పి మాట్లాడుదామన్నా, హృదయ భారమును పంచుకుందామన్నా ఆత్మీయత కరువైన ఈ లోకంలో, ఆమె గాథ విరమించని (విశ్రమించని) ఒక నిరంతర శోక వాక్యముగా మిగిలిపోతున్నది. ఈ విషయాన్ని సంపుటి శీర్షికగా తీసుకున్న చింతా రాంబాబు గారు స్త్రీమూర్తి హృదయాన్ని ఆవిష్కరించారని చెప్పవచ్చు

**//విశ్వాసఘాతుకం – భక్షక రక్షక ద్వైదీభావం://**: ఈ కవితలోని అత్యంత పదునైన అంశం – ఆత్మీయులే అహితకారులగుట. ఏ కంచె అయితే చేనును కాపాడాలో, ఆ కంచెయే చేనును మేసిన చందాన, రక్షించాల్సిన హస్తాలే రాక్షస కరాలై పసిమొగ్గలను చిదిమేస్తున్న వైనం అక్షర బద్ధం చేయబడింది. కన్నీటిని తుడవవలసిన హస్తమే కన్నీటికి హేతువైనప్పుడు, ఆ అబల ఎవరిని శరణు వేడవలెను? ఎవరిని విశ్వసించవలెను? ఈ ప్రశ్న **నేటి సమాజపు నైతిక పతనానికి పరాకాష్ఠ.** : కవి భౌతిక కాయం కాలగర్భంలో విలీనమైనప్పటికీ, ఆయన సృజించిన సాంస్వతం సమాజ చేతనలో అజరామరమై భాసిల్లుతుంది. కవి కేవలం శబ్దశిల్పి మాత్రమే కాదు, అతడు ఆర్తజన పక్షపాతి; మూర్తీభవించిన సామాజిక చైతన్యం. తెలుగు సాహిత్య గగనవీధిలో అభ్యుదయ, విప్లవ భావజాలాలకు ధ్రువతారగా వెలుగొందుతున్న చింతా రాంబాబు గారి కలం నుండి జాలువారిన విరమించని వాక్యం కేవలం ఒక కవితా సంకలనం కాదు; అది సామాజిక రుగ్మతలను ప్రక్షాళన చేసే అక్షర సంజీవని.

**//సాహిత్య విలక్షణత -రచనా శైలి://** :ఈ కవితా సంపుటిలోని ప్రతి అక్షరం అట్టడుగు వర్గాల హృదయ విదారక ఆక్రందనలకు, వైషమ్యపూరిత సామాజిక స్థితిగతులకు పట్టిన నిలువుటద్దం. అన్యాయం నినదించినంత కాలం అక్షరం మౌనముద్ర వహించదని, కవి కలం అలుపెరుగని పోరాటాన్ని సాగిస్తుందని ఈ కావ్యం ప్రబోధిస్తోంది. రాంబాబు గారి రచనా శైలి అత్యంత సునిశితమై, అనల్పమైన భావగాఢతతో పండిత పామర రంజకముగా మేళవించబడింది.

**//భావ గాంభీర్యం – శబ్ద ధ్వని://** శరీర దారుఢ్యానికి వ్యాయామం ఎంతటి ఆవశ్యకమో, మానసిక వికాసానికి పఠనం అంతటి అవసరం అన్న ఫ్రాయిడ్ సూక్తి ఈ గ్రంథ పఠనంతో సాక్షాత్కరిస్తుంది. కవి దృష్టిలో కవిత్వం అనేది ఒక అలంకారిక ప్రక్రియ కాదు; అది ఒక నిశితమైన యుద్ధతంత్రం. గళాన్ని నొక్కినా, అంతరిక్షంలో లీనమైన అక్షరం ప్రతిధ్వనించే పాటై పునరుద్భవిస్తుంది అన్న విప్లవాత్మక భావన పాఠకుడిలో రోమాంచితాన్ని కలిగిస్తుంది. శ్రమజీవి స్వేదబిందువులోని లవణాన్ని, జఠరాగ్ని సెగను స్పృశించడంలో రాంబాబు గారు సిద్ధహస్తులు. వ్యవస్థలోని కల్మషాన్ని ఛేదించడానికి ఆయన కవిత్వాన్ని ఒక వైద్యక శస్త్రచికిత్సగా ప్రయోగించారు.

**//మాతృత్వపు ఔన్నత్యం – సామాజిక బంధనాలు://** అమ్మ చీర కొంగు చాటున నేను అనే కవితలో మాతృత్వంలోని పారమార్థికమైన అనంతాన్ని ఆవిష్కరించారు. చీరకొంగు అనేది కేవలం ఒక వస్త్ర విశేషం కాదు; అది శిశువుకు దిశానిర్దేశం చేసే దిక్సూచి, అభయమిచ్చే రక్షణ కవచం. కట్టెల పొయ్యిపై కమ్మని ప్రేమను వడ్డించే మాతృమూర్తి ఆతిథ్యం, భారతీయ సంస్కృతిలోని మాతృదేవోభవ తత్వానికి పరాకాష్ఠ. మరోవైపు, కంచె కవితలో సామాజిక కట్టుబాట్ల ముసుగులో ఉన్న అణచివేతపై నిశిత విమర్శ సంధించారు. రక్షణ పేరుతో నిర్మితమైన సామాజిక ప్రాకారాలు నేడు స్త్రీమూర్తి ఆత్మగౌరవాన్ని నిలువునా చీల్చే ముళ్ళ కంచెలుగా రూపాంతరం చెందాయని కవి ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయం అనే పంజరంలో బందీ అయిన పక్షిలా స్త్రీ మేధస్సును నాలుగు గోడలకే పరిమితం చేసే ధోరణిని ఆయన తీవ్రంగా ఖండించారు.

**//వార్ధక్య వేదన – తాత్విక చింతన://**
వృద్ధాశ్రమం కవిత విలువల విస్మరణకు గురైన నేటి సమాజపు నైతిక పతనానికి నిదర్శనం. ఆత్మ రక్తంతో బిడ్డలను పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులు, వార్ధక్యంలో రాలిపోయే పండుటాకులుగా విస్మరించబడటం హృదయవిదారకమైన సత్యం. వలస బ్రతుకులు కవితలో ఆకలిని భుజాన మోస్తూ అనే అద్భుత పదప్రయోగం ద్వారా వలస కూలీల నిస్సహాయతను అత్యంత దయనీయంగా చిత్రీకరించారు. చివరకు మిగిలేది కవిత జీవిత పరమార్థాన్ని గురించిన తాత్విక చింతనను రేకెత్తిస్తుంది. జననం అనే వరం నుండి మరణం అనే మౌనం వరకు సాగే ఈ నశ్వర జీవన యానంలో, మనిషి వెంట వచ్చే శాశ్వత ధర్మాలను ఈ కవిత చర్చిస్తుంది.

**//ముగింపు://** : గ్రంథ ముఖచిత్రమే ఒక నిశితమైన విమర్శాస్త్రం. బంధిత హస్తాలు స్వేచ్ఛ కోసం చేసే ఆక్రందనకు అవి ప్రతీకలు. చింతా రాంబాబు గారి విరమించని వాక్యం నిద్రాణమై ఉన్న సమాజాన్ని తట్టిలేపే ప్రచండ శంఖారావం. సత్యం ఎన్నటికీ పరాజయం చెందదని, అది అక్షర రూపంలో తరతరాలకు ప్రవహిస్తూనే ఉంటుందని ఈ కావ్యం నిరూపిస్తుంది. సమాజంలోని నిగూఢమైన, భావావేశాన్ని పలికించగల వస్తువులపై మరిన్ని రచనలు రావాలి. అప్పుడే ఇటువంటి సాహిత్య కృషి చిరస్థాయిగా నిలిచిపోతుంది.

సమాజాన్ని ప్రశ్నిస్తున్న రచనలతో నాన్న ప్రేమ,స్నేహ పరిమళాలు,తరగతి గది నేర్పిన జీవితం,పల్లె ఎదురుచూస్తోంది అంటూనే,ప్రేమించటం నేర్చుకో, మానవత్వం పరిమళిస్తుంది.ఇలా మరెన్నో కవితలను పొందుపరిచిన కావ్యం తప్పకుండా కొని చదవండి. పుస్తకం కొరకు. చింతా రాంబాబు , కాట్రేనికోన,డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. 9948178092.

**సమీక్షకులు రాము కోలా, .9849001201.**

## పుస్తకాల తోటలో (75) డా: అమ్మిన @ 77298 83223




నేటి కాలపు సిద్దిపేట బాలసాహితీ ద్రోణుడు, ఆధునిక బాల సాహితీ ప్రేమికుడు, భైతి దుర్గమ్ సార్ కలం నుంచి వెలువడిన మరో ఆణిముత్యపు బాల కథా గుచ్ఛం అరుగుబడి , దుర్గయ్య గారి కథలు కాల్పనికానికి, ఊహలకు, అందవు అన్ని వాస్తవ జీవితాల నుంచి అనుభవాల సాయంగా మొలచిన మొక్కలే..!! ఆయన వ్రాసే ప్రతి కథలో పాఠకుడు తనను తాను అన్వయించుకుంటూ ముందుకు సాగిపోయి హాయి అయిన అనుభూతిని సొంతం చేసుకుని మనసు నిండా సంతృప్తి చెందుతాడు, తాను కథలు రాయడం కన్నా తన శిష్యులతో కథలు వ్రాయించడంలోని అధిక ఆనందాన్ని ఆస్వాదిస్తూ ఎందరో విలువైన బాలసాహితీ కారులను భావి బాల సాహిత్యానికి అందిస్తున్న నిస్వార్థ రచయిత, బాల్యపు వీధి అరుగు చదువుల అనుభవాల మృత్తిక నుంచి వచ్చిన కథాం కురమే ఈ అరుగుబడి

చదువు నేర్పడానికి ప్రత్యేకించి సర్టిఫికెట్లు, శిక్షణలు, అవసరం లేదని బోధించాలనే అంకితభావం, త్రికరణశుద్ధి, ఉంటే చాలని అవయవ లోపం కూడా లక్ష్యాన్ని అడ్డుకోలేదని నిరూపించారు అరుగుబడి కథలో, ఎలాంటి సౌకర్యాలు లేకుండా చచ్చుబడ్డ కాళ్ల చేతులు అసౌకర్యాలను సైతం లెక్కచేయకుండా వేలాది మంది శిష్యులకు సమగ్రమైన విద్యాబుద్ధులు నేర్పిన తన గురువు రాములు సార్ జీవిత కథే దీనికి ఆధారం. చిన్నప్పుడు మనం చదువుకున్న ఏడు చేపల కథలోని ప్రశ్నావళితో సాగి.. అద్భుతమైన నేటి కాలపు ముగింపుతో ముగిసిన బడికి ఎందుకు రాలేదు? కథ ద్వారా బాల కార్మిక వ్యవస్థ పై రచయితకు గల ధిక్కారం, వ్యతిరేక భావం, చక్కగా అర్థం అవుతాయి,

పేదరికంతో చదువులకు దూరం అవుతున్న నిరుపేద విద్యార్థుల దీనస్థితిని తెలిపే కథ నేను చదువుకుంటాను, నేటి కాలంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల చూపించాల్సిన ప్రేమను భిన్న కోణంలో చూపిస్తూ తల్లితండ్రులను పట్టించుకోని బిడ్డలే కాదు బిడ్డలను ఇబ్బంది పెట్టే తల్లితండ్రులు కూడా నేడు ఉన్నారు, అనే హెచ్చరికను అందించిన దోషి ఎవరు? నిర్దోషి ఎవరు? కథ, అహంకారం గర్వం ఎంత గొప్ప వారిని అయినా ఎలా నాశనం చేస్తాయో కళ్ళకు కట్టినట్టు చెప్పిన కథ రాజు గర్వం రాజ్యం మాయం, ఈ సృష్టిలో అన్ని జీవులు దేని స్థాయిలో అవే గొప్పవి, ఏది ఎక్కువ కాదు ఏది తక్కువ కాదు అనే నిండు నిజాన్ని చాటిన చక్కని కథ ఎర్రకోడీ తెలపిల్లి నల్ల కుక్క, ఆపదలో ఉన్న వారికి సాయం చేయడమే నిజమైన మనిషి తనం మాత్రమే కాదు అసలైన ఆనందానికి కారణం కూడా అని చెబుతూనే పెద్దవారు పిల్లలకు ప్రేమతో ఇచ్చే డబ్బును విలువగా వినియోగిస్తేనే ఆ డబ్బు విలువ మరింతగా పెరుగుతుందని అలాకాక అనవసరమైన ఆడంబరాలకు ఖర్చులు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు, అనే సత్యాన్ని చాటిన చక్కని కథ నిజమైన దీపావళి, అరవింద్ వాళ్ళ నాన్న పండుగ ఖర్చులకోసం ఇచ్చిన రెండువేల నగదుతో నిజమైన దీపావళి ఆనందం సంతృప్తి ఎలా పొందాడో తెలుసుకోవాలి అంటే ఈ కథ పూర్తిగా చదవాలి.

చెట్లను పెంచడంలోని ముందు చూపు వల్ల కలిగే ప్రయోజనం గురించి అనుభవపూర్వకంగా అందించిన చక్కని కథ పచ్చని చెట్టు తోడుంటే...

గురువులు తమ తమ అంకితభావపు బోధనల సాయంగా విద్యార్థుల హృదయాల్లో ఎలా స్థానం సంపాదిస్తారో..! వివరిస్తూ అలాంటి గురుతుల్య మైన బాధ్యతలు ప్రతి గురువు కలిగి ఉండాలని హితోపదేశం చేసిన ఈ కథ ఇటు విద్యార్థులకే కాక అటు అధ్యాపకులకు అవసరమే!! విద్యార్థులు చదువుల ప్రయాణపు బండికి మార్గదర్శకులు అనబడే ఉపాధ్యాయ డ్రైవర్లు మారిన విద్యార్థుల చదువులు అంతిమ లక్ష్యం మారరాదు, అనే అద్భుతమైన సందేశం అందించారు మాస్టారు బదిలీ కథలో.. ఈ కథలు అన్ని చిట్టి పొట్టి నిడువులతో ఉండి చిన్నారులను ఇట్టే ఆకర్షిస్తాయి, ఆశాంతం చదివింపజేస్తాయి, పిల్లలు కథలతో ఇష్టంగా కోరుకునే బొమ్మల లేమి, వాక్య నిర్మాణంలోనూ కథలు చెప్పే కాలాల తీరులోను ఇంకాస్త శ్రద్ధ వహించాల్సిన లోపాలు తప్ప కథలన్నీ అద్భుతాన్ని ఆణిముత్యాలే..!! ఇక చివర్లో పిల్లలకు కథలు రాయడంలోని మెలకువలు, కథలు రాయడం వల్ల ప్రయోజనాలను చిరు వ్యాసం గా వ్రాసిన ఈ కథా సంపుటి కర్త, దుర్గమ్ సార్ మరెందరో భావితరం కొత్త బాల సాహితీ సృజన కారులకు ప్రేరణ నింపారు, నిడివిలో వామనమైన... ప్రేరణలో విశ్వాంతరం.... అయిన ఈ అరుగుబడి ని అందరూ సొంతం చేసుకోవాలి. అరుగుబడి (బాలల కథలు), పేజీలు:40,వెల:60/- రూ, ప్రతులకు: భైతి తార, సెల్:99590 07914.

## మేడారం జాతర పోరాట పటిమకు ప్రతీక



ఏడు వందల యేండ్ల నాటి జానపదుల జాతర
మట్టి మనుషులకు పోరాటా పటిమను నేర్పిన నేల
ఆనాటి పాలకుల అరాచకాలకు ఎదురు నిలిచిన వనరాణుల దిక్సూచి
సమ్మక్క సారక్క సారథ్యంలో కదిలిన పోరాట యోధుల జ్వాలిక
అడవి బిడ్డలకు యుద్ధం నేర్పిన దార్శనికత
రాజును ధిక్కరించిన గొంతుల కలయిక
కాకతీయులకు కనువిప్పు కలిగేలా చేసిన న్యాయ పోరాటపు చతురత
ప్రతాపరుద్రుడి సైన్యాన్ని పరుగెత్తించిన వీరత్వపు వేదిక
అంగరంగవైభవంగా మురిసిపోయే చిలుకలగుట్ట వేడుక
చీమలా పుట్టాలోలే చిన్న పెద్ద ఒక్కటై ఆనందంగా జరుపుకునే పండుగ
గద్దెలే గర్భగుడువలే వెలుగుతున్న మహనీయమైన దీపికా
బెల్లాన్ని బంగారంగా భావించే భక్తుల ప్రేమ గల జాతర
ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన మాహ కుంభమేళా
మాఘ శుద్ధ పౌర్ణమి వీరవనితలకు ఇష్టమైన రోజు యింకా
గోల్కొండ నుండి పయనం అయ్యేను పగిడిద్దరాజు
కన్నెపల్లె నుండి డబ్బు,చప్పుల్లతో బయలుదేరెను సారలమ్మ
కొండాయి నుండి కోటి కాంతుల వెలుగుల్లో వచ్చేను గోవిందా రాజు
కుంకుమ భరణి రూపంలో సమ్మక్క భక్తులకు కొంగుబంగారం అయ్యేను.
సమ్మక్క సారక్క గద్దెను చేరిన సమయాన ఓడి బియ్యం మొక్కులతో భక్తజనం పరవశించేను
ఎదురుకోళ్లతో మనసులో కోరికలు అమ్మలకు అప్పజెప్పుకొనెను
సమ్మక్క సారలమ్మ యుద్ధనీతి నేటి మహిళాలోకానికి స్ఫూర్తి
సమ్మక్క సారలమ్మ సమయస్ఫూర్తి తరాలు మరువని ఘనకీర్తి
వీరవనితలు మహాశక్తి దైవాలుగా కొలువబడుతున్న గొప్ప విలక్షణ సంస్కృతికి నాంది. –

**వంశీకృష్ణ గౌడ్.బండి – 9550837962**

# బిజినెస్

## మేక్‌మైట్రిప్ ప్రయాణాల్లో మహిళల భద్రతా సంకేతాల పరిచయం

మహిళా ప్రయాణికులు తమ ప్రయాణాల కోసం మరింత ఆలోచనతో నిర్ణయాలు తీసుకుంటున్నారన్న అవగాహనతో మేక్‌మైట్రిప్ కృత్రిమ మేధస్సు, వినియోగదారుల అనుభవాలు మరియు భాగస్వామ్య సమాచారాన్ని ఉపయోగించి బసలు మరియు అంతర్జాతీయ రవాణా ఎంపికల్లో భద్రతా సూచనలను స్పష్టంగా చూపిస్తోంది. మహిళలు సమీక్షలు, పటాలు, వీధి దృశ్యాలు, అతిథులు పంచుకున్న చిత్రాలను లోతుగా పరిశీలించి, ముందుగానే బసలు బుక్ చేయడం, పేరు పొందిన వసతులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం వంటి ధోరణులు కనిపిస్తున్నాయి. అందుకే మహిళలు ఇచ్చిన మూల్యాంకనాలు, సిబ్బంది ప్రవర్తన, ప్రాంత భద్రత వంటి అంశాలను ప్రత్యేకంగా చూపిస్తూ, నిర్దిష్ట కెమెరాలు, తలుపు వీక్షణ రంధ్రం, తలుపు గొలుసులు, పూర్తి పొడవు అద్దాలు వంటి సౌకర్యాలను స్పష్టంగా చూపిస్తున్నారు.

## అమెజాన్ గ్రాసరీ గణతంత్ర దినోత్సవ ఆఫర్లు




గణతంత్ర దినోత్సవ దీర్ఘ సెలవుల సందర్భంలో అమెజాన్ గ్రాసరీ ఇంట్లో గానీ ప్రయాణంలో గానీ అవసరమైన అన్ని సరుకులను ఒకే చోట అందిస్తోంది. తాజా [illegible], నిత్యావసరాలు, శిశు సంరక్షణ, పెంపుడు జంతు సంరక్షణ, రుచికరమైన తినుబండారాలు, ఆరోగ్య మరియు వ్యక్తిగత సంరక్షణ విభాగాల్లో విస్తృత ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. అత్యవసర అవసరాలకు అతి వేగ సరఫరా, ముందుగా ప్రణాళిక వేసుకునేవారికి రెండు గంటల సమయపట్టికలో సరఫరా, అలాగే విలువ ఆధారిత విస్తృత శ్రేణి ద్వారా అదే రోజు లేదా మరుసటి రోజు సరుకులు అందించే సౌకర్యాలు ఉన్నాయి. ప్రత్యేక వారాంతపు తగ్గింపులు, కాలానుగుణ పండ్లు, శీతాకాల ప్రత్యేకాలు కూడా ఈ సమయంలో లభిస్తున్నాయి. విస్తృత సరఫరా వ్యవస్థతో అన్ని పిన్ కోడ్ ప్రాంతాలను కవర్ చేస్తూ, ఈ దీర్ఘ సెలవులను సౌకర్యంగా మరియు ఆదా చేసుకునేలా అమెజాన్ గ్రాసరీ సహకరిస్తోంది.

## ష్నైడర్ ఎలక్ట్రిక్ ట్రైలైట్ గృహాలకు స్మార్ట్ శక్తి

భవిష్యత్తుకు సిద్ధమైన స్మార్ట్ నివాసాల దిశగా భారత గృహ రంగాన్ని ముందుకు నడిపించాలనే లక్ష్యంతో ష్నైడర్ ఎలక్ట్రిక్ మరియు ట్రైలైట్ సంస్థలు భాగస్వామ్యం ఏర్పరచుకున్నాయి. ఈ సహకారంలో భాగంగా ట్రైలైట్ నిర్మించే విలాసవంతమైన నివాసాల్లో మేధావంతమైన విద్యుత్ నిర్వహణ, ఆధునిక స్విచ్‌లు, సాంకేతిక శక్తి సామర్థ్య పరిష్కారాలు అమలు చేయబడతాయి. ఆధునిక జీవనానికి అవసరమైన భద్రత, సౌకర్యం, శక్తి ఆదా మరియు దీర్ఘకాలిక విలువను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవస్థలు రూపొందిస్తున్నారు. గృహాల రూపకల్పనలో సాంకేతికతను మౌలిక భాగంగా భావించే ట్రైలైట్ దృక్పథానికి ఇది అనుగుణంగా ఉండగా, భారతదేశంలో స్థిరమైన, అనుసంధానిత నివాస విస్తరణకు ష్నైడర్ ఎలక్ట్రిక్ కట్టుబాటును ఈ భాగస్వామ్యం మరింత బలపరుస్తోంది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా మౌలిక వసతుల భాగస్వామ్యం



భారతదేశంలో మౌలిక వసతుల అభివృద్ధికి వేగం తీసుకురావాలనే లక్ష్యంతో బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు భారత మౌలిక వసతుల ఆర్థిక సంస్థ కలిసి భాగస్వామ్యానికి అంగీకరించాయి. ఈ సహకారంతో వివిధ రంగాల్లోని సాధ్యమైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు సంయుక్తంగా రుణాల మద్దతు అందించనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా విస్తృత నెట్‌వర్క్‌కు, దీర్ఘకాలిక మరియు స్థిరమైన మౌలిక వసతుల విత్తనంలో అనుభవం ఉన్న భాగస్వామి బలాన్ని జోడించి, హరిత విత్తనం, గ్రామీణ మౌలిక వసతులు మరియు సూక్ష్మ చిన్న మధ్య తరహా సంస్థల అభివృద్ధికి తోడ్పాటు అందించనున్నారు. ఈ భాగస్వామ్యం ఆత్మనిర్భర భారత దృష్టికి అనుగుణంగా సమగ్ర మరియు నిలకడైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించనుంది.

## తెలంగాణలో శ్రీరామ్ లైఫ్ మెగాప్రతిభా అవార్డుల ప్రారంభం




తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల [illegible] ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ. 2.2 కోట్ల విలువైన మెగాప్రతిభా అవార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించింది. రాష్ట్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించే ఈ పథకం ద్వారా లక్షలాది మంది విద్యార్థులు పోటీలో పాల్గొనే అవకాశం పొందుతున్నారు. చదువులో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులకు ఉత్సాహం కలిగించడమే లక్ష్యంగా రూపొందించిన ఈ కార్యక్రమం, ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంలో కీలకంగా నిలవనుంది.

## విప్రో జీఈ హెల్త్‌కేర్ హెల్త్ యాత్ర మేదక్‌లో విస్తరణ

ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా, విప్రో జీఈ హెల్త్‌కేర్ తెలంగాణ రాష్ట్రంలో తన మూడవ దశ హెల్త్ యాత్ర కార్యక్రమాన్ని కొనసాగిస్తూ మేదక్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమం ద్వారా సేవలు తక్కువగా అందుతున్న ప్రాంతాల్లోని వైద్యులను ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతం చేయడం, రోగుల సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడం ప్రధాన ఉద్దేశ్యం. యాత్రలో భాగంగా ఆధునిక అల్ట్రాసౌండ్ పరికరాలు, రోగి సంరక్షణ పరిష్కారాల ప్రదర్శనలు, ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ వైద్యులు మరియు నిపుణుల మధ్య సహకారానికి వేదికగా నిలుస్తోంది. గతంలో అనేక రాష్ట్రాలను కవర్ చేసిన ఈ యాత్ర, ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి, సమానమైన ఆరోగ్య సేవల అందుబాటుకు దోహదం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్: శక్తి ఆదా ఎయిర్‌కండీషనర్లు




జనవరి 2026 నుండి ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్, భారతదేశంలో కొత్త బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ 2026 నార్మ్స్ కు పూర్తి సరళతతో అనుగుణంగా ఉన్న ఎయిర్‌కండీషనర్ల సమగ్ర శ్రేణిని విడుదల చేసింది. కొత్త నార్మ్స్ కింద, అధిక శక్తి-సంరక్షణ కలిగిన 5-స్టార్ మోడళ్ళు, వినియోగదారులకు 10 సంవత్సరాల్లో సుమారు 19,000 వరకు ఆదా కలిగిస్తాయి. పీకూల్, ఎనర్జీ మేనేజర్ం వంటి ఆధునిక ఫీచర్లు, వినియోగదారులకి సౌకర్యవంతమైన, ఖర్చు-ప్రతిపాదిత ఎయిర్ కండీషనింగ్ అనుభవాన్ని అందిస్తాయి. ఎల్‌జీ సమగ్ర అవగాహన ప్రచారంతో కొత్త రేటింగ్ ల ఫలితాలను స్పష్టంగా వివరిస్తూ, వినియోగదారులు సమయానికి ఆధునిక, శక్తి-సంరక్షణ కలిగిన ఉత్పత్తులను పొందగలుగుతారని గుర్తిస్తుంది.

## ఉజ్జివన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కీలక ఫలితాలు

ఉజ్జివన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఈ త్రైమాసికంలో అత్యధిక నెట్ ఇంటరెస్ట్ ఇన్కమ్ (ఎన్ఐఐ) ను రూ. 1,000 కోట్లుగా నమోదు చేసింది. ఈ క్వార్టర్ లోనూ, మొత్తం రుణ పంపిణీ రికార్డు స్థాయికి చేరి రూ. 8,293 కోట్లుగా పెరిగింది. జమల వ్యవహారం 7.7% క్యూఓక్యూ పెరిగి రుణ వృద్ధిని 7.1% క్యూఓక్యూ అధిగమించింది. డిసెంబర్ 2025 వరకు మొత్తం రుణ పుస్తకం రూ. 37,057 కోట్లకు చేరి గత సంవత్సరం కాంట్రాస్ట్ 21.6% వృద్ధి సాధించింది.

సురక్షిత రుణాల పుస్తకం డిసెంబర్ 2025 వరకు రూ. 17,825 కోట్లకు పెరిగి మొత్తం రుణ పుస్తకంలో 48.1% షేర్ సాధించింది. మైక్రోబ్యాంకింగ్ రుణాల మొత్తం రూ. 19,372 కోట్లకు చేరి 4.1% సంవత్సరానికిపెరుగుదల కలిగింది. రుణ సేకరణ సామర్థ్యం మరియు రుణ నాణ్యత కూడా మెరుగ్గా ఉందని వెల్లడైంది. పరామాణిక నష్టం రేట్లు, జిపిఎన్ఏ, ఎన్ఎన్‌పిఏ అన్ని తగ్గినాయి మరియు ప్రావిజన్ కవరేజ్ రేషియో 76% కు చేరింది.

జమా మొత్తం డిసెంబర్ 2025 వరకు రూ. 42,223 కోట్లకు చేరి 22.4% సంవత్సరానికి పెరిగింది. కాసా వృద్ధి 33.2% సంవత్సరానికి ఉండగా, మొత్తం రీటైల్ జమలలో 16.3% సంవత్సరానికి వృద్ధి నమోదైంది. రుణల కోసం తీసుకునే ఖర్చులు తగ్గి కోఎఫ్ 7.09% కు దిగింది. నెట్ ఇంటరెస్ట్ మార్జిన్ 8.23% గా పెరిగి లాభాల వృద్ధికి తోడ్పడింది.

ఫలితంగా, బ్యాంక్ నికర లాభం (పిఎటి) రూ. 186 కోట్లకు చేరి 70.8% సంవత్సరానికి పెరిగింది. రిటర్న్ ఆన్ అసెట్స్ 1.5% మరియు రిటర్న్ ఆన్ ఎక్విటీ 11.5% కు చేరి మునుపటి త్రైమాసికాలతో పోలిస్తే గణనీయమైన అభివృద్ధిని చూపింది. మొత్తం మూలధనం సరఫరా 21.6% గా ఉండి, బ్యాంక్ భవిష్యత్తులో స్థిరమైన మరియు లాభదాయక వృద్ధి సాధించడానికి బలమైన స్థితిలో ఉందని తెలిపింది.

## పిడబ్ల్యూసీ ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానం




పిడబ్ల్యూసీ ఇండియా, డావోస్ లోని ప్రపంచ ఆర్థిక వేదికలో తన ప్రధాన నివేదిక "ఏఐ ఎడ్జ్ ఫర్ విక్సిత భారత్" ను ప్రారంభించింది. నివేదిక ప్రకారం, 2035 వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వ్యవసాయం, విద్య, ఎనర్జీ, ఆరోగ్యం మరియు ఉత్పత్తి రంగాలలో రూ. 550 బిలియన్ల సామర్థ్యం ఉంది.

ఈ నివేదిక, భారతదేశం పేదరాష్ట్రాల కోసం సమాన, సమర్థవంతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విధానాన్ని ప్రపంచానికి చూపించగల ప్రతిపాదనగా నిలుస్తుందనేది ఉద్దేశ్యం.

నివేదికలో ప్రధానంగా పిడబ్ల్యూసీ యాజమాన్యత3ఎ2ఐ ఫ్రేమ్‌వర్క్ వివరించబడింది. ఇది దేశీయ, వ్యవస్థాత్మక విధాన పుస్తకం, ఎక్కడ డేటా, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాల యాక్సెస్, విశ్వాసం, నైతిక నియంత్రణలు మరియు ఏఐని నిజ జీవిత కార్యకలాపాలలో ఉపయోగించడం ద్వారా పెద్ద స్థాయిలో అమలు మరియు వ్యవస్థీకరణ సాధిస్తుంది. ఈ విధానం ద్వారా ఏఐ దేశీయ అభివృద్ధికి ఒక కేంద్ర నాడీ వ్యవస్థగా పనిచేయగలదు.

నివేదికలో ఏఐ ద్వారా రంగాల వృద్ధి సాధనల గురించి వివరించబడింది. ఇది పంటల ఉత్పాదకత పెంచడం, వ్యవసాయ వ్యర్థాన్ని తగ్గించడం, విద్యా వ్యవస్థలో మంచి పాలన, విద్యుత్ చోరీ తగ్గించడం, రోగ నిర్ధారణ వేగవంతం చేయడం మరియు ఉత్పత్తి నాణ్యతను మెరుగుపరచడం వంటి అవకాశాలను [illegible].

ఇప్పటికే కొన్ని ప్రాక్టికల్ ప్రాజెక్టులు, ఏఐ ఆధారిత పంట సలహాలు, స్మార్ట్ మీటరింగ్, టీబీ గుర్తింపు వంటి విధానాల్లో గణనీయమైన ఫలితాలను సాధించాయి.

భారతదేశంలో ఏఐని సక్రమంగా, సమానంగా మరియు వ్యవస్థాత్మకంగా అమలు చేయడం ద్వారా దేశీయ వృద్ధి మరియు ప్రజల సంక్షేమం పెరుగుతుందని నివేదిక పేర్కొంటుంది.

ప్రభుత్వ, పరిశ్రమ, విద్యా సంస్థలు మరియు సమాజం కలిసి పనిచేయడం ద్వారా, ఏఐలో నిరంతర అభ్యాసం, సమర్థవంతమైన ప్రవర్తన మరియు సమాన లాభాల కోసం అవకాశాలను కల్పించవచ్చు. ఈ విధంగా, భారత్ ఒక "విక్సిత భారత్" కాంక్ష సాధనలో ఏఐ కీలక పాత్రను పోషిస్తుంది.

## భారత ఆరోగ్య వ్యయంపై సవాళ్లు మరియు పరిష్కారాలు

భారత దేశంలో వైద్య వ్యయ పెరుగుదల అత్యంత ప్రధాన సమస్యగా ఉంది, ప్రస్తుతం 11.5%-14% రేటు మధ్యన ఊహించబడుతోంది, ఇది ఆసియా ప్రాంతంలో అత్యధికం.

ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ తొలగించడం, 100 శాతం విదేశీ పెట్టుబడి అనుమతించడం వంటి చర్యలు ఖర్చులను తగ్గించగలవు, కానీ వైద్య వ్యయాల పెరుగుదల భారత కుటుంబాలపై ఆర్థిక భారాన్ని కొనసాగిస్తోంది.

భారతీయ సంయుక్త బడ్జెట్ 2026-27 వస్తున్న సందర్భంలో, ప్రజలకు అందుబాటులో ఉన్న వైద్య సేవలను మరింత బలపర్చే అవకాశముంది. ప్రస్తుతంలో, భారత దేశం వైద్య వ్యయాల పరంగా అంతర్జాతీయ ప్రమాణాలకు తక్కువగా ఉంది మరియు 2025 లో జాతీయ ఆరోగ్య విధాన లక్ష్యం 2.5% జీడీపీ కంటే తక్కువ.




ప్రభుత్వ ఆరోగ్య [illegible] పెంపొందించడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థలు, నివారణ సేవలు విస్తరించి ప్రజల ఆర్థిక ఒత్తిడి తగ్గవచ్చు.

నివారణ ప్రధాన విధానాలు, దీర్ఘకాల చికిత్సా ఖర్చులను గణనీయంగా తగ్గించగలవు.

పరిశ్రమ నివేదికల ప్రకారం, నివారణ సేవలు ఆసుపత్రి చేరికలను తగ్గించి ఆరోగ్య ఫలితాలను మెరుగుపరుస్తాయి.

వర్గీకరించిన మరియు పెంపొందించిన పన్ను ప్రయోజనాలు ఓపిడి సేవలు మరియు నివారణ ఆరోగ్య తనిఖీలకు ఇవ్వడం, ప్రస్తుత సెక్షన్ 80డి పరిమితులను మించి, ప్రజలు నివారణ వైద్యంలో ఎక్కువగా పాల్గొనడానికి ప్రోత్సాహం ఇస్తాయి.

భారతీయ జనాభా వృద్ధి మరియు దీర్ఘకాల వ్యాధుల భారం పెరుగుతున్న నేపథ్యంలో, నివారణ కేంద్రిత విధానం, బడ్జెట్ సంస్కరణలతో మద్దతు పొందితే, దేశంలో ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించవచ్చు. దీన్ని అమలు చేయడం ద్వారా, సమాన మరియు సుస్థిర ఆరోగ్య పరిరక్షణ వ్యవస్థను రూపొందించడం సులభమవుతుంది.

## భవన నిర్మాణంలో బడ్జెట్ 2026లో ముఖ్య దృష్టి



ఏఎస్బీఎల్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అజితేశ్ కొరుపోలు ప్రకారం, బడ్జెట్ 2026లో కలయిక, జీవననిర్వహణ మరియు సుస్థిరతపై ప్రధాన దృష్టి ఉండాలి. నగర స్థాయి మౌలిక సదుపాయాలపై కొనసాగుతున్న పెట్టుబడులు-రహదారులు, మెట్రో మార్గాలు, పౌర సదుపాయాలు మరియు జల నిర్వహణ-ప్రత్యక్షంగా స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా ఉండాలి. ఇవి సమగ్ర టౌన్షిప్ అభివృద్ధిని కూడా మద్దతు ఇస్తాయి.

భవన రంగ అభివృద్ధికి స్థిరమైన విధాన వాతావరణం అత్యంత అవసరం. భూభాగ ఆమోదాలు, పన్నులు, సింగిల్-విండో క్లియరెన్స్ వంటి అంశాల్లో ముందస్తు ప్రణాళికలు అభివృద్ధిదారులకు దీర్ఘకాలిక ప్రాజెక్టులు రూపొందించడానికి సహాయం చేస్తాయి. మంచి రూపకల్పన, భవిష్యత్-సిద్ధమైన సమూహాలను మార్కెట్‌లో అందించడం సులభం అవుతుంది. అదనంగా, స్మార్ట్ సిటీ జోన్లలో స్టాంప్ డ్యూటీ రాయితీలు మరియు గ్రీన్ బిల్డింగ్ ధృవపత్రాలకు మద్దతు వంటి ప్రోత్సాహకాలు అవసరం.

బడ్జెట్ 2026, మౌలిక సదుపాయ వ్యయాలు మరియు భవన డిమాండ్ మధ్య సమన్వయం సృష్టించే అవకాశాన్ని ఇస్తుంది. రవాణా కేంద్రిత అభివృద్ధి మరియు సుస్థిర నగర ప్రణాళికపై ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, ప్రభుత్వ పెట్టుబడిని ప్రైవేట్ రంగం లోకి ఆకర్షించవచ్చు. ఇది ఉద్యోగాలను సృష్టించి, వినియోగాన్ని పెంచి, సమానమైన నగరాలను నిర్మించడానికి సహాయపడుతుంది.

ఏఎస్బీఎల్ఈ సూత్రాలను పూర్ణంగా ప్రతిబింబించే ప్రాజెక్టులను అందించడానికి కట్టుబడి ఉంది. సుస్థిర, సమానమైన మరియు ఆధునిక నగర అవసరాలకు అనుగుణంగా భవన నిర్మాణంలో అభివృద్ధిని కలిగి, ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రాధాన్యత ఇస్తుంది.

## జీవిత బీమా ద్వారా రిటైర్మెంట్ నిధి భద్రత




భారత దేశంలో కుటుంబ నిర్మాణం మరియు ఆర్థిక వ్యవస్థలో ఘన మార్పులు జరుగుతున్నాయి. సంప్రదాయ సంయుక్త కుటుంబాల స్థానంలో న్యూక్లియర్ కుటుంబాలు పెరుగుతున్నాయి, మధ్యతరగతి వర్గం పెద్ద ఆశయాలతో రూపాంతరం చెందుతోంది. పొరుగుదనం, సొసైటీ మార్పులు, మరియు జీవిత కాలం పెరుగుతున్న కారణంగా రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక ప్రణాళిక అత్యంత అవసరం అయింది. ఈ సందర్భంలో, జీవిత బీమా బహుముఖ ప్రజ్ఞాశాలి ఆర్థిక సాధనంగా, వివిధ పరిష్కారాలను అందిస్తుంది.

జీవిత బీమా రిటైర్మెంట్ తర్వాత స్థిరమైన ఆదాయాన్ని అందించగలదు. ఎండోమెంట్ పాలసీలు, యులిప్ లు, మరియు అన్యుయిటీ ప్లాన్స్ ద్వారా, రిటైర్మెంట్ తర్వాత నెలవారీ లేదా పూండు రూపంలో లాభాలను పొందవచ్చు. ఇది వ్యక్తిగత ఆదాయానికి బదులు, ఆర్థిక భద్రతను ఇస్తుంది.జీవిత బీమా వైద్య ఖర్చులను భరిస్తుంది. వయస్సు పెరగడంతో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, వైద్య చికిత్సలు లేదా శస్త్రచికిత్సలకు పెరుగుతున్న ఖర్చులు వచ్చే అవకాశం ఉంది. క్రిటికల్ ఇల్నెస్ రైడర్ ఉన్న పాలసీ, వ్యక్తికి అత్యుత్తమ వైద్య చికిత్సను అందించడానికి సహాయపడుతుంది, వ్యక్తిగత ఖర్చుల ఒత్తిడి తగ్గిస్తుంది.

ఇకపుడు రిటైర్మెంట్ తర్వాత రుణాలు, పెరుగుతున్న ఖర్చులు, మరియు ఆస్తుల లిక్విడిటీ సమస్యలకు జీవన బీమా పరిష్కారం. రుణాల బాకీని పాలసీ లాభాల ద్వారా తీర్చవచ్చు. యులిప్ ద్వారా పెట్టుబడి పెరుగుదల సాధించవచ్చు, మరియు జీవిత బీమా లాభాలు తక్షణమే లిక్విడ్ మరియు పన్ను మాఫీగలవు. అందువలన, రిటైర్మెంట్ ప్రణాళికలో జీవిత బీమాను భాగం చేయడం ఆర్థిక స్వతంత్రత సాధనలో ప్రారంభ కష్టం కాకుండా, బలమైన అడుగు అవుతుంది.

## జీవిత బీమా ద్వారా రిటైర్మెంట్ నిధి భద్రత




జైడస్ లైఫ్‌సైన్సెస్, భారతదేశంలో నివోలోమాబ్ బయోసిమిలర్ 'తిష్తా'ని ప్రారంభించింది, ఇది ప్రపంచంలో ప్రథమమైనది. ఈ ఇమ్యూనోథెరపీ, మూల మందుకంటే సుమారు నాల్గవ భాగంలో అందుబాటులో ఉండటం వలన రోగులకు చికిత్స భారం తగ్గుతుంది. ఇది పూర్వాధార మందు ఖర్చును తగ్గించడమే కాక, భారతదేశంలోని కఠినమైన క్యాన్సర్ చికిత్సలో రోగులకు ఆర్థిక సౌకర్యాన్ని అందిస్తుంది.

తిష్తా100 మిల్లీగ్రామ్ మరియు 40 మిల్లీగ్రామ్ డోసేజీలలో అందుబాటులో ఉంటుంది, తద్వారా ఆంకాలజిస్టులు సరైన మోతాదును నిర్ణయించి వృధా తగ్గించవచ్చు. ఇది ఇమ్యూనోథెరపీలో చికిత్స ఆర్థికతను మెరుగుపరుస్తుంది. సుమారు ఐదు లక్షల పైగా రోగులు ఈ చికిత్స ద్వారా లాభపడగలరని అంచనా.

జైడస్ డైరెక్టర్ డాక్టర్ శర్విల్ పటేల్ ప్రకారం, ప్రతి రోగికి సమయానుకూల, అందుబాటులో ఉన్న అధునాతన క్యాన్సర్ చికిత్స అందించటం అవసరం. తిష్తా ప్రారంభం ద్వారా రోగి కేంద్రిత చికిత్స విస్తరిస్తుంది. దీన్ని ఉపయోగించడం ద్వారా రోగులు చికిత్సా ప్రయాణంలో స్థిరమైన మరియు నమ్మకమైన సేవలను పొందగలరు.

చికిత్సకు ప్రాధాన్యత ఇచ్చే మూడు ముఖ్య అంశాలు స్థిరత్వం, ఖర్చు తక్కువగా ఉండటం, మరియు విస్తృత లభ్యత. భారతదేశంలో ఉత్పత్తి మరియు తయారీకి చెందిన తిష్తా, రోగులకు దీర్ఘకాలిక, నమ్మకమైన చికిత్స అవకాశాన్ని అందిస్తుంది. జైడస్ ద్వారా అధునాతన ఇమ్యూనో-ఆంకాలజీ చికిత్సకు యాక్సెస్ విస్తరిస్తూ, రోగుల ఆరోగ్య భవిష్యత్తు మెరుగుపరుస్తుంది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా గ్రీన్ ఎనర్జీ సమ్మిట్ 2026




బ్యాంక్ ఆఫ్ బరోడా ముంబైలో "పవరిం ఇండియాస్ గ్రీన్ గ్రోత్" అనే థీమ్‌తో క్లీన్ ఎనర్జీ సమ్మిట్ 2026ను ఆతిథ్యం వహించింది. ఈ సమ్మిట్‌లో భారతీయ పునరుత్పాదక శక్తి రంగంలోని ప్రముఖ అభివృద్ధిదారులు, కంపెనీలు, పెట్టుబడిదారులు, రేటింగ్ ఏజెన్సీలు, ఆర్థిక సంస్థలు మరియు విధాన నిపుణులు 125 పైగా పాల్గొన్నారు. ప్రధానంగా భారతదేశం 2030కు పునరుత్పాదక శక్తి లక్ష్యాలను చేరుకోవడానికి అవసరమైన స్థిరమైన, భవిష్యత్ సిద్ధమైన మరియు పెట్టుబడికి అనుకూలమైన శక్తి పరిష్కారాలను, ఆవిష్కరణలను, పెట్టుబడులను, రిస్క్ నిర్వహణను మరియు పెట్టుబడి అవకాశాలను చర్చించారు.సమ్మిట్‌లో ప్రధానంగా పునరుత్పాదక శక్తి కంపెనీలను విస్తరించడంలో, గ్రీన్ ఫైనాన్సింగ్ వ్యవస్థను స్థాపించడంలో, సౌర, గాలి, జలశక్తి, హైబ్రిడ్ మరియు రౌండ్-ది-క్లాక్ ప్రాజెక్టులకు స్థిరమైన పెట్టుబడులను ఆకర్షించడంలో చర్చలు జరిగింది.

## ఆడ్వాంటా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఐపీఓ దరఖాస్తు

కెకెఆర్ మద్దతు పొందిన ఆడ్వాంటా ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, ప్రపంచ స్థాయిలో ఉన్నఅగ్రగామి కూరగాయల మరియు పూర్వ-ఫల ఉత్పత్తి పరిష్కారాల సంస్థ, తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను భారత సెక్యూరిటీస్ ఒ ఎక్స్ఛేంజ్ బోర్డు వద్ద సమర్పించి, ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ) ద్వారా నిధులు సేకరించడానికి అడిగింది. ఈ ఐపీఓ మొత్తం ఆఫర్ ఫర్ సే రూపంలో ఉంటుంది, అందులో ప్రోమోటర్ యుపిఎల్ లిమిటెడ్ మరియు ఇతర పెట్టుబడిదారులు వాటాలను అమ్ముతారు. ఆడ్వాంటా కీపోర్ట్ ఫోలియోలో అధునాతన హైబ్రిడ్ విత్తనాలు, పూర్వ-ఫల పరిష్కారాలు మరియు స్థానిక అవసరాలకు అనుగుణమైన విత్తన ఉత్పత్తి ఉంటాయి. 2025 సెప్టెంబర్ 30 వరకు, ఆ సంస్థ 21 బ్రీడింగ్ పంటల్లో 900కి పైగా హైబ్రిడ్ విత్తన రకాలను, 74 దేశాల్లో పంపిణీ చేసింది మరియు ఫిస్కల్ 2025 లో మొత్తం ఆదాయ పరంగా ప్రపంచంలో 10వ పెద్ద విత్తన సంస్థగా గుర్తింపు పొందింది.

## గ్రానుల్స్ ఇండియా క్యూ3ఎఫ్‌వై26 లాభాల్లో వృద్ధి

వ్యాన వ్యార్వక ఫార్మాస్యూటికల్ కంపెనీ గ్రానుల్స్ ఇండియా లిమిటెడ్, 2025 డిసెంబర్ 31 వరకు ముగిసిన త్రైమాసికానికి తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. క్యూ3ఎఫ్‌వై26 లో మొత్తం కార్యకలాపాల ఆదాయం ₹13,879 మిలియన్లు, 22% వార్షిక వృద్ధితో ఉండగా, ఇబిఐటిడిఎ ₹3,081 మిలియన్లు (34% సంవత్సరానికి), పిబిటి ₹2,022 మిలియన్లు (32% సంవత్సరానికి) మరియు పిఎటి ₹1,502 మిలియన్లు (28% సంవత్సరానికి) నమోదు చేసింది. వృద్ధికి ముఖ్యంగా నార్థ్ అమెరికా, యూరప్ లోని ఫినిష్డ్ డోసేజ్ విభాగం తో పాటు ఏపీఐ, పిఎఫ్ఐ, పేష్టైడ్స్/సిడిఎంఓ విభాగాలు సహకరించాయి. ఆర్ఓసిఇ 16.8% గా ఉండగా, నికర అప్పు ₹10,151 మిలియన్లు, నికర అప్పు-ఎబిట్డా నిష్పత్తి 0.91ఇ గా ఉంది. చైర్మన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి మాట్లాడుతూ, వ్యూహాత్మక వృద్ధి చర్యల్లో క్రమబద్ధమైన అమలు, ఆర్‌డడి పెట్టుబడులు మరియు గ్లోబల్ సరఫరా విస్తరణతో కంపెనీ స్థిరమైన, ఆవిష్కరణ-కేంద్రిత ఫార్మాస్యూటికల్ వేదికను నిర్మిస్తున్నట్టు పేర్కొన్నారు.

## యమహా స్వచ్ఛంద రీకాల్ 125సిసి స్కూటర్స్



ఇండియా యమహా మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ వినియోగదారుల భద్రతకు ముఖ్యమైన దృష్టితో 125సిసి స్కూటర్ మోడల్స్ కోసం స్వచ్ఛంద రీకాల్ [illegible] ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో 2 మే 2024 నుండి 3 సెప్టెంబర్ 2025 వరకు ఉత్పత్తి అయిన 3,06,635 యూనిట్లు ఉండగా, కొన్ని యూనిట్లలో ముందరి బ్రేక్ కాలిపర్ పరిమిత విధంగా పనిచేసే సమస్య గుర్తించబడింది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభావిత యూనిట్లకు సంబంధించిన భాగాలను యమహా షోరూమ్‌లలో ఉచితంగా మార్చే సౌకర్యం అందించబడుతుంది. వినియోగదారులు తమ వాహన చాసిస్ సంఖ్యను యమహా వెబ్‌సైట్‌లో లేదా సమీప అథారైజ్డ్ షోరూమ్‌లో తనిఖీ చేయవచ్చు.

## యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ కొత్త సూచిక ఫండ్

యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ భారతదేశంలో ప్రముఖ కంపెనీలలో పెట్టుబడి పెట్టడానికి ఒక కొత్త ఓపెన్-ఎండెడ్ సూచిక ఫండ్ - యాక్సిస్ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ సూచిక ఫండ్ -ను ప్రారంభించింది. ఈ ఫండ్ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ సూచికలో ఉన్న 21 విభాగాల అత్యున్నత మూడు కంపెనీలలో పెట్టుబడి పెట్టి, వినియోగదారులకు విస్తృత మార్కెట్ పరిచయాన్ని అందిస్తుంది. దీని ప్రధాన లక్ష్యం దీర్ఘకాలిక సంపత్తి సృష్టి, సమతుల్యమైన పెట్టుబడి, మరియు విభిన్న రంగాల్లోని ప్రధాన కంపెనీలలో పెట్టుబడికి అవకాశాన్ని కల్పించడం. ఈ ఫండ్ 23 జనవరి 2026 నుండి 6 ఫిబ్రవరి 2026 వరకు ఎన్ఎఫ్ఓ సబ్స్క్రిప్షన్ కోసం తెరుచుకుంటుంది, మరియు కేవలం ₹100 నుండి ప్రారంభ పెట్టుబడిని అనుమతిస్తుంది.

## గోద్రెజ్ హ్యాండ్ లూమ్స్ కోసం సాంకేతిక ప్రేరణ




ఎంటర్ప్రైజెస్ ఉపకరణాలు విభాగం భారతీయ హ్యాండ్ లూమ్ సంప్రదాయాన్ని పునరుద్ధరించడానికి 'టెస్టెడ్ ఫర్ హ్యాండ్ లూమ్స్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ఏఐ ఆధారిత ఫ్రంట్-లోడ్ వాషింగ్ మిషన్లు 25 రకాల హ్యాండ్ లూమ్ ఫాబ్రిక్ లను సురక్షితంగా క్లీన్ చేయగలవని పరిశీలించబడింది, దీనివల్ల వినియోగదారులు ప్రతి రోజూ హ్యాండ్ లూమ్ వస్త్రాలను ధరిస్తూ భారతీయ సంప్రదాయాన్ని గర్వంగా ప్రదర్శించవచ్చు. గోద్రెజ్ ఉద్దేశ్యం సాంకేతికత మరియు సంప్రదాయాన్ని కలిపి, హ్యాండ్‌లూమ్ వస్త్రాల సంరక్షణను సులభతరం చేసి, భారతీయులలో హ్యాండ్‌లూమ్ వాడకాన్ని పెంచడం.

## మహీంద్రా త్రికోణం ప్రేరిత పరిమిత ఎడిషన్ ట్రాక్టర్లు



మహీంద్రా ట్రాక్టర్లు ఈ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా త్రికోణ రంగులను ప్రతిబింబించే పరిమిత ఎడిషన్ యువో టెక్+ 585 డిఐ 4డబ్ల్యుడి ట్రాక్టర్లను విడుదల చేసింది. మెటాలిక్ ఆరెంజ్, ఎవరెస్ట్ వైట్, మెటాలిక్ గ్రీన్ రంగుల్లో లభించే ఈ ట్రాక్టర్లు భారత రైతుల ప్రతిభ, యూనిటీ, మరియు వ్యవసాయ శక్తికి గుర్తుగా నిలుస్తాయి. 33.9 కిలోవాట్ శక్తివంతమైన ఇంజిన్, 2000 కేజీ హైడ్రాలిక్ లిఫ్ట్ సామర్థ్యం, పవర్ స్టీరింగ్, మరియు 12-ఫార్వర్డ్, 3-రివర్స్ గియర్ ట్రాన్స్మిషన్ వంటి ఆధునిక ఫీచర్లతో ఈ ట్రాక్టర్లు కష్టమైన వ్యవసాయ పనులను సులభతరం చేస్తాయి. పరిమిత సంఖ్యలో లభించే ఈ ప్రత్యేక ఎడిషన్, రైతుల పనితీరును పెంపొందిస్తూ దేశాభిమానం మరియు సాంకేతికత కలయికను ప్రతిబింబిస్తుంది.

## గోడ్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఫలితాలు



గోడ్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తన క్యూ3ఎఫ్‌వై 2026 ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ మొత్తం అమ్మకాలు గత ఏడాది పోలిస్తే 9% పెరిగాయి మరియు స్థిర కరెన్సీతో 7% పెరుగుదల చూపాయి, ప్రధానంగా 7% వాల్యూమ్ వృద్ధి వల్ల. స్టాండలోన్ వ్యాపారం 9% వాల్యూమ్ వృద్ధి మరియు 11% అమ్మకాల పెరుగుదల సాధించింది. ఇండోనేషియాలో వాల్యూమ్ మధ్యస్థ సింగిల్-డిజిట్ వృద్ధి చూపినప్పటికీ, అమ్మకాలు 3% తగ్గాయి. ఆఫ్రికా, అమెరికా, మరియు మధ్యప్రాచ్య ప్రాంతాల్లో అమ్మకాలు 19% (ఐఎన్ఆర్) మరియు 8% (స్థిర కరెన్సీ) పెరిగాయి. ఇబిఐటిడిఎ మార్జిన్లు 21.6% గా ఉన్నప్పటికీ, నికర లాభం 14% పెరిగింది.

## గోప్రా లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ బడ్జెట్ అభిప్రాయం




గోప్రా లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్‌పి (అర్బన్‌బ్లాక్స్ రియాల్టీ ప్రతినిధిగా) యొక్క శరత్ వెంత్రప్రగడా చెప్పారు, 2026 బడ్జెట్ స్మార్ట్, సుస్థిర పట్టణ నిర్మాణానికి కీలక అవకాశంగా ఉన్నదని. రవాణా మార్గాలు, ఆకుపచ్చ పార్కులు, డిజిటల్ పట్టణ మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెంచడం, నివాసం, ఉద్యోగం, విశ్రాంతి సమ్మేళనంతో మిశ్రమ వాడుక వనరుల నిర్మాణానికి ఆధారం కలిగిస్తుందని చెప్పారు. తక్కువ కార్బన్ నిర్మాణం, నీటి పునరుద్ధరణ, శక్తి సామర్థ్య రీతులకి ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా ప్రాజెక్టులు సుస్థిర పట్టణ జీవన ప్రమాణాలను స్థాపిస్తాయని, ప్రైవేట్ పెట్టుబడిని ఆకర్షించడం, భూమి వనరుల వినియోగం, ఇఎస్జి ఫైనాన్సింగ్ ద్వారా సమర్థవంతమైన, సమగ్ర పట్టణ సమాజాలు నిర్మించవచ్చని పేర్కొన్నారు.తక్కువ కార్బన్ నిర్మాణం, నీటి రీసైక్లింగ్ మరియు శక్తి-సమర్థవంతమైన రూపకల్పనకు ప్రోత్సాహకాలు కాస్కేడ్స్ నియోపోలిస్ వంటి ప్రాజెక్టులు స్థిరమైన పట్టణ జీవనంలో కొత్త ప్రమాణాలను నిర్దేశించడానికి వీలు కల్పిస్తాయి.




# అనంత ప్రజలు భేష్

● తాగు, సాగు నీటి సమస్యను పరిష్కరించుకున్నారు ● మన్‌కిబాత్‌లో అనంతపురం ప్రజలపై ప్రధాని మోడీ ప్రశంసలు
● ప్రజలు స్వయంగా 10 జలాశయాలను పునరుద్ధరించారని ప్రశంసలు ●7 వేలకు పైగా చెట్లను నాటి పర్యావరణకు జవసత్వాలిచ్చారు. ●'భారత ఉత్పత్తులు అత్యుత్తమ నాణ్యతకు ప్రతీకలుగా నిలవాలి'
●స్టార్టప్ ఇండియా ప్రారంభమై పది సంవత్సరాలు పూర్తి ●2026 తొలి మన్‌కిబాత్‌లో ప్రధాని మోడీ



తయారీ రంగంలో అత్యుత్తమ ప్రమాణాలను నెలకొల్పేలా సంకల్పించాలని పరిశ్రమలు, స్టార్టప్లకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. భారతీయ ఉత్పత్తులు అత్యుత్తమ నాణ్యతకు మారుపేరుగా నిలవాలని చెప్పారు. 130వ 'మన్ కీ బాత్' ప్రసంగంలో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. పదేళ్ల క్రితం 2016లో ప్రారంభమైన దేశ స్టార్టప్ ప్రయాణంలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న యువత కృషిని ఆయన ప్రశంసించారు.భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచం మన వైపు చూస్తోందని, ఇలాంటి సమయంలో నాణ్యతపై దృష్టి పెట్టడమే మన అతిపెద్ద బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై అలా జరిగిపోయిందనే అనే ఆలోచన రాకూడదని అన్నారు. మన మంత్రం ఒక్కటే నాణ్యత మాత్రమే అని అన్నారు. పరిశ్రమలు 'జీరో డిఫెక్ట్' ఉత్పత్తులను తయారు చేయాలని చెప్పారు. వస్త్రాలు, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్ ఇలా ఏదైనా ఒక భారతీయ ఉత్పత్తి అంటేనే అత్యుత్తమ నాణ్యత అనేలా ఉండాలి సూచించారు. ఎర్రకోట నుంచి మొదటిసారి ప్రకటించిన వికసిత్ భారత్ దిశగా వేగంగా ముందుకు సాగాలంటే, నిరంతర నాణ్యతే మార్గం అని మళ్లీ గుర్తు చేశారు.

మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్గా భారత్ : స్టార్ట్ప్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించిన విధానాన్ని ప్రధాని మోదీ గుర్తు చేశారు. '2016లో మేం ఒక ప్రతిష్టాత్మక ప్రయాణాన్ని ప్రారంభించాం. ఆ సమయంలో చాలామందికి అది ఏమిటో అర్థం కాలేదు. ఆ సమయంలో దేశంలో 500 కన్నా తక్కువ స్టార్టప్లు మాత్రమే ఉండేవి. నేడు దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా గుర్తింపు పొందిన స్టార్టప్లు ఉన్నాయి. భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్గా ఎదిగింది. ఈ ప్రయాణానికి నిజమైన హీరోలు భారత యువ ఆవిష్కర్తలే. ఈ స్టార్టప్లు వినూత్న ఆలోచనలతో పనిచేస్తున్నాయి. 10 ఏళ్ల క్రితం ఊహించలేని రంగాల్లోనూ భారత స్టార్టప్లు ముందంజలో ఉన్నాయి. భారతీయ స్టార్టప్లు ఏఐ, అంతరిక్షం, అణుశక్తి, సెమీకండక్టర్లు, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ వంటి విభిన్న రంగాలలో పనిచేస్తున్నాయి. ఏ రంగం చెప్పినా అక్కడ ఒక భారతీయ స్టార్టప్ పనిచేస్తూనే ఉంటుంది' అని ప్రధాని మోదీ చెప్పారు. జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు.ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ గురించి మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రస్తావించారు. వచ్చే నెలలో ఈ సమ్మిట్ జరగనుందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు, ముఖ్యంగా సాంకేతిక రంగానికి చెందినవారు వస్తారని చెప్పారు. ఈ శిఖరాగ్ర సమావేశం ఏఐ ప్రపంచంలో భారత్ సాధించిన పురోగతి, విజయాలను కూడా హైలైట్ చేస్తుందని అన్నారు.

ప్రపంచానికి ఆదర్శంగా మన కుటుంబ వ్యవస్థ : మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని ప్రధాని మోదీ తెలిపారు. మన కుటుంబ వ్యవస్థలను విదేశీయులు గౌరవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ను ఆదర్శంగా తీసుకొని యూఏఈ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ఆ దేశాధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ పేర్కొన్నట్లు ప్రధాని వెల్లడించారు. 2026 సంవత్సరాన్ని యూఏఈ 'కుటుంబ సంవత్సరం'గా నిర్వహిస్తున్నట్లు తనకు చెప్పారని తెలిపారు

అనంతపురం గురించి ప్రస్తావన : ఆంధ్రప్రదేశ్లోని కరవు ప్రాంతమైన అనంతపురం గురించి ప్రధాని మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతపురం జిల్లాలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కోవడానికి అక్కడి ప్రజలు చేపడుతున్న చర్యలను ప్రధాని ప్రశంసించారు. అక్కడ వర్షపాతం సరిగా లేకపోవడం వల్ల స్థానికులు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటారని గుర్తుచేశారు. ఆ సమస్యను పరిష్కరించడానికి అక్కడి ప్రజలు స్వయంగా జలాశయాలను పునరుద్ధరించడానికి ముందుకొచ్చారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మద్దతుతో ఇప్పటి వరకు 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించారని 7 వేలకు పైగా చెట్లు నాటారని కొనియాడారు.ఉత్తర్ ప్రదేశ్లోని అజంగఢ్ గురించి మోదీ మాట్లాడుతూ.. స్థానికులు తమసా నదిని పునరుద్ధరించి, బురద, చెత్తను తొలగించారు. నది ఒడ్డున చెట్లను నాటడం గురించి ప్రధాని మోదీ మన్ కీ బాత్ లో ప్రస్తావించారు. ఈ రెండు సంఘటనలు స్థానిక పర్యావరణ వ్యవస్థను పునరుద్ధరణకు ప్రజల భాగస్వామ్యాన్ని తెలియజేస్తుందన్నారు.

స్టార్టప్ ఇండియా గురించి : 2016 నాటి జ్ఞాపకాలను ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఆ ఏడాది జనవరిలో కేంద్రం ప్రభుత్వం ప్రారంభించిన 'స్టార్టప్ ఇండియా' గురించి ప్రధాని మన్ కీ బాత్ లో ప్రస్తావించారు. ఈ కార్యక్రమం అప్పట్లో చాలా మందికి పూర్తిగా అర్థం కాలేదన్నారు. కానీ నేడు భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా మారిందన్నారు. దీంతో ఇప్పుడు యువ వ్యవస్థాపకులు ఏఐ, అంతరిక్షం, అణుశక్తి, సెమీకండక్టర్లు, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ వంటి రంగాలలో పనిచేస్తున్నారన్నారు.

జీరో డిఫెక్ట్–జీరో ఎఫెక్ట్ : తమ కంఫర్ట్ జోన్ల నుంచి బయటకు వచ్చి వినూత్న ఆలోచనలు చేస్న?న్న యువ ఎంటర్ ప్రెన్యూర్ కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచం ఇప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిని చూస్తుందన్నారు. మాన్యుఫెక్చరింగ్, పరిశ్రమలలో యువత రాణిస్తున్నారన్నారు. గత ఏడాది గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో 'జీరో డిఫెక్ట్, జీరో ఎఫెక్ట్' కోసం తాను ఇచ్చిన పిలుపును మరోసారి గుర్తుచేశారు. దేశం 'విక్షిత్ భారత్' వైపు అడుగులు వేస్తుందన్నారు. భారతీయ ఉత్పత్తులు, వస్త్రాలు, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్ అత్యుత్తమ నాణ్యతకు చిహ్నంగా మారాలని మోదీ ఆకాంక్షించారు.

ఫిబ్రవరిలో ఏఐ సమ్మిట్ : ఫిబ్రవరి 15–20 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ గురించి కూడా మోదీ మాట్లాడారు. ఈ సమ్మిట్లో దేశాధినేతలు, ప్రపంచ సీఈవోలు, నిపుణులు ఏఐ సాంకేతికలో దేశం సాధించిన పురోగతిని చర్చించడానికి భారత్ వస్తున్నారన్నారు.



# ఓటర్ల దినోత్సవమే నాటకం

●ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న ఈసీ' ●ఎన్నికల కమిషన్‌పై మమతా ఫైర్
● ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం చేస్తున్నారన్న వ్యాఖ్యలు

కోల్కతా : జాతీయ ఓటర్ల దినోత్సవం వేళ ఎన్నికల కమిషన్ తీరుపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే ధ్వంసం చేస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె ఆరోపించారు. ఈ వ్యవహారమంతా బీజేపీ ప్రయోజనాల కోసమే జరుగుతోందని మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ధైర్యం చేస్తోందా?: మమత జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను 'దారుణమైన నాటకంగా అభివర్ణించిన ఆమె, ఈ సందర్భంలోనే ఎక్స్ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. "బీజేపీ అనే తమ మాస్టర్ తరపున ప్రతిపక్షాలను నలిపేస్తూ, భారత ప్రజాస్వామ్యానికి పునాదులే కూల్చేస్తున్న ఎన్నికల కమిషన్, ఇంకా ఓటర్ల దినోత్సవం జరుపుకోవడానికి ధైర్యం చేస్తోందా?" అంటూ ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ ప్రస్తుతం హిస్ మాస్టర్స్ వాయిస్లా వ్యవహరిస్తోందని, ప్రజల ఓటు హక్కులను లాక్కునే పనిలో బిజీగా ఉందని మమతా ఆరోపించారు. "ప్రజల ఓటు హక్కులను హరిస్తూనే, ఓటర్ల దినోత్సవం అంటూ వేడుకలు జరపడం నిజంగా బాధాకరం. ఈ సంస్థ ప్రవర్తన నాకు తీవ్రంగా కలిచివేస్తోంది" అని ఆమె పేర్కొన్నారు.

ప్రజలను వేధిస్తున్నారు!

ప్రత్యేకంగా బంగాల్లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల జాబితాల సవరణను అత్యంత తొందరపాటు చర్యగా చేపడుతున్నారని, దీని వెనుక రాజకీయ ఉద్దేశాలున్నాయని మమతా ఆరోపించారు. ప్రజల పేర్లు తొలగించడం, అనవసరమైన సాంకేతిక కారణాలు చూపిస్తూ ఓటు హక్కును నిరాకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. "లోపాల పేరుతో కొత్త కొత్త కారణాలు వెతుక్కుంటూ ప్రజలను వేధిస్తున్నారు. వారి ఎన్నికల హక్కులను హరించడమే లక్ష్యంగా ఈ చర్యలు సాగుతున్నాయి" అని ఆమె ఎక్స్లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అత్యంత పవిత్రమైన ఓటు హక్కును కాపాడాల్సిన సంస్థే, అదే హక్కును కాలరాస్తోందని ఆమె విమర్శించారు.ఇటీవల కాలంలో ఎన్నికల కమిషన్ నిర్ణయాలపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా బెంగాల్లో ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియపై అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ దుమారం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మమతా చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన అవసరం ఉందని, కానీ ప్రస్తుతం అది కేంద్రంలోని అధికార పార్టీ ప్రభావానికి లోనైందన్న ఆరోపణలను మమతా మరింత బలంగా వినిపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసేలా కమిషన్ వ్యవహరిస్తోందని ఆమె అభిప్రాయపడ్డారు.

ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్!

జాతీయ ఓటర్ల దినోత్సవం అనేది ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచేందుకు, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడానికి నిర్వహించే కార్యక్రమమని గుర్తు చేశారు. అలాంటి రోజునే ఓటు హక్కులను కాలరాస్తున్న సంస్థగా ఎన్నికల కమిషన్ మారిందని ఆమె వ్యాఖ్యానించారు. మమతా వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. అయితే ఈ వ్యవహారం రాజకీయంగా మరింత వేడెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్, అలాగే ప్రతిపక్షాల మధ్య ఈ అంశంపై వాదనలు కొనసాగనున్నట్లు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒకవైపు దేశవ్యాప్తంగా ఎన్నికల ఏర్పాట్లపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, ఎన్నికల కమిషన్ నిష్పాక్షికతపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మమతా చేసిన ఆరోపణలు రాబోయే ఎన్నికల ముందు రాజకీయ వాతావరణాన్ని మరింత ఉద్రిక్తం చేసే అవకాశం ఉందని అంటున్నారు.

## రాజ్యాంగమే జాతీయ స్ఫూర్తి

# దేశ ఐక్యతకు పునాది

● అది దేశ విధిరాతను మార్చిన మహత్తర ఘట్టం స్వాతంత్ర్య పోరాటం ● న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువు ● మేడ్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మిషన్, డిజిటల్ చెల్లింపుల దిశగా భారతావని ● 77వ రిపబ్లిక్‌డే సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



న్యూఢిల్లీ : రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. దేశ ప్రజలమైన మనం స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు. సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు.

మన సైనిక దళాల సన్నద్ధత పట్ల విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రయాణం, రాజ్యాంగ విలువలు, పౌరుల బాధ్యతలను గుర్తుచేస్తూ, సంపన్నమైన, స్వావలంబన కలిగిన భవిష్యత్ భారతాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వం మన బలం అని, సమ్మిళిత వృద్ధి ద్వారానే దేశం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. మన స్వాతంత్ర్య పోరాటం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కాదని, అది దేశ విధిరాతను మార్చిన మహత్తర ఘట్టమని అభివర్ణించారు. రేపటి వేడుకలను స్వదేశంలోనూ, విదేశాల్లోనూ ఉన్న భారతీయులంతా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి భారత్ తన భవిష్యత్తును స్వయంగా లిఖించుకోవడం ప్రారంభించిందని రాష్ట్రపతి గుర్తుచేశారు. రాజ్యాంగం అమలులోకి రావడంతోనే భారత్ నిజమైన ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది అని, ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువులాంటివని చెప్పారు. రాజ్యాంగ నిర్మాతలు అందించిన ఈ విలువల వల్లే జాతీయతా భావం, దేశ సమగ్రత బలంగా వేళ్లూనుకున్నాయని ఆమె వివరించారు.

మేడ్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ మిషన్, డిజిటల్ చెల్లింపులు, వ్యాక్సిన్ల ఉత్పత్తి, స్టార్టప్??లకు మద్దతు, యూపీఐ విప్లవం, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ వంటి అంశాలనూ రిపబ్లిక్ డే పరేడ్?లో హైలైట్ కానున్నాయి. ఈ సందర్భంగా 2,500 మందికిపైగా కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలివ్వనున్నారు. మొత్తం 30 శకటాలు పరేడ్?లో పాల్గొనగా, అందులో 17 శకటాలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవి. మిగతా 13 శకటాలు కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందినవి. ఈసారి భారత గణతంత్ర దినోత్సవానికి యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు.

దేశభక్తి గీతం 'వందేమాతరం' ప్రాముఖ్యతను రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది మన దేశానికి ఒక లయబద్ధమైన జాతీయ ప్రార్థన అని అభివర్ణించారు. ప్రముఖ తమిళ కవి సుబ్రమణ్య భారతి రాసిన "వందేమాతరం ఎన్బోమ్" గీతం ప్రజల్లో దేశభక్తిని ఎలా రగిలించిందో గుర్తుచేశారు. బంకించంద్ర ఛటర్జీ రాసిన మూల గీతం, అరవిందుల ఆంగ్ల అనువాదం, సుబ్రమణ్య భారతి తమిళ రచనలు ప్రజలను ఏకం చేయడంలో కీలక పాత్ర పోషించాయని కొనియాడారు. భాషలు వేరైనా భావం ఒక్కటేనని, అది మన జాతీయ సమైక్యతకు నిదర్శనమని అన్నారు.

# విరబూసిన పద్మాలు

● పద్మ పురస్కారాలు ప్రకటించిన కేంద్రం ● ధర్మేంద్ర కు పద్మవిభూషణ్, మమ్ముట్టికి పద్మభూషణ్
● మురళీమోహన్, రాజేంద్ర ప్రసాద్‌లకు పద్మశ్రీ పురస్కారం



న్యూఢిల్లీ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో అసమాన సేవలు అందించిన వారికి తాజాగా పద్మ పురస్కారాలు ప్రకటించింది. ఐదుగురికి పద్మవిభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు ప్రకటించింది. బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర, కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్కు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించింది. కేరళకే చెందిన కె.టి.థామ్స్, సాహితీవేత్త పి.నారాయణన్కు కూడా పద్మవిభూషణ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కళల విభాగంలో ఉత్తరప్రదేశ్కు ఎన్.రాజాంకు పద్మవిభూషణ్ ప్రకటించింది.కేంద్ర ప్రభుత్వం ప్రముఖ గాయని ఆల్కా యాజ్ఞిక్, మాజీ గవర్నర్ భగత్సింగ్ కోశ్యారికి పద్మభూషణ్ ప్రకటించింది. వైద్యరంగంలో తమిళనాడుకు చెందిన కల్లిపల్లి రామస్వామి పళనిస్వామి, ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడికి పద్మభూషణ్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కళల విభాగంలో మళయాళం దిగ్గజ నటుడు మమ్ముట్టికి పద్మభూషణ్ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. కళల రంగంలో మహారాష్ట్రకు చెందిన పీయూష్ పాండేకు మరణానంతరం పద్మభూషణ్ ప్రకటించింది. సామాజిక సేవారంగంలో తమిళనాడుకు చెందిన ఎస్కేఎం మయిలనందన్, కళల రంగంలో కర్ణాటకకు చెందన శకవర్ధనీ గణేష్కు మూడో అత్యున్నత పురస్కారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూసోరేన్కు మరణానంతరం పద్మభూషణ్ ప్రకటించిన కేంద్రం, ప్రజావ్యవహారాల విభాగంలో వి.కె.మల్హోత్రాకూ ఇవ్వనున్నట్లు తెలిపింది. వాణిజ్య రంగంలో ఉదయ్ కోటక్, ప్రజా వ్యవహారాల రంగంలో కేరళకు చెందిన వల్లాపల్లి నటేషన్, క్రీడారంగంలో విజయ్ అమృతరాజ్ పద్మభూషణ్ పురస్కారాలకు ఎంపికయ్యారు.

అన్సంగ్ హీరోస్కు కూడా!

మొత్తం 113 పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన కేంద్రం, వారిలో 45 మంది అన్సంగ్ హీరోలను ఎంపిక చేసింది. సినీ రంగానికి సంబంధించి ప్రముఖ నటులు మురళీమోహన్ (తెలుగు), రాజేంద్ర ప్రసాద్ (తెలుగు), ఆర్. మాధవన్(తమిళ్)కు పద్మశ్రీలను ప్రకటించింది. క్రీడారంగంలో రోహిత్ శర్మ, హర్మన్ప్రీత్ కౌర్, హాకీ క్రీడాకారిణి సవిత పూనియాకు పద్మశ్రీలు అందిస్తామని తెలిపింది. ఇక తెలంగాణకు చెందిన డాక్టర్ కుమారస్వామి తంగరాజ్, రామారెడ్డి మామిడి పద్మశ్రీ పురస్కారానికి ఎంపికయ్యారు. కుమారస్వామి తంగరాజ్ ప్రముఖ (సీసీఎంబీ) శాస్త్రవేత్త. మానవ పరిణామ క్రమం, జన్యుసంబంధ వ్యాధులపై ఆయన పలు పరిశోధనలు చేసి, అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. మరోవైపు పశుసంవర్ధక, పాడి పరిశ్రమకు చేసిన కృషికిగానూ రామారెడ్డికి పద్మశ్రీ పురస్కారం వరించింది.

పద్మవిభూషణ్ ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్,అచ్యుతానందన్(కేరళ)కు మరణానంతరం పద్మవిభూషణ్ ,కె.టి.థామ్స్(కేరళ)కు పద్మవిభూషణ్ ,సాహితీవేత్త పి.నారాయణన్(కేరళ)కు పద్మవిభూషణ్
కళల విభాగంలో ఎన్.రాజాం(ఉత్తరప్రదేశ్)కు పద్మవిభూషణ్ ,పద్మభూషణ్,
నోరీ దత్తాత్రేయుడు (వైద్యం)– అమెరికా
మమ్ముట్టి (కళలు)– కేరళ
అల్కా యాజ్ఞిక్ (కళలు)– మహారాష్ట్ర
కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)– తమిళనాడు
పీయూష్ పాండే (మరణాంతరం) (కళలు)– మహారాష్ట్ర
ఎస్కేఎం మెయిలానందన్ (సామాజిక సేవ)– తమిళనాడు
శతావధాని ఆర్ గణేశ్ (కళలు)– కర్ణాటక
శిబూ సోరెన్ (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)– ఝార్ఖండ్
ఉదయ్ కొటక్ (వాణిజ్యం–పరిశ్రమలు)– మహారాష్ట్ర
వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)– ఢిల్లీ



వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)– కేరళ
విజయ్ అమృత్రాజ్ (క్రీడలు)– అమెరికా
భగత్సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)– ఉత్తరాఖండ్
తెలుగు 'పద్మశ్రీ'లు
సినీనటుడు మురళీమోహన్కు పద్మశ్రీ
సినీనటుడు రాజేంద్ర ప్రసాద్కు పద్మశ్రీ
ఏపీకి చెందిన గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్కు పద్మశ్రీ
ఏపీకి చెందిన వేంపటి కుటుంబశాస్త్రి(సాహిత్యం)కి పద్మశ్రీ
తెలంగాణకు చెందిన గూడూరు వెంకట్రావు(వైద్యం)కు పద్మశ్రీ
తెలంగాణకు చెందిన కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్(సైన్స్)కు పద్మశ్రీ
తెలంగాణకు చెందిన గడ్డమనుగు చంద్రమౌళి(సైన్స్ విభాగం)కి పద్మశ్రీ
తెలంగాణకు చెందిన దీపికారెడ్డి(నృత్యకారిణి)కి పద్మశ్రీ
తెలంగాణకు చెందిన పాలకొండ విజయ్ఆనంద్రెడ్డి(వైద్యం)కు పద్మశ్రీ
అంకె గౌడ (సాహిత్యం – కర్ణాటక)
తంగరాజ్ (హైదరాబాద్ సీసీఎంబీ శాస్త్రవేత్త)
ఎస్జీ సుశీలమ్మ,సంగ్యుగామ్,షఫీ సాదిక్,శ్రీరంగ్ దేవబాలద్,శ్యామ్ సుందర్, సింహాచల్ పాత్రో,సురేశ్ హనఘవాడి,తాగరామ్ భీల్,తేచి గుబిన్,తిరువయ్యార్ భక్తవత్సలం,విశ్వ బంధు,యమున్ జాత్ర సింగ్,అర్మిడ ఫెర్నాండెజ్ (మహారాష్ట్ర) భగవాన్దాస్ రాయికర్ (మధ్యప్రదేశ్),భిక్ల్యా లదక్య దిండా,బ్రిజ్లాల్ భట్ (జమ్ముకశ్మీర్) బుద్రి తాటి,చరణ్ హెంబ్రామ్,చిరంజి లాల్యాదవ్,ధార్మిక్లాల్ చునిలాల్ పాండ్య గఫ్రుద్దీన్ మెవాటి జోగి,హాలీ వార్,ఇంద్రజిత్ సింగ్ సింధు,కె.పజనీవెల్,కైలాశ్ చంద్ర పంత్,ఖేమ్ రాజ్ సుంద్రియాల్,కొల్లాక్కయిల్ దేవకి అమ్మ జీ,మహేంద్ర కుమార్ మిశ్రా,మిర్ హాజీభాయ్ కసమ్భాయ్,మోహన్ నగర్,నరేష్ చంద్ర దేవ్ వర్మ నీలేష్ వినోద్చంద్ర మండేవాలా,నూరుద్దీన్ అహ్మద్,ఒత్తువర్ తిరుత్తణి స్వామి నాథన్ పద్మ గుర్మీత్,పోహిలా లక్తెపి,పుణ్యమూర్తి నటేషణ్,ఆర్.కృష్ణన్,రఘుపత్ సింగ్ రఘువీర్ తుకారామ్ ఖేద్కర్,రాజస్తపతి కలిప్ప గౌండర్,రామకృష్ణారెడ్డి మామిడి రామచంద్ర గాడ్బోలే – సునీత గాడ్బోలే,క్రీడా 'పద్మాలు',క్రికెటర్ రోహిత్శర్మకు పద్మశ్రీ హాకీ క్రీడాకారిణి సవిత పూనియాకు పద్మశ్రీ,క్రికెటర్ హర్మన్ప్రీత్ కౌర్కు పద్మశ్రీ

## భారతీయులకు హెచ్‌-1బీ వీసా కష్టాలు

### 2027 వరకు ఇంటర్వ్యూ స్లాట్లు లేనట్టే!




వాషింగ్టన్ : అమెరికాలో స్థిరపడాలనే సాఫ్ట్వేర్ నిపుణుల కలలకు 'వీసా స్టాంపింగ్' గండం చుట్టుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్లోని అమెరికా కాన్సులేట్లలో హెచ్–1బీ వీసా ఇంటర్వ్యూల వెయిటింగ్ పీరియడ్ ఇప్పుడు ఏకంగా 2027 వరకు పెరిగిపోయింది. ఈ పరిణామం వేలాది మంది భారతీయ ఐటీ నిపుణుల జీవితాలను అతలాకుతలం చేస్తోంది. మొదట 2025 డిసెంబరులో మొదలైన ఈ హెచ్–1బీ వీసా ఇంటర్వ్యూ జాప్యం, క్రమంగా 2026 మార్చికి, ఆపై అక్టోబర్కు, ఇప్పుడు ఏకంగా 2027 వరకు చేరుకుంది.

నిపుణులు ఏమంటున్నారు?

పరిస్థితి ఇప్పట్లో చక్కబడే సూచనలు కనిపించడం లేదని వలస వ్యవహారాల నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న హెచ్–1బీ ఉద్యోగులు వీసా స్టాంపింగ్ కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్కు రావద్దని వారు సూచిస్తున్నారు. "అమెరికా అధికారులు వీసాలు ఇవ్వడానికి ఎటువంటి తొందర పడటం లేదు. వీసాలను తిరస్కరించడానికే ప్రయత్నిస్తున్నారు. బైడెన్ కాలం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. ఈ ప్రభుత్వం మీకు వీసా ఇవ్వడానికి సుముఖంగా లేదు," అని హ్యూస్టన్కు చెందిన ఇమ్మిగ్రేషన్ సంస్థ పార్టనర్ ఎమిలీ న్యూమాన్ కుండబద్దలు కొట్టారు. గడిచిన 50 రోజుల్లో భారత్లో ఒక్క కొత్త ఇంటర్వ్యూ స్లాట్ కూడా ఓపెన్ కాలేదని ఆమె పేర్కొన్నారు.

హెచ్–1బీ వీసా అసలు ఎందుకీ జాప్యం?

ఈ భారీ వెయిటింగ్ లిస్టు ప్రధానంగా రెండు కారణాలు కనిపిస్తున్నాయి: సోషల్ మీడియా స్క్రీనింగ్: 2025 డిసెంబరు 15 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధన ప్రకారం.. ఉపాధి ఆధారిత వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. దీనివల్ల ప్రతి దరఖాస్తును పరిశీలించడానికి కాన్సులేట్ అధికారులకు ఎక్కువ సమయం పడుతోంది. ఫలితంగా రోజుకు జరిగే హెచ్–1బీ ఇంటర్వ్యూల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.

థర్డ్ కంట్రీ ఆప్షన్ రద్దు: గతంలో భారతీయులు వీసా స్టాంపింగ్ కోసం ఇతర దేశాలకు వెళ్లే వెసులుబాటు ఉండేది. కానీ అమెరికా స్టేట్ డిపార్ట్మెంట్ ఆ అవకాశాన్ని రద్దు చేయడంతో, అందరూ భారత కాన్సులేట్లపైనే ఆధారపడాల్సి వస్తోంది. దీనితో ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, కోల్కతా కాన్సులేట్లపై తీవ్ర పని ఒత్తిడి పడుతోంది.

కుటుంబాలకు దూరం.. ఉద్యోగాల గండం!

సోషల్ మీడియా ప్లాట్ఫామ్ 'రెడ్డిట్' ఇప్పుడు బాధితుల ఆవేదనకు వేదికైంది. ఒక యూజర్ తన గోడు వెళ్లబోసుకుంటూ.. "చెన్నైలో ఫిబ్రవరి 18, 2026న ఉన్న నా అపాయింట్మెంట్ను మే 24, 2027కి మార్చారు. నా ప్రయాణం రద్దయ్యింది, ఉద్యోగం ఊడుతుందేమోనని భయంగా కూడా ఉంది," అని పోస్ట్ చేశారు. అమెరికాలో భార్యాపిల్లలు వారు ఇప్పుడు ఇక్కడే చిక్కుకుపోయారు.

# భారత సత్తా చాటేలా

న్యూఢిల్లీ : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నేపథ్యంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించింది. మరి ముఖ్యంగా ఢిల్లీలోని ఇండియా గేట్, రెడ్ ఫోర్ట్, చాందిని చౌక్, జామా మసీద్, ఎయిర్ పోర్ట్ రైల్వేస్టేషన్ల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేసింది. ఢిల్లీలో పదివేల మంది భద్రత సిబ్బంది పహార కాస్తున్నారు.వీరితో పాటు పారా మిలటరీ బలగాలు, ఢిల్లీ పోలీసులు, 1000 సీసీ కెమెరాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు భద్రతలో భాగంగా ఉన్నాయి. ఎక్కడి కక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత జరుగుతున్న తొలి గణతంత్ర దినోత్సవం వేడుకలు కావడంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత ప్రభుత్వం ఈ వేడుకలను నిర్వహిస్తోంది.ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత మధ్య వేడుకలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. జమ్మూ కాశ్మీర్ అడవుల్లో ఉన్న ఉగ్రవాదులను, చొరబాటు దారులను మట్టు పెట్టేందుకు సరిహద్దుల్లో 24 గంటలు పహారాకాస్తున్నారు.కెమెరాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు భద్రతలో భాగంగా ఉన్నాయి. ఎక్కడి కక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత జరుగుతున్న తొలి గణతంత్ర దినోత్సవం వేడుకలు కావడంతో



అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత ప్రభుత్వం ఈ వేడుకలను నిర్వహిస్తోంది. రెడ్ఫోర్ట్ వద్ద జరిగిన కారు పేలుడు ఘటన లాంటివి పునరావృతం కాకుండా ఉండే విధంగా భారత ప్రభుత్వం భద్రత ను పర్యవేక్షిస్తుంది.




## సీఎం సంస్కరణలతోనే డిస్కంలకు దేశస్థాయిలో మెరుగైన రేటింగ్‌లు

### విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



అమరావతి: వైసీపీ హయాంలో నిర్వీర్యమైన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు కూటమి ప్రభుత్వం పునర్జీవనం పోసిందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన సమగ్ర విద్యుత్ సంస్కరణల ఫలితంగానే రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) దేశ స్థాయిలో మెరుగైన రేటింగ్?లు సాధించాయని మంత్రి తెలిపారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ విడుదల చేసిన తాజా వార్షిక నివేదికలో రాష్ట్ర డిస్కంల పనితీరుకు ఉన్నత రేటింగ్?లు లభించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం విద్యుత్ రంగాన్ని నాశనం చేసిందని, అప్పుల ఊబిలో ముంచి డిస్కంలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి గుర్తు చేశారు. సాంకేతిక, వాణిజ్య నష్టాలను గణనీయంగా తగ్గించడం, విద్యుత్ బిల్లుల వసూలు సామర్థ్యాన్ని పెంచడం, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీలను జాప్యం లేకుండా విడుదల చేయడం వంటి చర్యలతో డిస్కంల పనితీరు మెరుగుపడిందని తెలిపారు. ఇవే దేశ స్థాయిలో రేటింగ్?లు పెరగడానికి కారణమని స్పష్టం చేశారు. ఈ విజయానికి కారణమైన విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఇంజినీర్లు, ఫీల్డ్ సిబ్బందిని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఉద్యోగి అంకితభావంతో, రెట్టింపు ఉత్సాహంతో పని చేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు. భవిష్యత్తులో డిస్కంల రేటింగ్?లు మరింత మెరుగయ్యేలా అదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాకుండా రాబోయే మూడేళ్లలో విద్యుత్ ఛార్జీలను యూనిట్?పై రూ.1.19 మేర తగ్గించే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టంగా కృషి చేస్తోందని వెల్లడించారు. విద్యుత్ రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా ప్రజలపై భారం తగ్గించే విధానాలనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

## ఏపీలో ఆ భూములకు మార్కెట్ ధరలు పెంపు..

### ఫిబ్రవరి 1 నుంచి అమలు

- ఏపీలో పట్టణ ప్రాంత భూముల విలువలు పెంపు
- ఫిబ్రవరి 1 నుంచి 10 శాతం పెరగనున్న మార్కెట్ విలువ
- ప్రభుత్వ ఆదాయం పెంచడమే లక్ష్యంగా నిర్ణయం
- జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కొత్త విలువల సవరణ
- రూ.11,221 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలోని పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను పెంచుతూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భూముల విలువలను 10 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ధరలు రాబోయే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంతో పాటు అధికారిక విలువకు, వాస్తవ మార్కెట్ విలువకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది ఫిబ్రవరిలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలను 5 నుంచి 10 శాతం వరకు సవరించారు. అయితే, ఈసారి పెంపును కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయడం గమనార్హం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొన్నిచోట్ల అశాస్త్రీయంగా ధరలు పెంచారనే విమర్శల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని ప్రాంతాల్లో ధరలను తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేసింది. తాజాగా మళ్లీ పట్టణ ప్రాంతాల్లో ధరలను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా కమిటీలు ఈ విలువల సవరణను ఖరారు చేస్తాయి. ఆయా ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రోడ్ల కనెక్టివిటీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ పెంపు ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సవరించిన ధరల వివరాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, రిజిస్ట్రేషన్ శాఖ వెబ్?సైట్?లో అందుబాటులో ఉంచుతారు. 2024--25 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి రూ.8,843 కోట్ల ఆదాయం రాగా, 2025--26 సంవత్సరానికి గాను రూ.11,221 కోట్లను లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇప్పటికే ఈ లక్ష్యంలో జనవరి 9 నాటికి రూ.8,391 కోట్లు వసూలు కావడం విశేషం. తాజా పెంపుతో ప్రభుత్వ ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.

## కుల గణనతోనే సామాజిక న్యాయం సాధ్యం

- కుల గణన నిర్వహణ కోసం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కుల గణన తోనే సామాజిక న్యాయం సాధ్యమని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్. మారేష్ స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం ఆధ్వర్యంలో కుల గణనతోనే సామాజిక న్యాయం సాధ్యం అనే అంశంపై మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. తిరుపతి జిల్లా అధ్యక్షులు ఎం రాజశేఖర్ మీడియా సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ హాజరై మాట్లాడుతూ భారతదేశ అతిపెద్ద ఆర్థిక అభివృద్ధిగా అవతరించినప్పటికీ నేటికీ మానవాభివృద్ధి సూచీలో 135 ర్యాంకులోనే మిగిలిపోయినదని ఈ కుల గణన ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలను లెక్కించి రాబోయే కాలంలో తమ విధాన నిర్ణయాలు, ప్రణాళికలు రచించి మానవాభివృద్ధి సూచీలో ముఖ్యంగా విద్య ఆరోగ్యాలలో మన స్థానాన్ని మెరుగుపరచుకోవచ్చు దాదాపు 90 సంవత్సరాల తర్వాత జరుగుతున్నటువంటి కులగణన వెనుకబడిన కులాలకు సామాజిక న్యాయాన్ని అందించడంలో ఒక నూతన అధ్యయనాన్ని సృష్టించబడుతుందటంలో ఎటువంటి సందేహం లేదు జాతీయస్థాయిలో కుల గణన నిర్ణయం తీసుకున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం కూడా కులగననకు గెజిట్ విడుదల చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో ఉన్నది ప్రస్తుతం కూడా అక్కడే కొనసాగుతుంది దానిని వెంటనే ఆంధ్రప్రదేశ్కు తరలించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అనేక కుల సంఘాలు తమకు ఉన్నటువంటి అనుమానాలను సందేహాలను నివృత్తి చేసుకోవాలంటే సెన్సెస్ ఆఫీసుకు వెళ్లాలి కాబట్టి హైదరాబాదులో ఉన్న ఆఫీసును ఆంధ్రప్రదేశ్ కు తరలించాలని కోరుతున్నాం కుల గణనకు ముందు అఖిలపక్ష పార్టీలతో సమావేశం నిర్వహించాలి. రాష్ట్రంలో ఉన్న అన్ని కుల సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారి సలహాలు సూచనలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం రాష్ట్రంలో ఏర్పాటైన వివిధ కుల కార్పొరేషన్లకు వారి వారి జనాభా ఆధారంగా బడ్జెట్ కేటాయించాలంటే కులగనను తప్పనిసరిగా జరగాలి రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో బీసీలకు 20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం కులగనన జరిగి జనాభా లెక్కలు బయటకు వచ్చినప్పుడు మాత్రమే పారదర్శకంగా బడ్జెట్ కేటాయింపులు జరుగుతాయని తెలియజేస్తున్నాం రాబోయే రోజుల్లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన లో బీసీలకు న్యాయం జరగాలంటే కులగనున తప్పనిసరిగా జరగాలని డిమాండ్ చేస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగన తేదీలను ప్రకటించాలని కోరుతున్నాం అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే తప్పనిసరిగా కులగలను జరగాలని అందుకు సంబంధించి డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం కులగనన జరిగిన తర్వాత మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం రాబోయే రోజుల్లో విశాఖ, విజయవాడ, తిరుపతి,అనంతపురం. వేదికలుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారి ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల సమావేశాలు నిర్వహించబోతున్నామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎం రాజశేఖర్, తిరుపతి జిల్లా అధ్యక్షులు,సి సురేష్ యాదవ్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు, ఆనంద్, బీసీ నాయకులు,హేమన్త్,బి దినేష్అ,న్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి,సన్నీ అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ ,నాగూర్ పవన్ కుమార్ , యోగేష్ తదితరులు పాల్గొన్నార

## సింగిల్ నోడల్ ద్వారా రూ.5,929 కోట్ల నిధులివ్వండి

- పోలవరం మూడో విడత అడ్వాన్సుపై కేంద్రానికి లేఖ
- స్పర్శ్ తరహాలోకి మార్చి ఇస్తామన్న కేంద్రం



అమరావతి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం కేటాయించిన నిధుల్లో మూడో విడత అడ్వాన్సుగా సుమారు రూ.5,929 కోట్లు విడుదల చేయాలని ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ అధికారులు కేంద్రాన్ని కోరారు. ఈ అంశం ఆర్థిక శాఖ, కేంద్ర జలశక్తిల పరిశీలనలో ఉంది. ప్రస్తుత బడ్జెట్లో ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల్లో కేంద్రం ఇప్పటికే రెండు విడతలుగా దీనికి అడ్వాన్సు నిధులిచ్చింది. వీటిలో రాష్ట్రం 80 శాతానికి పైగా ఖర్చు చేసింది.బడ్జెట్లో కేటాయించిన నిధులు మూడో విడత ఇవ్వాలంటు కూడా లేఖ రాసింది. ఈ నిధులిచ్చే విధానాన్ని మార్చాలని కేంద్ర అధికారులు మొదట భావించారు. ప్రస్తుతం ఆ విధానం మారిస్తే ఇబ్బందులు ఎదురవుతాయని, ఇప్పటి వరకు ఇస్తున్న సింగిల్ నోడల్ ఖాతా విధానాన్నే కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ అధికారులు దీనిపై తాజాగా లేఖ రాశారు. దీంతో మూడో విడత అడ్వాన్సు నిధులు కూడా కేంద్రం నుంచి రానున్నాయి.సింగిల్ నోడల్ కాకుంటే ఇబ్బంది : రెండు విధానాల్లో (స్పర్శ్ విధానం, సింగిల్ నోడల్ ఏజెన్సీ) కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఆర్థికశాఖ, నిధులు విడుదల చేస్తోంది. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టుకు సింగిల్ నోడల్ ఖాతా విధానంలోనే నిధులిచ్చింది. ఇప్పుడు మాత్రం దీన్ని మార్చి స్పర్శ్ నమూనాలో విడుదల చేస్తామని పేర్కొంది. ఇందుకు పోలవరం, రాష్ట్ర ఆర్థిక శాఖకు సంబంధించిన అధికారులు సమ్మతించలేదు. ఈ సంవత్సరం జూన్ వరకు పోలవరంలో పనులు ముమ్మరంగా సాగనున్నాయని, నిధులు అత్యవసరమని కేంద్రానికి జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ శనివారం(24-01-26)వ తేదీన లేఖ రాశారు. ఇప్పుడు స్పర్శ్ విధానానికి మారిస్తే ఆ విధివిధానాలన్నీ పూర్తి చేసేందుకు మరింత సమయం పడుతుందని, అవసరమైనప్పుడు నిధుల లభ్యత లేకుండా పోతుందని ఆ లేఖలో పేర్కొన్నారు.ఏమిటీ

**సింగిల్ నోడల్ ఏజెన్సీ విధానం? :** ఈ విధానంలో కేంద్రం మొదట అవసరమైన నిధులు కేటాయించి, ఆ తర్వాత వాటిని రాష్ట్రానికి విడుదల చేస్తుంది. ఈ పథకం అమలు చేసే ఏజెన్సీ సింగిల్ నోడల్ ఖాతాను, జీరో బ్యాలెన్సు నిధులతో నిర్వహిస్తుంది. ఎప్పుడు బిల్లు చెల్లించాల్సి వస్తే అప్పుడు ఆ ఖాతాకు రాష్ట్ర ప్రభుత్వమే నిధులను విడుదల చేస్తుంది. బడ్జెట్ విడుదల ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత చేసిన పనికి బిల్లులను సమర్పిస్తారు. ఆ ప్రక్రియ అనంతరం అప్పుడు ఆ పథకం నిర్వహించే మేనేజర్ సంబంధిత డ్రాయింగ్ డిస్‌బర్స్‌మెంట్ అధికారులకు నిధులు విడుదల చేస్తారు.స్పర్శ్ విధానంలో ఇలా : తాజాగా స్పర్శ్ విధానంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు నిధులిస్తోంది. ఇందులో ఒకేసారి సంబంధిత పథకం అమలు చేసే ప్రభుత్వ శాఖకు కేంద్ర, రాష్ట్ర వాటా నిధులు కూడా చేరతాయి. ఆ ప్రభుత్వ శాఖే సంబంధిత డ్రాయింగ్ డిస్‌బర్స్‌మెంట్ అధికారులకు సంబంధిత నిధులు పంపిణీ చేస్తుంది.

**పోలవరం (ప్రాజెక్టుపై నిధుల ఖర్చు (అంకెలు రూ.కోట్లలో) :**

2025 డిసెంబర్ 31 వరకు చేసిన ఖర్చు మొత్తం: రూ. 26,236.18 కోట్లు
జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తర్వాత చేసింది: రూ. 21,505.47 కోట్లు
కేంద్రం ఇంత వరకు ఇచ్చిన మొత్తం నిధులు: రూ. 20,658.67 కోట్లు
రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటయ్యాక అడ్వాన్సుగా ఇచ్చిన నిధులు: రూ. 5,052.71 కోట్లు
ఈ నిధుల్లో ఖర్చు చేసినవి: రూ. 4,318.96 కోట్లు
కేంద్ర తాజా బడ్జెట్ కేటాయింపులు: రూ. 5,936 కోట్లు
తాజాగా కేంద్రాన్ని అడిగిన అడ్వాన్సు: రూ. 5,929 కోట్లు

గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చు వాహనదారులకు

## తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్ డైవర్షన్ సూచనలు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 26వ తేదీన తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపూడి గ్రామంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే వీవీఐపీలు, వీఐపీలు, ఇతర ప్రముఖులు, ప్రజల వాహనాల రాకపోకల కొరకు ఈ క్రింది ట్రాఫిక్ మార్గాలను కేటాయించడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు..

**రూట్ నెంబర్ -1**

1,2 పాసులు మరియు రైతులు లోటస్ - కరకట్ట మీదుగా - ఎమ్మెస్సార్ ఆశ్రమం - సీడ్ యాక్సెస్ రోడ్ - ఎమ్మెల్యే క్వార్టర్స్ ఎడమవైపు నుండి వేడుకల మైదానమునకు చేరుకోవాలి

**రూట్ నెంబర్ -2**

బి1, బి2 పాస్ హోల్డర్స్ మరియు రైతులు ఎమ్మెల్యే క్వార్టర్స్ ముందుకు వెళ్లి వెస్ట్ బైపాస్ రోడ్డు నుండి వేడుకల మైదానములోకి చేరుకోవాలి.గుంటూరు నుండి వచ్చు సాధారణ వాహనాలు మురుగన్ హోటల్ సెంటర్ నుండి వెస్ట్ బైపాస్ మీదుగా వెళ్లి 8 రోడ్డు అండర్ పాస్ - మందడం గ్రామం - వెలగపూడి గ్రామం - మోదుగు లింగాయపాలెం - 4 - పాతవెలగపూడి రోడ్డు జంక్షన్ నుండి 4 రోడ్ పార్కింగ్ ప్రదేశానికి వెళ్ళవలెను.విజయవాడ వైపు నుండి వచ్చు సాధారణ వాహనాలు విజయవాడ - ప్రకాశం బ్యారేజ్ - ఉండవల్లి - ఉండవల్లి గుహలు - పెనుమాక - కృష్ణయ్య పాలెం - మందడం - వెలగపూడి - 4 రోడ్డు జంక్షన్ - మోదు లింగాయపాలెం - 4 రోడ్ పార్కింగ్ వెళ్తారు.గొల్లపూడి నుండి వచ్చు సాధారణ వాహనాలు విజయవాడ - వెంకట పాలెం - 8 అండర్ పాస్ - మందడం - వెలగపూడి - 4 జంక్షన్ - మోదులింగాయ పాలెం - 4 రోడ్ పార్కింగ్ ప్రదేశానికి వెళ్తారు.

తుళ్లూరు నుండి వచ్చు సాధారణ వాహనాలు తుళ్లూరు - 6 వెస్ట్ పార్క్ రోడ్ - హైకోర్టు ఈ ఫోర్ జంక్షన్ నుండి 4 పార్కింగ్ ప్రదేశానికి వెళ్తారు.హైకోర్టు లాయర్స్ వాహనాలు ప్రకాశం బ్యారేజ్ - ఉండవల్లి - ఉండవల్లి కేవ్స్ - పెనుమాక - కృష్ణాయపాలెం - మందడం - వెలగపూడి - 4 రోడ్డు పార్కింగ్ ప్రదేశానికి వెళ్తారు.అందరూ పోలీస్ వారు సూచనలు గమనించి సహకరించగలరని కోరుచున్నాము.

## ముద్రగడతో మాజీ మంత్రి చినరాజప్ప భేటీ..!

- ఈ ఇద్దరి కలయికలో ఆంతర్యం ఏమిటి
- ఒకరు వైసీపీలో అగ్ర నేత, మరొకరు తెదేపాలో ముఖ్య నేత
- మర్యాదపూర్వకంగా కలిశారు అంటున్న ఇరువురు నేతల అనుచరులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కాపు సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు అగ్ర నేతలు భేటీ కావటం సంచలనంగా మారింది. ఇద్దరూ మాజీ మంత్రులే..
ఒకరు కాపు ఉద్యమ నేతగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం కీలక బాధ్యతలు నిర్వహిస్తుండగా.. మరొకరు మాజీ హోమ్ మంత్రి తెదేపా ఎమ్మెల్యే చినరాజప్ప కావడం విశేషం. ముద్రగడలు మర్యాదపూర్వకంగా కలిశారని చినరాజప్ప అనుచరులు చెబుతున్నారు. ఇటీవల అనారోగ్యంతో ఉన్న ముద్రగడను చిన రాజప్ప యోగ క్షేమాలు అడిగేందుకు కలుసుకున్నారని ముద్రగడ అనుయాయులు చెబుతున్నారు.ఈ ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారుగా ఉన్నా రెండు పార్టీలకు చెందిన నేతలుగా ఉన్నారు. ఏపీలో చూస్తే వైసీపీ టీడీపీల మధ్య అగ్గి రాజుకున్న పరిస్థితి ఉంది ముద్రగడ పద్మనాభం వైసీపీలో కీలక నేతగా ఉన్నారు. ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ మెంబర్ గా వ్యవహరిస్తున్నారు. నిమ్మకాయల చినరాజప్ప గత టీడీపీ హయాంలో హోం మంత్రిగా ఉన్నారు. 2019లో వైసీపీ వేవ్ ని సైతం తట్టుకుని గెలిచారు. 2024 ఎన్నికల్లో మళ్ళీ గెలిచినా ప్రస్తుతం ఆయన ఎమ్మెల్యేగానే ఉన్నారు. మంత్రి పదవులు ఏవీ దక్కలేదు. ఇదిలా ఉంటే ముద్రగడ ఆదివారం నేరుగా నిమ్మకాయల చినరాజప్ప ఇంటికి వెళ్ళి ఆయనతో భేటీ కావడం రాజకీయంగా సంచలనం అయింది.

**రెండు పార్టీల నేతలుగా :** ఈ ఇద్దరూ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారుగా ఉన్నా రెండు పార్టీలకు చెందిన నేతలుగా ఉన్నారు. ఏపీలో చూస్తే వైసీపీ టీడీపీల మధ్య అగ్గి రాజుకున్న పరిస్థితి ఉంది. దాంతో ఎవరితో ఎవరు కలవాలని అనుకున్నా ఇబ్బందిగా మారుతోంది. గతంలో మాదిరిగా ఇతర పార్టీల నేతల ఇళ్లకు వెళ్ళి మాట్లాడుకోవడం మంతనాలు చేయడాలూ పూర్తిగా తగ్గిపోయాయి. దాంతో దాంతో ముద్రగడ వంటి ఒక కీలక నేత నేరుగా టీడీపీ కీలక నేతను కలవడాన్ని అంతా తలో విధంగా చూస్తున్నారు అని అంటున్నారు.:

**ఇరువురు కలిసిన వెనుక కథ ఏమిటి..!**

అయితే ఈ భేటీ స్నేహపూర్వకమైనదిగానే చెబుతున్నారు గత ఏడాది ముద్రగడ తీవ్ర అస్వస్థతకు గురి అయి ఆసుపత్రి పాలు అయ్యారు. ఆ సమయంలో ఆయనను చూడడానికి ఆసుపత్రికి నిమ్మకాయల చినరాజప్ప వెళ్లారు, అయితే వైద్యుల సూచనల మేరకు ఆయనను చూడకుండానే వెనక్కి వచ్చేశారు. అయితే తనను చూడాలని వచ్చిన నిమ్మకాయల చినరాజప్పను ఆసుపత్రి నుంచి బయటకు వచ్చి ఆరోగ్యం కుదుటపడిన తరువాత ముద్రగడ తానే వెళ్ళి కలవాలని అనుకున్నారు. అయితే అది ఇన్నాళ్ళకు వీలు పడింది అని అంటున్నారు. దాంతో ఇది కేవలం ఒక సాధారణ భేటీగానే చూస్తున్నారు.

**+కూటమిని ఓడించేందుకు గత ఎన్నికల్లో ముద్రగడ ప్రయత్నం**

ఇదిలా ఉంటే 2024 ఎన్నికల ముందు వైసీపీలో చేరిన ముద్రగడ కూటమిని ఓడించందుకు తీవ్రంగా ప్రయత్నించారు. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ని ఎమ్మెల్యే కానీయను అని శపథం పట్టారు. అక్కడ వైసీపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న వంగా గీతకు ప్రచారం చేసారు. ఒకవేళ వైసీపీ ఓడిపోతే తన పేరుని పద్మనాభ రెడ్డిగా మార్చుకుంటాను అని కూడా చెప్పి మరీ ఆ విధంగానే చేశారు. మొత్తానికి కూటమికి గట్టి ప్రత్యర్థిగా ఉన్న ముద్రగడ టీడీపీ సీనియర్ నేత మాజీ హోం మంత్రిని కలవడం అంటే రాజకీయంగా విశేషం అనే చెబుతున్నారు.

**పార్టీ బలోపేతానికి :** ఇంకో వైపు చూస్తే గోదావరి జిల్లాలలో వైసీపీని బలోపేతం చేసే బాధ్యతలను ముద్రగడకు జగన్ అప్పగించారు. ఈ మధ్యనే తాడేపల్లికి వెళ్ళిన ముద్రగడ ఆయన కుమారుడు గిరితో జగన్ ఇదే విషయం మీద చర్చించారు అని ప్రచారం సాగింది. పైగా ముద్రగడ ఈ మధ్య ఆరోగ్య పరంగా కోలుకుని మళ్ళీ ప్రజా జీవితంలో యాక్టివ్ అవుతున్నారు. దాంతో పాటుగా కూటమి పాలనకు రెండేళ్ళ సమయం పూర్తి అవుతున్నందువల్ల ప్రజా వ్యతిరేకత నెమ్మదిగా వస్తోందనీ.
దాన్ని క్యాష్ చేసుకోవాలని జగన్ దిశా నిర్దేశం చేస్తున్నారు. ఆ పనిలో చురుకుగా ఉన్న ముద్రగడ మధ్యలో నిమ్మకాయలను కలవడం మీదనే చర్చ సాగుతోంది. మరి ఈ స్నేహపూర్వకమైన భేటీ అయితే రాజకీయంగా వైరల్ అవుతోంది. వాస్తవానికి ముద్రగడను చినరాజప్ప కలిసింది కేవలం యోగక్షేమాలు తెలుసుకోవడానికి అని రాజకీయ పరిశీలకులు కూడా విశ్లేషిస్తున్నారు.

## తిరుమలలో వైభవంగా రథసప్తమి వేడుకలు

### సూర్యప్రభ వాహనంపై శ్రీ మన్నారాయణుడి అభయం

తిరుపతిః సూర్య జయంతిని పురస్కరించుకుని ఆదివారంనాడు తిరుమలలో రథసప్తమి ఉత్సవాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించింది.ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమినాడు ఈ ఉత్సవాన్ని తిరుమలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఒకే రోజున శ్రీమలయప్ప స్వామివారు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై అనుగ్రహించడం విశేషం. ఈ కారణంగా ఈ ఉత్సవాన్ని అర్ధ బ్రహ్మోత్సవం, మినీ బ్రహ్మోత్సవం, ఒకరోజు బ్రహ్మోత్సవంగా పిలుస్తుంటారు.రథసప్తమి పర్వదినాన్ని తిరుమలలో క్రీ.శ 1564 నుండి జరుపుతున్నట్లుగా శాసనాధారాలు ఉన్నాయి. సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు వివిధ వాహనాలపై స్వామివారిని వేంచేపు చేస్తారు.

**సూర్యప్రభ వాహనం**

సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్య ప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నాడు. ఈ వాహనంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్య ప్రభ. సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యుని సూర్యనారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజఃపూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి.

**ఆకట్టుకున్న బాలమందిరం విద్యార్థుల 'ఆదిత్య హృదయం', 'సూర్యాష్టకం'**

రథసప్తమి పర్వదినం సందర్భంగా సూర్యప్రభ వాహనసేవలో టీటీడీ శ్రీవేంకటేశ్వర బాలమందిరానికి చెందిన విద్యార్థులు ఆలపించిన ఆదిత్యహృదయం, సూర్యాష్టకం శ్లోకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్తర మాడ వీధిలోకి సూర్యప్రభ వాహనం వచ్చిన అనంతరం విద్యార్థులు లయబద్ధంగా శ్లోకాలు ఆలపించారు. ఈ శ్లోకాలు పారాయణం చేయడంపై బాలమందిరం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. గతంలో జరిగిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఇతర ఉత్సవాల్లోనూ విద్యార్థులు శ్రీనివాసగద్యం, వివిధ సంస్కృత శ్లోకాలను ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బి.ఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ,ఎమ్మెస్ రాజు,పనబాక లక్ష్మి,వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

**తిరుచ్చిపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి కటాక్షం**

సూర్యజయంతిని పురస్కరించుకొని శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రథసప్తమి వేడుకలు



ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాతంలో మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 6.30 నుండి 7.30 గంటల వరకు బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈవో శ్రీ గోపీనాథ్, సూపరింటెండెంట్ శ్రీ రాజ్ కుమార్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు

- రాష్ట్ర స్థాయిలో దక్కిన 5వ స్థానం
- ఉత్తమ ఎన్నికల నిర్వహణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో విశేష ప్రతిభకు గుర్తింపుగా అవార్డ్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను సమర్థవంతంగా అమలు చేసినందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది.విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు జిల్లా కలెక్టర్ అందుకున్నారు.ఉత్తమ ఎన్నికల నిర్వహణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా నెల్లూరు జిల్లా రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించింది.ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (పదవీవిరమణ) అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్‌లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో చేసిన కృషి ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎన్నికల ఉప తహశీల్దార్ ఆషర్, ఉత్తమ బిఎల్ఓ పర్యవేక్షకుడిగా టి.ఎ. గూడూరు కు చెందిన రాంప్రసాద్, అలాగే జిల్లాలో అత్యధిక మ్యాపింగ్ సాధించిన ఉత్తమ బిఎల్ఓగా బొల్లం వెంకట రమణయ్యలకు కూడా అవార్డులు అందుకున్నారు.



# మహత్తర వేడుక గణతంత్ర దినోత్సవం

**దేశ సార్వభౌమత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే శక్తివంతమైన ప్రతీక**
**జాతీయ సమైక్యతకు నిలువెత్తు ప్రతిబింబం**

**ఈ ఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకలు చరిత్ర, దేశభక్తి, సంస్కృతి, ఆధునిక భారతదేశ పురోగతిని కలిపి ఒక ప్రత్యేకమైన, అర్థవంతమైన జాతీయ కార్యక్రమంగా నిలువనున్నాయి. రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించే ఈ వేడుకలు జనవరి 26, 2026న న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరుగుతాయి. ఈ సంవత్సరం కార్యక్రమం భారతదేశ జాతీయ గీతం 'వందేమాతరం' 150 సంవత్సరాల వారసత్వాన్ని హైలైట్ చేస్తుంది. అదే సమయంలో దేశ సైనిక సామర్థ్యాలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని కూడా ప్రదర్శిస్తుంది. మరిన్ని వివరాలలోకి వెళితే....**



వ్యాపారం కోసం దేశంలోకి ప్రవేశించి, వనరులు దోచుకోడానికి నిశ్చయించుకొని, దేశంలోని అనైక్యతను ఆసరాగా తీసుకొని ఆంగ్లేయులు భారతదేశంపై పట్టు సాధించారు. విభజించు పాలించు అనే విధానం అవలంభించి దేశాన్ని హస్తగతం చేసుకున్నారు. దాదాపు 2 శతాబ్దాలకుపైగా ఆంగ్లేయుల పాలనలో ఉన్న భరతమాతకు సుదీర్ఘ పోరాటం తర్వాత 1947లో విముక్తి లభించింది. 1947 ఆగస్టు 15న స్వాతంత్ర వచ్చినా, 1950వ దశకంలోనే దేశానికి సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించింది. స్వాతంత్రం తర్వాత గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న భారత్ అవతరించింది. అదే రిపబ్లిక్ డే. ఈ కథనంలో భారత గణతంత్ర దినోత్సవ విశిష్టతను తెలుసుకుందాం.

### నేటి తరానికి తెలుసా?

గణతంత్ర దినోత్సవ ప్రత్యేకత ఏంటని ఈ తరం వారిని అడిగితే వారికి ఈ రోజు ఒక పబ్లిక్ హాలిడే. కుటుంబంతో, స్నేహితులతో సరదాగా గడిపే ఒక సెలవు రోజు. అంతకు మించి వారికేమి తెలియదు. ఈ జాతీయ సెలవు రోజున ఎంత మంది స్వాతంత్ర సమర యోధులను స్మరించుకుంటారంటే సమాధానం ఉండదు. దేశ స్వాతంత్రం మీద నేటి యువతకి ఎంత అవగాహన ఉంది? అని ప్రశ్నిస్తే నో ఆన్సర్!

### ఈ ప్రశ్నకు సమాధానం తెలుసా?

అసలు రిపబ్లిక్‌డేను జనవరి 26నే ఎందుకు జరుపుకోవాలి? అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం లభించింది. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది కాబట్టి ఏటా అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. కానీ, దీని వెనుక బలమైన కారణం ఉంది. అ::దేమిటో చూద్దాం.

### సంపూర్ణ స్వరాజ్య తీర్మానం

వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. జలియన్ వాలాబాగ్ ఉదంతం తరువాత ఒక్కసారిగా కళ్లు తెరచిన భారత నేతలు లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అంతటి చారిత్రక ప్రాధాన్యం ఉన్న తేదీకి చిరస్థాయి కల్పించాలన్న సదుద్దేశంతో నవభారత నిర్మాతలు రాజ్యాంగ రచన 1949లో పూర్తయినా, మరో రెండు నెలలు ఆగి 1950 జనవరి 26 నుంచి దానిని అమల్లోకి తెచ్చారు.

### రాజ్యాంగ రూపకల్పన

జనవరి 26, 1950తో బ్రిటిష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా, రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేద్కర్‌ను నియమించారు. 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది. రాజ్యాంగ రచనకు మొత్తం రూ.64 లక్షలు ఖర్చయ్యింది.



### అమల్లోకి భారత రాజ్యాంగం

బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరినీ ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు. ఇది జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఆనాటి నుంచి గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చింది.

### గణతంత్ర దినోత్సవం

విదేశీ పాలన పూర్తిగా అంతరించి స్వదేశీయుల చేతిలోకి భారత దేశం వచ్చిన శుభ సందర్భంగా ప్రతి ఏటా రిపబ్లిక్ డే పరేడ్ నిర్వహిస్తారు. ఈ పరేడ్‌లో అన్ని రాష్ట్రాలకు చెందిన శకటాలు పాల్గొంటాయి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి తదితరుల సమక్షంలో రాష్ట్రాలు సాధించిన అభివృద్ధిని తెలియజేసే శకటాలు ఈ పరేడ్‌లో పాల్గొంటాయి.

### దేశమంతా సందడే

రిపబ్లిక్ డే రోజు నగరాలు మొదలుకొని గ్రామాల వరకు, పార్లమెంటు నుంచి పంచాయితీ కార్యాలయం వరకు ఊరూరా, వాడవాడలా గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ముఖ్యంగా పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరుగుతాయి.

### ఇది గుర్తుంచుకోవాలి

ఏడాదికోసారి వేడుకలు జరుపుకొని మర్చిపోవడం కాదు గణతంత్ర దినోత్సవం అంటే ఏమిటి? ఎందుకు జరుపుకుంటున్నాం? రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు ఏంటి? బాధ్యతలు ఏంటి? అనే విషయాలు కూడా అం దరూ తెలుసుకోవాలి. హక్కులు కోసం పోరాడడం మాత్రమే కాదు బాధ్యతలు కూడా విస్మరించకూడదు. ఈ దేశం నాకు ఏమీ ఇవ్వలేదని పరాయి దేశాలకు పారిపోవడం కాదు. ఈ దేశం కోసం మనమేం చేయగలమో చేసి చూపించాలి. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతున్న దేశం కాకుండా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుతుంది.ముఖ్యంగా యువత ఈ బృహత్తరమైన బాధ్యత స్వీకరించాలి. ఈ దేశమేగినా ఎందు కాలిడినా భరతమాత ముద్దు బిడ్డలమని మరువకూడదు. మన దేశం కోసం ఎలాంటి త్యాగమైన చేయడానికి సిద్ధంగా ఉండాలి. జననీ జన్మ భూమిశ్చ! స్వర్గాదపి గరీయసి! అన్నట్లు కన్నతల్లిని జన్మభూమిని ఎన్నటికీ మరువకూడదు

### 2026 రిపబ్లిక్ డే పరేడ్ కి ముఖ్య అతిథులు :

యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ 2026 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. భారతదేశం పెరుగుతున్న ప్రపంచ భాగస్వామ్యాలు, యూరప్‌తో దౌత్య సంబంధాలను హైలైట్ చేస్తుంది.

### '150 సంవత్సరాల వందేమాతరం' థీమ్

2026 గణతంత్ర దినోత్సవ పరేడ్ కేంద్ర ఇతివృత్తం "150 సంవత్సరాల వందేమాతరం". 1923లో సృష్టించిన వందేమాతరం శ్లోకాలను వివరించే పెయింటింగ్‌లు కర్తవ్య మార్గం వెంట ప్రదర్శించనున్నారు. జాతీయ గీతం నుండి ప్రేరణ పొందిన సాంస్కృతిక, సంగీత ప్రదర్శనలు జనవరి 19- 26, 2026 మధ్య దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. పూల అలంకరణలు, ఆహ్వాన పత్రికలు, వీడియోలు, శకటాలు కూడా ఈ థీమ్‌ను ప్రతిబింబిస్తాయి.

### సైనిక ప్రదర్శన, యుద్ధ శ్రేణి ముఖ్యాంశాలు:

తొలిసారిగా భారత సైన్యం కవాతు సందర్భంగా బ్యాటిల్ అర్రే ఫార్మేషన్‌ను ప్రదర్శిస్తుంది. సైనిక ప్రదర్శనలో కవాతం బృందాలు,



యాంత్రిక స్తంభాలు, ఆధునిక ఆయుధ వ్యవస్థలు, డ్రోన్‌లు, ట్యాంకులు, క్షిపణి వేదికలు ఉంటాయి. భారత వైమానిక దళం నిర్వహించే ఫ్లైపాస్ట్‌లో వివిధ ఆకృతులలో విమానాలు, హెలికాప్టర్లు ఉంటాయి. ఇది కవాతు ముగింపును సూచిస్తుంది. మాజీ సైనిక సిబ్బంది సహకారాన్ని గౌరవిస్తూ భారత వైమానిక దళం ప్రదర్శించే ప్రత్యేక అనుభవజ్ఞుల శకటం కూడా కవాతులో భాగంగా ఉంటుంది.

### 10,000 మంది ప్రత్యేక అతిథులు

ఈ కవాతుకు వివిధ రంగాల నుండి సుమారు 10,000 మంది ప్రత్యేక అతిథులుగా హాజరవుతారు. వీరిలో రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవస్థాపకులు, విద్యార్థులు, క్రీడాకారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, చేతివృత్తులవారు, కార్మికులు, స్వచ్ఛంద సేవకులు, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, మంత్రిత్వ శాఖలు, విభాగాల నుండి మొత్తం 30 శకటాలు కర్తవ్య పథంలోకి ప్రవేశిస్తాయి. ఇవి భారతదేశ సంస్కృతి, వారసత్వం, ఆవిష్కరణ, స్వావలంబనను ప్రదర్శిస్తాయి. కవాతు సందర్భంగా దాదాపు 2,500 మంది కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొంటారు. 2026 గణతంత్ర దినోత్సవానికి సంబంధించిన ఇతర ప్రధాన కార్యక్రమాలలో ఎర్రకోటలో భారత్ పర్వ్, జాతీయ స్కూల్ బ్యాండ్ పోటీ, ప్రాజెక్ట్ వీర్ గాథ 5.0, ప్రధానమంత్రి ర్యాలీ ఉన్నాయి. సందర్శకులకు సజావుగా ప్రవేశం కల్పించడానికి ఇ-టిక్కెట్లు, ఉచిత మెట్రో ప్రయాణం, పార్క్-అండ్-రైడ్ సేవలు, పౌర-స్నేహపూర్వక ఏర్పాట్లు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు.

**బి.వి.రమణ - 94407 40015**



## మహిళా కమాండెంట్ నేతృత్వం

77వ గణతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు భారత్ సిద్ధమైంది. జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పూర్తి పురుష సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ బృందానికి ఒక మహిళ నాయకత్వం వహించబోతున్నారు. ఆమె జమ్మూకాశ్మీర్ మహిళా అధికారిణి. 26 ఏళ్ల అసిస్టెంట్ కమాండెంట్ సిమ్రాన్ బాలా ఈ చరిత్ర సృష్టించబోతున్నారు. సరిహద్దు పట్టణం నుంచి.. ఢిల్లీ కర్తవ్య పథం వరకు ఆమె ప్రయాణం ఎలా సాగిందో ఇక్కడ తెలుసుకుందాం.

సిమ్రాన్ బాలా ఈ ఉత్సవ మార్చ్‌లో 140 మందికి పైగా పురుష సిబ్బందిని ముందుండి నడిపిస్తారు. ఇది దేశంలోని అతిపెద్ద పారామిలిటరీ దళం. ఇది భారతదేశం అంతటా యూనిఫాంలో ఉన్న మహిళలకు అరుదైన, శక్తివంతమైన గుర్తింపు. ఇది ఇండియాలో మహిళలు సాధిస్తున్న విజయాలకు ఒక మైలురాయి లాంటిది. భారత దేశం మహిళలకు ఎంత ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుందో దీని ద్వారా చాటబోతున్నారు. సిమ్రాన్ బాలా.. జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరి జిల్లా.. నౌషెరాలోని సరిహద్దు పట్టణానికి చెందినవారు. అలాంటి చోటి నుంచి వచ్చిన ఆమె.. ఇప్పుడు దేశం మొత్తాన్నీ తనవైపు తిప్పుకోబోతున్నారు. ప్రపంచ దేశాలు సైతం.. ఆమె ఎవరు అని తెలుసుకుంటోంది. గూగుల్ సెర్చ్‌లో హు ఈజ్ సిమ్రాన్ బాలా అని నెటిజన్లు వెతుకుతున్నారు. ఆమె ప్రయాణం దృఢ సంకల్పం, నిశ్శబ్ద విప్లవంలా సాగుతోంది.సిమ్రాన్ బాలా తన జిల్లా నుంచి సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ లో అధికారిగా చేరిన మొదటి మహిళ. 2023లో తన తొలి ప్రయత్నంలోనే యుపిఎస్‌సి సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, 82వ ఆల్ ఇండియా ర్యాంక్ సాధించారు. ఆ తర్వాత ఆమె సాయుధ దళంలో చేరారు. అక్కడి నుంచి ఆమె ప్రయాణం ముందుకే సాగుతోంది. రిపబ్లిక్ డే పరేడ్ రిహార్సల్స్‌లో ఆమె ప్రదర్శన సీనియర్ అధికారుల దృష్టిని ఆకర్షించింది. ఇంత నిబద్ధతతో ఉన్న ఆమెకు తగిన గుర్తింపు ఇవ్వాలి అనుకున్నారు. ఆ తర్వాత, పూర్తిగా పురుషులతో కూడిన బృందానికి నాయకత్వం వహించడానికి ఆమెను ఎంపిక చేశారు. ఆమె ఆత్మవిశ్వాసం, డ్రిల్ కచ్చితత్వం, తనకు ఇచ్చిన బృందంపై ఆమె చూపించిన కమాండ్ కారణంగా ఆమె ప్రత్యేకంగా నిలిచింది. ఆ నిబద్ధతే ఆమెకు ఈ గౌరవాన్ని తెచ్చిపెట్టింది. దేశం గణతంత్ర దినోత్సవాలకు సిద్ధమవుతుండగా, సిమ్రాన్ బాలా కర్తవ్య మార్గంలో పరేడ్ చెయ్యబోతున్నారు అనే వార్త ఇప్పుడు హైలెట్ అవుతోంది. ఆమె కారణంగా యూనిఫాంలో ఉన్న నెక్స్ట్ తరం మహిళలకు కూడా ముమ్ముందు ఇలాంటి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని అందరూ భావిస్తున్నారు. ఒక్క విషయంలో ఇండియా గ్రేట్. మనకు దగ్గర్లోని అనేక దేశాల్లో మహిళలపై ఎన్నో కండీషన్స్ పెట్టి.. వారికి స్వేచ్ఛను హరిస్తున్నారు. భారత్ మాత్రం.. మహిళల్నే ముందు ఉంచి.. దటీజ్ ఇండియా అనిపించుకుంటోంది. తద్వారా భారత్.. తన గౌరవాన్ని మరింత పెంచుకుంటోంది. సిమ్రాన్ బాలా పరేడ్ తర్వాత.. భారత గర్వం మరింత పెరగడం ఖాయం. -

భారత్ వర్సెస్ న్యూజిలాండ్

# 3వ టీ20 కీలకం




భారత్ మరియు న్యూజిలాండ్ మధ్య ఐదు మ్యాచ్ల టీ20 సిరీస్లో మూడవ మ్యాచ్ ఈరోజు (జనవరి 25) గౌహతిలోని బర్సపరా క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతుంది మరియు స్టార్ స్పోర్ట్స్ నెట్వర్క్లో ప్రత్యక్ష ప్రసారం కానుంది, అలాగే జియోసినిమాలో లైవ్ స్ట్రీమింగ్ చేయబడుతుంది. సిరీస్లో 2–0 ఆధిక్యం సాధించిన తర్వాత, భారత జట్టు సిరీస్ను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది, అయితే సిరీస్లో నిలవాలంటే న్యూజిలాండ్ ఈ మ్యాచ్లో తప్పక గెలవాలి. రాయ్పూర్లో జరిగిన రెండో టీ20లో భారత్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది, అక్కడ వారు 208 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 15.2 ఓవర్లలోనే ఛేదించి 2–0 ఆధిక్యం సాధించారు. ఇది సిరీస్లో వారి ఆధిపత్యాన్ని మరియు 2026 టీ20 ప్రపంచ కప్కు ముందు వారి జోరును ప్రదర్శించింది. టీ20 ప్రపంచ కప్కు ముందు ఈ సిరీస్ కీలకమైనందున, ఈ మ్యాచ్లో కూడా గెలుపు జోరును కొనసాగించాలని భారత్ ఆశిస్తోంది. బర్సపరా క్రికెట్ స్టేడియంలో రికార్డుఈ వేదికపై ఇప్పటివరకు మొత్తం నాలుగు టీ20 అంతర్జాతీయ మ్యాచ్లు జరిగాయి. వాటిలో రెండు మ్యాచ్లను ఛేజింగ్ చేసిన జట్టు గెలుచుకోగా, ఒక మ్యాచ్ను మొదట బ్యాటింగ్ చేసిన జట్టు గెలుచుకుంది. ఒక మ్యాచ్ ఒక్క బంతి కూడా వేయకుండానే రద్దు చేయబడింది. ఈ వేదికపై సగటు తొలి ఇన్నింగ్స్ స్కోరు 192. అత్యధిక స్కోరు దక్షిణాఫ్రికాపై భారత్ చేసిన 237/3. అత్యల్ప స్కోరు కూడా భారత్దే, ఆస్ట్రేలియా చేతిలో 118 పరుగులకే ఆలౌట్ అయింది. ప్లేయింగ్ ఎలెవన్లో మార్పులకు అవకాశం భారత జట్టు యాజమాన్యం ప్లేయింగ్ ఎలెవన్లో ఎలాంటి మార్పులు చేసే అవకాశం లేదు, ఎందుకంటే వారి లక్ష్యం 3–0 ఆధిక్యం సాధించడమే.ఒకవేళ భారత్ ఈ మ్యాచ్ కోసం జస్ప్రీత్ బుమ్రాను తిరిగి జట్టులోకి తీసుకుంటే, హర్షిత్ రాణా లేదా అర్ష్దీప్ సింగ్ జట్టు నుండి తప్పుకోవలసి రావచ్చు. రాయ్పూర్ మ్యాచ్లో కుల్దీప్ యాదవ్ బాగా బౌలింగ్ చేశాడు, కానీ అక్షర్ పటేల్ ఫిట్గా ఉంటే అతన్ని జట్టు నుండి తప్పించే అవకాశం ఉంది.న్యూజిలాండ్ విషయానికొస్తే, లాకీ ఫెర్గూసన్ ఎంపికకు అందుబాటులో ఉన్నందున అతన్ని జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. జాక్ ఫౌల్క్స్ రాయ్పూర్లో చెత్త ప్రదర్శన చేసి, మూడు ఓవర్లలో 67 పరుగులు ఇచ్చాడు. అదనంగా, కైల్ జేమీసన్ను కూడా తిరిగి జట్టులోకి తీసుకురావచ్చు. ఈ సిరీస్లో మార్క్ చాప్మన్ ఫామ్లో లేడు, మరియు బ్లాక్క్యాప్స్కు గౌహతిలో ఉత్తేజకరమైన బెన్ జాకబ్స్ను ప్రయత్నించడానికి ఇది ఒక అవకాశం కావచ్చు.

జట్లు భారతదేశం: సంజు సామ్సన్ (ఋఎ), సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శివం దుబే, హార్దిక్ పాండ్యా, రింకు సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, అర్ష్దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, శ్రేయాస్ అయ్యర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్. న్యూజిలాండ్: డెవాన్ కాన్వే, టిమ్ సీఫెర్ట్(ఋఎ), రాచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్, డారిల్ మిచెల్, మార్క్ చాప్మన్, మిచెల్ సాంట్నర్(ఋ), జకారీ ఫౌల్క్స్, మాట్ హెన్రీ, ఇష్ సోధి, జాకబ్ డఫీ, జేమ్స్ నీషమ్, కైల్ జామిసన్, మైఖేల్ బ్రేస్వెల్, క్రిస్టియన్ క్లార్క్, టిమ్ రాబిన్సన్, బెవాన్ జాకబ్స్

# విదర్భపై ఆంధ్ర ఘన విజయం

- బీసీసీఐ రంజి ట్రోఫీ పూల్ఏలో మొదటి స్థానంలో ఆంధ్ర జట్టు
- సెంచరీతో చెలరేగిన షేక్ రషీద్
- అద్భుత బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రికీ



ఆంధ్ర జట్టును ప్రత్యేకంగా అభినందించిన సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి ఆర్డిటి అనంత క్రీడా గ్రామం వేదికగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న రంజి మ్యాచ్ లో విదర్భ జట్టుపై ఆంధ్ర జట్టు ఘనవిజయం సాధించింది. చివరి రోజు ఆదివారం ఓవర్ నైట్ స్కోర్ 93/1 పరుగులతో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు మరో వికెట్ మాత్రమే కోల్పోయి 259 పరుగుల విజయ లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుంది. జట్టులో షేక్ రషీద్ 144 బంతు ల్లో 21 ఫోర్ లతో 132 పరుగులు చేసి అజయంగా నిలిచాడు. మరో ఎండ్ లో కెప్టెన్ రికీ అద్భుతమైన సహకారం అందిస్తూ 92 బంతుల్లో 7ఫోర్లు, రెండు సిక్సార్లతో 64 పరుగులు చేసి ఆంధ్ర జట్టుకు ఘన విజయాన్ని అందించారు. ఆంధ్ర ఓపెనర్ భరత్ 89 బంతుల్లో ఐదు ఫోర్ లతో 43 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.ఆంధ్ర జట్టును అభినందించిన సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.



# పెర్త్ స్కార్చర్స్ ఆరో బిబిఎల్ టైటిల్




పెర్త్ స్కార్చర్స్ బిగ్ బాష్ లీగ్లో అత్యంత ఆధిపత్యం చెలాయించే జట్టు, మరియు జనవరి 25, ఆదివారం నాడు సిడ్నీ సిక్సర్స్పై ఏకపక్ష ఫైనల్లో విజయం సాధించి ఆరో టైటిల్ను కైవసం చేసుకోవడం ద్వారా వారు దీనిని మరోసారి నిరూపించుకున్నారు. బౌలింగ్ విభాగం యొక్క అద్భుతమైన సామూహిక ప్రదర్శనతో ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించి వారు దీదీమా 2025/26 ఛాంపియన్లుగా నిలిచారు. బౌలర్లు తమ వంతు పాత్ర పోషించిన తర్వాత, పెర్త్ 133 పరుగుల లక్ష్యాన్ని కేవలం 17.3 ఓవర్లలో ఛేదించి విజయాన్ని సురక్షితం చేసుకుంది. జై రిచర్డ్సన్ మరియు డేవిడ్ పేన్ ప్రత్యర్థి జట్టులోని కీలక బ్యాట్స్మెన్లను అవుట్ చేసి ప్రధాన పాత్ర పోషించగా, మహ్లీ బియర్డ్మాన్ కూడా ప్రత్యర్థి బ్యాటింగ్ విభాగాన్ని దెబ్బతీయడంలో తన వంతు సహకారం అందించాడు.విజయవంతమైన ఛేదనతో పెర్త్ ఆరో టైటిల్ను కైవసం చేసుకుంది ఇప్పటివరకు జరిగిన టోర్నమెంట్ యొక్క 15 ఎడిషన్లలో పెర్త్ అద్భుతమైన రికార్డును కలిగి ఉంది. వారు ఐదు టైటిళ్లను (2013--14, 2014--15, 2016--17, 2021--22, 2022--23, 2025--26) గెలుచుకున్నారు మరియు నాలుగు సార్లు ఫైనల్కు చేరుకున్నారు. స్కార్చర్స్ లీగ్ దశలో కూడా ఆధిపత్యం చెలాయించి, 10 మ్యాచ్లలో ఏడు విజయాలతో అగ్రస్థానంలో నిలిచింది. 133 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడం పెర్త్కు సులభంగా మారింది, మిచెల్ మార్ష్ 44 పరుగుల ఇన్నింగ్స్తో ముందుండి నడిపించాడు. ఫిన్ అలెన్ 36 పరుగుల ఇన్నింగ్స్తో సహకరించగా, జోష్ ఇంగ్లిస్ నాటౌట్గా 29 పరుగులు చేశాడు. సిడ్నీ సిక్సర్స్ తరపున సీన్ అబాట్ రెండు వికెట్లు తీయగా, మిచెల్ స్టార్క్ మరియు జాక్ ఎడ్వర్డ్స్ చెరో వికెట్ తీసుకున్నారు.సిడ్నీ 132 పరుగులకే ఆలౌట్ ఈ మ్యాచ్కు ముందు, సిడ్నీ స్టీవ్ స్మిత్పై ఎక్కువగా ఆధారపడింది, కానీ 24 పరుగుల వద్ద అతని అవుటవ్వడం జట్టు పతనానికి దారితీసింది, మరియు ఆరుగురు బ్యాట్స్మెన్ సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. జోష్ ఫిలిప్ మరియు మోయిసెస్ హెన్రిక్స్ కూడా చెరో 24 పరుగులు చేశారు, కానీ వారిలో ఎవరూ తాము పొందిన ఆరంభాలను పెద్ద స్కోర్లుగా మలచలేకపోయారు. జై రిచర్డ్సన్ మరియు డేవిడ్ పేన్ చెరో మూడు వికెట్లు తీశారు. మహ్లీ బియర్డ్మాన్ రెండు వికెట్లు పడగొట్టాడు. పేన్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.మూడు వికెట్లు తీసినందుకు పేన్కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది, మరియు ఈ విజయం తర్వాత అతను తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. అమాయకంగా చెప్పాలంటే, ప్రస్తుతం ఏ భావాన్నైనా వర్ణించడం కష్టం. నేను చాలా సంతోషంగా ఉన్నాను – పెర్త్ అభిమానుల కోసం చాలా సంతోషంగా ఉన్నాను. ఈ రాత్రి ఇక్కడికి వచ్చి, ఈ మ్యాచ్ను ఇలాంటి ఫైనల్గా మార్చింది వారే. ఇక మా ఆటగాళ్ల విషయానికొస్తే – వారు మరోసారి అద్భుతంగా ఆడారు. కాబట్టి, స్పష్టంగా చెప్పాలంటే, ప్రస్తుతం ఈ విజయం ఇంకా పూర్తిగా నా మనసులోకి ఎక్కలేదు, కానీ కాలక్రమేణా అది తప్పకుండా జరుగుతుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. (అంత పెద్ద ప్రేక్షకుల సమక్షంలో ఆడటం గురించి) అవును, నిజం చెప్పాలంటే, అది కాస్త ఆందోళనగా ఉంటుంది.



# టీ20 ప్రపంచ కప్పై పాక్‌కు ఐసీసీ షాక్

ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ముస్తాఫిజుర్ రెహమాన్ను విడుదల చేసినప్పటి నుండి చెలరేగిన నాటకానికి ముగింపు కనిపించడం లేదు, మరియు 2026 టీ20 ప్రపంచ కప్ నుండి వైదొలగాలని పాకిస్తాన్ నిర్ణయించుకుంటే తీవ్రమైన ఆంక్షలు విధిస్తామని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఇప్పుడు పాకిస్తాన్ను హెచ్చరించింది. బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ను చేర్చిన తర్వాత పాకిస్తాన్ ఈ పోటీ నుండి వైదొలగవచ్చని వార్తలు వచ్చిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. అలాగే, క్రీడా పాలక మండలి తీసుకున్న ఈ నిర్ణయాన్ని పీసీబీ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ 'అన్యాయం'గా అభివర్ణించారు.ఇండియా టుడే నివేదిక ప్రకారం, ఐసీసీ ఆంక్షలు పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు దీర్ఘకాలిక ఆర్థిక మరియు నిర్మాణాత్మక నష్టాన్ని కలిగించవచ్చు. ఇటీవల, టీ20 ప్రపంచ కప్లో పాల్గొనడంపై నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని, తాము ఆ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని నఖ్వీ విలేకరులతో అన్నారు.

పాకిస్తాన్పై ఎలాంటి ఆంక్షలు విధించవచ్చు?

పాకిస్తాన్పై విధించగల అనేక చర్యలను ఆ నివేదిక పేర్కొంది.

పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో విదేశీ ఆటగాళ్లు పాల్గొనడానికి అనుమతి నిరాకరణ.

పీసీబీకి ఐసీసీ నిధుల తగ్గింపు, ఇది ఆర్థిక నష్టానికి దారితీయవచ్చు.

ఆసియా కప్ నుండి మినహాయింపు.

పాకిస్తాన్తో సహా ద్వైపాక్షిక సిరీస్ల సస్పెన్షన్.

టీ20 ప్రపంచ కప్లో పాకిస్తాన్ భాగస్వామ్యంపై నఖ్వీ వ్యాఖ్యలు

ప్రభుత్వం నుండి నిర్ణయం కోసం తాము ఎదురుచూస్తున్నామని నఖ్వీ చెప్పారు."పాకిస్తాన్ ప్రభుత్వం నాకు ఏది ఆదేశిస్తే అదే మా వైఖరి అవుతుంది. ప్రధానమంత్రి తిరిగి వచ్చిన తర్వాత, మా తుది నిర్ణయాన్ని మీకు చెప్పగలను. ఇది ప్రభుత్వ నిర్ణయం. మేము వారికి లోబడి ఉంటాము, ఐసీసీకి కాదు," అని నఖ్వీ అన్నారు.బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ టీ20 ప్రపంచ కప్ నుండి పాకిస్తాన్ వైదొలగడం గురించిన చర్చలు బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ను చేర్చిన తర్వాత ప్రారంభమయ్యాయి. బంగ్లాదేశ్కు సంఘీభావం తెలుపుతూ పాకిస్తాన్ వైదొలగవచ్చని వార్తలు వచ్చాయి. 2026 ఫిబ్రవరి 7 నుండి ప్రారంభమయ్యే టీ20 ప్రపంచ కప్లో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ ఉంటుందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) శనివారం ప్రకటించింది. రాబోయే సీజన్కు ముందు ఎడమచేతి వాటం పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ను ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫ్రాంచైజీ కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) విడుదల చేసిన తర్వాత, భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ భారతదేశంలో తమ మ్యాచ్లు ఆడటానికి నిరాకరించడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026లో బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ ఆడుతుందని ఐసీసీ ప్రకటించింది. ప్రచురించిన మ్యాచ్ షెడ్యూల్ ప్రకారం టోర్నమెంట్లో పాల్గొనడానికి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) నిరాకరించడంతో, రాబోయే ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్లో బంగ్లాదేశ్ ఇకపై పోటీపడదని శనివారం అధికారికంగా ప్రకటించారు. గ్రూప్ సిలో బంగ్లాదేశ్ స్థానంలో ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్ మరియు వెస్టిండీస్తో పాటు స్కాట్లాండ్ను చేర్చినట్లు ఐసీసీ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది.





# ఎంబప్పే డబుల్‌తో మాడ్రిడ్ టాప్



శనివారం జరిగిన విల్లారియల్పై కైలియన్ ఎంబప్పే రెండుసార్లు గోల్ చేయడం ద్వారా రియల్ మాడ్రిడ్ 2–0 తేడాతో విజయం సాధించి లా లిగాలో తన జట్టును అగ్రస్థానానికి చేర్చింది. అల్వారో అర్బెలోవా జట్టు చిరకాల ప్రత్యర్థి బార్సిలోనా కంటే రెండు పాయింట్ల ఆధిక్యంలో ఉంది, ఆదివారం రియల్ ఒవియెడో పట్టికలో అట్టడుగున ఉన్న జట్టుకు ఆతిథ్యం ఇచ్చింది. లా లిగాలో టాప్ స్కోరర్ ఎంబప్పే ఈ సీజన్లో 21 గోల్స్ సాధించాడు, తద్వారా మాడ్రిడ్ ఉత్సాహంగా ఉన్న విల్లారియల్ జట్టును ఓడించడంలో సహాయపడింది, వారు ఇప్పుడు నాల్గవ స్థానంలో ఉన్నారు. అర్బెలోవా జట్టు అన్ని పోటీలలో వరుసగా మూడు మ్యాచ్లను గెలుచుకుంది మరియు విల్లారియల్లో విజయం వారి సీజన్ పునరుద్ధరణలో కీలకమైన అడుగు కావచ్చు. క్సాబి అలోన్సో స్థానంలో 10 రోజుల క్రితం అర్బెలోవా నాయకత్వంలోని మొదటి మ్యాచ్లో రెండవ-టైర్ అల్బాసెట్లో జరిగిన షాక్ కోపా డెల్ రే ఓటమి తర్వాత, అతని మాడ్రిడ్ రూపుదిద్దుకోవడం ప్రారంభించింది.తన స్టార్ ఆటగాళ్లు ఎంత ముఖ్యమో కోచ్ స్పష్టం చేశాడు మరియు ఈ సీజన్లో ఫ్రెంచ్ సూపర్స్టార్ ఎంబప్పే కంటే ఎవరూ కీలకం కాలేదు, అతను అన్ని పోటీలలో 34 సార్లు గోల్స్ చేశాడు.ఎంబాప్పే మరియు వినిసియస్ జూనియర్ "ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాళ్ళు, వారు జట్లను నిజంగా అసమతుల్యత చేయగల ఆటగాళ్ళు, మేము వీలైనంత వరకు బంతిని వారి వైపుకు తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తాము" అని అర్బెలోవా రియల్ మాడ్రిడ్ టీవీకి చెప్పారు."వాళ్ళు ఇద్దరు ఆటగాళ్ళు... ఈ ఫామ్లో ఉన్నందుకు నేను నిజంగా సంతోషంగా ఉన్నాను మరియు అన్నింటికంటే ముఖ్యంగా, వారు చేస్తున్న గొప్ప పని కారణంగా."వారు నిజంగా జట్టుకు కట్టుబడి ఉన్నారు, వారు మొదట ఒత్తిడి తెస్తున్నారు... వారు వారి నుండి మనకు అవసరమైన ఈ ప్రయత్నం మరియు సంఘీభావాన్ని అందిస్తున్నారు, కాబట్టి వారి బహుమతి గోల్స్ రూపంలో రావడం నాకు చాలా సంతోషంగా ఉంది."విల్లారియల్ యొక్క ఎస్టాడియో డి లా సెరామికాలో ఇది ఉల్లాసమైన కానీ అస్పష్టమైన ప్రారంభం, ఆట మెరుస్తున్నప్పటికీ ఇరువైపులా తీవ్రంగా బెదిరించలేకపోయింది.వెటరన్ ఫార్వర్డ్ గెరార్డ్ మోరెనో ఫ్లోటింగ్ క్రాస్తో అతన్ని కనుగొన్న తర్వాత జార్జెస్ మికౌటాడ్జ్ తృటిలో వాలీని కొట్టాడు.మరోవైపు, మాడ్రిడ్ మిడ్ఫీల్డర్ అర్దా గులెర్ కొంత చక్కని ఫుట్వర్క్ తర్వాత విల్లారియల్ స్టాపర్ లూయిజ్ జూనియర్పై నేరుగా కాల్పులు జరిపాడు మరియు వేగవంతమైన బ్రేక్ చివరిలో బార్పై ఎత్తుకు షాట్ చేశాడు.విల్లారియల్ యొక్క జువాన్ ఫోయ్త్ ఆతిథ్య జట్టుకు దెబ్బ తగిలి గాయపడ్డాడు, అతను పేప్ గుయేకు కొంచెం ముందు మంచి అవకాశాన్ని సృష్టించాడు. విరామం.గత వారాంతంలో జరిగిన ఆఫ్రికా కప్ ఆఫ్ నేషన్స్లో ఛాంపియన్ అయిన సెనెగల్ మిడ్ఫీల్డర్ పోస్టు కొంచెం దూరంలో ఉన్నాడు.వారం మధ్యలో మాడ్రిడ్ 6–1 ఛాంపియన్స్ లీగ్లో మొనాకోను ఓడించడంలో రాణించిన వినిసియస్ కూడా లూయిజ్ జూనియర్ గోల్ మరియు వైడ్ను దాటిన అద్భుతమైన ప్రయత్నంతో దగ్గరగా వచ్చాడు. 25 ఏళ్ల బ్రెజిల్ ఫార్వర్డ్ గోల్ చేయకుండా వరుసగా 13వ లా లిగా మ్యాచ్ను కొనసాగించాడు, కానీ రెండవ అర్ధభాగం ప్రారంభమైన రెండు నిమిషాల్లో ఎంబప్పే గోల్ చేయడంలో పాల్గొన్నాడు.



సూర్య సినిమా

# దేశభక్తిని చాటి చెప్పే తెలుగు చిత్రాలు









**భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నరేళ్ల తర్వాత అంటే జనవరి 26, 1950న రాజ్యాంగం ఏర్పడింది. టీవీల్లో దేశభక్తి సినిమాలు మారుమోగుతుంటాయి. ఈ సందర్భంగా కొన్ని ప్రత్యేకమైన సినిమాలు ఉంటాయి. వీటిని ఎన్నిసార్లు చూసినా తనివి తీరని ఆనందం దొరుకుతుంది. అలాంటి కొన్ని సినిమాల గురించి మనం ప్రస్తుతం తెలుసుకుందాం.**

**50, 60 దశకాలలో స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యానంతరం రైతుల సమస్యలను చూపించే సినిమాలు కొన్ని వచ్చాయి. వీటిలో 'నయా దౌర్', 'ఉప్కార్', 'షహీద్' వంటి చిత్రాలు ఉన్నాయి. భారతదేశం బ్రిటీష్ వారితో ఎలా పోరాడింది. కొత్త భారతదేశానికి సోషలిజం, సమానత్వం, లౌకికవాదం ఎలా అవసరమో ఈ చిత్రాలు తెలిపాయి. దీని తర్వాత 'పురబ్ ఔర్ పశ్చిమ్', 'రోటీ కప్డా ఔర్ మకాన్', 'క్రాంతి', 'జానే భీ దో యారో', 'ఎర్త్ సత్య' వంటి చిత్రాలు 70-80లలో వచ్చాయి. భారతీయ సంస్కృతి నుంచి దేశ రాజకీయాల వరకు అవినీతి, పెట్టుబడిదారీ విధానం, చీకటి వాస్తవికతను బహిర్గతం చేయడానికి ఈ చిత్రాలు ఉపయోగపడ్డాయి.**

**ఖడ్గం :**
దేశభక్తి సినిమా అనగానే చిన్నా పెద్దా తేడా లేకుండా అందరికీ మొట్టమొదట గుర్తొచ్చే చిత్రం ఖడ్గం. దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో హీరో శ్రీకాంత్, రవితేజా, ప్రకాష్ రాజ్ కీలక పాత్రల్లో కనిపించారు. ఖడ్గం అటు కామెడీగా ఉంటూనే ఇటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఈ సినిమాలోని మేమే ఇండియన్స్.. అనే పాటకు ఇప్పటికీ చాలా క్రేజ్ ఉంది. ఇది ఒక్కటే కాదు. ఈ చిత్రంలోని ప్రతి ఒక్క పాట చాలా బాగుంటుంది. ఒకరకంగా ఈ సినిమాను మ్యూజికల్ హిట్ అని కూడా చెప్పొచ్చు.




**ఘాజీ :**
ఇక వాస్తవసంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఘాజీ సినిమాలో కూడా దేశభక్తి ఉట్టిపడుతుందనే చెప్పొచ్చు. 1971లో మునిగిపోయిన పాకిస్థాన్ సబ్ మైరైన్ కథ ఆధారంగా దీన్ని తెరకెక్కించారు. బంగ్లాదేశ్‌తో యుద్ధం చేస్తున్న తమ సైనికులకు సహాయం చేయడానికి పాకిస్తాన్ సైన్యం ఘాజీ జలాంతర్గామి పంపుతుంది. ఇక ఘాజీ తన సైనికుల వద్దకు ఎలా చేరుకుంటాడు. ఈ క్రమంలో ఎలాంటి సమస్యలు వస్తాయి.



**భారతీయుడు :**
1996 లో ఎస్.శంకర్ దర్శకత్వంలో వచ్చిన భారతీయుడు సినిమాను చూడని వారిని వేళ్లపై లెక్కపెట్టుకోవచ్చు. ఆ సినిమాకు ఉన్న క్రేజ్ అలాంటిది మరి..! ఈ సినిమాలో కమల్ హాసన్, మనీషా కోయిరాలా హీరోహీ రోయిన్లుగా నటించగా.. ఊర్మిళ, సుకన్య కీలక పాత్రల్లో కనిపించారు. ఈ సినిమాకు ఏఆర్.రెహ్మాన్ సంగీత దర్శకత్వం వహించారు. ఒక స్వాంతంత్ర సమర యోధుడు దేశంలో పెరిగిపోయిన లంచగొండితనాన్ని అరికట్టేందుకు ఏం చేసాడు అనేది అంశంపై ఈ సినిమాలో కథ సాగుతుంది.




**మేజర్ చంద్రకాంత్ :** ఈ సినిమాను చుసిన వారిలో 90 కి చెందినవారే ఎక్కువ మంది ఉం టారు. దేశం కోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉండే ఓ దేశభక్తుడి కథ ఈ సినిమా. అయితే, ఈ సినిమా తెలిసిన వారు తక్కువే కానీ, ఇందులోని పుణ్యభూమి నాదేశం.. అనే పాట తెలియని వారు ఉండరు. దేశభక్తి అనగానే గుర్తుకువచ్చే పాటల్లో ఇది కూడా ఒకటి.

**అల్లూరి సీతారామ రాజు :**
ఫ్రీడమ్ ఫైటర్ ఈ మాట వినగానే గుర్తికు వచ్చే గొప్ప పోరాట యోధుల్లో అల్లూరి సీతారామ రాజు కూడా ఒకరు. ఆయన దేశం కోసం ప్రాణా లు అర్పించిన గొప్ప వ్యక్తి ఆయన. అల్లూరి సీతారామ రాజు జీవిత చరిత్ర ఆధారంగానే ఆయన పేరున ఈ సినిమాను తెర కెక్కిం చారు. ఇందులో సూపర్ స్టార్ కృష్ణ అల్లూరి సీతా రామ రాజుగా కనిపించారు. ఈ సినిమా లోని తెలుగు వీర లేవరా.. అనే పాట చాలా ప్రభావితమైనది.




**రోజా :** రోజా సినిమా మూడు జాతీయ చలనచిత్ర అవార్డులను గెలుచుకుంది. ఇందులో అరవింద్ స్వామి, మధుబాల ప్రధానపాత్రల్లో కనిపించారు. జమ్మూ కాశ్మీర్‌లో రహస్య మిషన్‌లో భాగంగా కిడ్నాప్ అయిన తన భర్తను విడిపించు కోవడానికి హీరోయిన్ చేసే ప్రయత్నాన్ని ఈ సినిమాలో చూపించారు. ఈ సినిమా 18వ మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రంగా నామినేట్ అయింది.

**సైరా నరసింహారెడ్డి:**
ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం ఆధారంగా సైరా నరసింహా రెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమాను తీశారు. బ్రిటీష్ వారు అతని కుటుంబాన్ని కడపలో బంధించినప్పటికీ లొంగిపోని గొప్ప వ్యక్తి ఆయన . 1847 ఫిబ్రవరిలో సుమారు 2000 మంది చూస్తుండగానే బ్రిటీష్ వాళ్లు ఆయనను చంపేశారు. ఇందులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించారు. సురేందర్ రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఉయ్యాలవాడ గురించి తెలియని వారి ఈ సినిమాను ఖచ్చితంగా చూడాలి.

**ఆజాద్:** హీరో నాగార్జున, దివంగత నటి సౌందర్య జంటగా నటించిన చిత్రం ఆజాద్. ఈ సినిమాలో శిల్ప శెట్టి, రఘువరణ్, బ్రహ్మానందం, ఎల్.బి.శ్రీరామ్ కీలక పాత్రల్లో కనిపించారు. పాకిస్థాన్ కు చెందిన ఓ టెర్రరిస్ట్ ఇండియన్ ముజాహిదీన్ భారతదేశాన్ని నాశనం చేసే పని లో ఉన్నాడని ఆజాద్ తెలుసుకుంటాడు. అయితే, దేశాన్ని ఉగ్రవాది నుండి ఎలా రక్షిస్తాడు అనే దానిపై ఈ కథ సాగుతుంది.

**బొంబాయి :** అరవింద్ స్వామి, మనీషా కోయిరాలా హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమా బొంబాయి మతకలహాలు నేపథ్యంలో వచ్చింది. ముస్లిం మతానికి చెందిన అమ్మాయిని ప్రేమించిన హీరో.. తన ప్రేమను ఎలా దక్కించుకుంటాడు అనే అంశంపై కథ సాగుతుంది. అయితే, ఎంతో కష్టపడి తనను పెళ్లి చేసుకుంటాడు. పెద్దలు కూడా తమ కోపం తగ్గించుకొని హీరో తల్లి దండ్రులు బొంబాయి వెళ్తారు. కానీ, ఆ సమయంలోనే అక్కడ మాత కలహాలు మొదలవుతాయి. ఏ కలహాల నుండి వాళ్లు ఎలా తపించుకుంటారు అనేది అసలు కథ.

**జై జవాన్:** అక్కినేని నాగేశ్వరరావు, భారతి ప్రధానపాత్రల్లో వచ్చిన సినిమా జై జవాన్. ఈ సినిమా 1970, ఫిబ్రవరి 26న విడుదలయింది. దేశభక్తుడు, స్వాతంత్ర్యా సమరయోధుడి కథగా వచ్చిన ఈ సినిమా అప్పట్లో చాలా మంచి ఆదరణను తెచ్చుకుంది. ఈ సినిమాలోని స్వతంత్ర భారతయోధుల్లారా సవాలేదుర్కొని కదలండి.. అనే పాట అప్పుడప్పుడు స్వాతంత్ర్య దినోత్సవం సమయంలో వినిపిస్తూ ఉంటుంది.







• దివి వధ్యా

## త్వరలోనే నితిన్ 36వ సినిమా షూటింగ్



వైవిధ్యమైన సినిమాలు, పాత్రలతో తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో నితిన్ తన 36 సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెర్సటైల్ డైరెక్టర్ వి.ఐ.ఆనంద్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. పవన్ కుమార్ సమర్పణలో సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రథ సప్తమి సందర్భంగా సైఫై ఎంటర్‌టైనర్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. విభిన్నమైన కథలు, కథనాలతో సినిమాలను రూపొందించే దర్శకుడు వి.ఐ.ఆనంద్ మరోసారి ఈ భారీ ప్రాజెక్ట్‌తో క్రియేటివ్ బౌండరీస్ రేంజ్‌ను మరింత పెంచటానికి సిద్ధమయ్యారు. సినీ ప్రేక్షకులకు ఇప్పటి వరకు చూడని సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చేలా ఈ క్రేజీ సినిమా రూపొందనుంది. ఊరు పేరు భైరవకోన చిత్రం తర్వాత ఈ విజనరీ డైరెక్టర్ హై కాన్సెప్ట్ సైఫై ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులను మెప్పించనున్నారు. టాలెంటెడ్ యాక్టర్ నితిన్ హీరోగా నటిస్తుండటంతో ఈ మూవీపై ఎగ్జయిట్‌మెంట్ మరింతగా పెరిగింది. వెర్సటైల్, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకునే నితిన్ వంటి కథానాయకుడితో..క్వాలిటీ సినిమాలను గ్రాండ్ స్కేల్‌లో సినిమాను రూపొందించే శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ సంస్థ చేతులు కలపటం ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈ ప్రెస్టీజియస్ కాంబోను చూస్తుంటే సినిమాపై నిర్మాత శ్రీనివాస చిట్టూరికి ఉన్న ప్యాషన్ కనిపిస్తోంది. జనవరి 25 రథ సప్తమి సందర్భంగా ఈ సినిమాను అధికారికంగా అనౌన్స్ చేశారు.

## 'చాయ్ వాలా'ని అందరూ చూసి హిట్ చేయండి

- కమిషనర్ సజ్జనార్



శివ కందుకూరి హీరోగా హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాధా వి పాపుడిప్పు నిర్మించిన చిత్రం 'చాయ్ వాలా'. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, తేజు అశ్విని, రాజ్‌కుమార్ కసిరెడ్డి, చైతన్య కృష్ణ, వడ్లమాని శ్రీనివాస్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ప్రమోద్ హర్ష ఈ మూవీకి దర్శకత్వం వహించారు. వెంకట్ ఆర్ పాపుడిప్పు సహ నిర్మాతగా వస్తున్న ఈ సినిమాకి ప్రశాంత్ ఆర్ విహారి సంగీతమందించారు. ఈ మూవీని ఫిబ్రవరి 6న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో టైటిల్ సాంగ్‌ను శుక్రవారం నాడు విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో సిటీ కమిషనర్ సజ్జనార్, నీలోఫర్ ఫౌండర్ బాబురావు, కిమ్స్ ఎండీ రవి కిరణ్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సాంగ్ లాంఛ్ ఈవెంట్‌లో...సిటీ కమిషనర్ సజ్జనార్ మాట్లాడుతూ .. 'మన జీవితంలో చాయ్ అనేది ఎంతో ముఖ్యమైనదిగా మారింది. ఈ 'చాయ్ వాలా' టైటిల్ సాంగ్ చాలా బాగుంది. శివ కందుకూరి లాంటి యంగ్ హీరో, రాజీవ్ కనకాల లాంటి సీనియర్ యాక్టర్స్ ఇందులో నటించారు. నీలోఫర్ బాబుగారు అందరికీ స్పూర్తి. ఆయన ఈ మూవీని ఎక్కువగా ప్రమోట్ చేయాలి. ఫిబ్రవరి 6న ఈ చిత్రం రాబోతోంది అన్నారు.

## ఎడారిలో దివి అందాలు



తెలుగు తెరపై తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి దివి వధ్యా.. 2019లో వచ్చిన మహర్షి సినిమా ద్వారా సినీరంగంలోకి అడుగు పెట్టింది. దివి బిగ్‌బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సాధారణంగా మోడ్రన్ దుస్తుల్లో కనిపించే దివి, ఈసారి సాంప్రదాయ చీరకట్టులో ఎడారిలో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఎర్రటి ఎండలో, బంగారు వర్ణపు ఇసుక తిన్నెల మధ్య ఆమె సోయగం చూసి అభిమానులు ఫిదా అవుతున్నారు. అతి తక్కువ సమయంలో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న నటీమణుల్లో దివి ఒకరు . మండుతున్న ఎండలో కూడా తన చిరునవ్వుతో వాతావరణాన్ని చల్లబరుస్తోందంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తుతున్నారు. బిగ్ బాస్ సీజన్ 4 ద్వారా అందరికి పరిచయం అయిన దివి, కేవలం నటనతోనే కాదు తన డ్రెస్సింగ్ సెన్స్‌తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఇక ఆమె బిగ్ బాస్ హౌస్ లో 49 రోజులపాటు ఉండి ఎలిమినేట్ అయింది. అటు అందం, ఇటు నటన రెండూ ఉన్నప్పటికీ సరైన మూవీ దొరకక.. సినిమాల్లో ఇప్పటివరకు మంచి పాత్రలు దొరకక, సైడ్ క్యారెక్టర్లకే పరిమితమైనది. ప్రస్తుతం మంచి అవకాశం కోసం ఎదురు చూస్తుంది. ఇక కొన్ని చిన్న సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో నటిస్తూ బిజీగా కొనసాగుతోంది. ఈ లేటెస్ట్ ఫోటోషూట్‌లో ఆమె ధరించిన చీర ఆమె వొంపుసొంపులు ఫోటోలకు మరింత గ్లామర్‌ను తెచ్చిపెట్టాయి. ఎడారి గాలులకు ఎగురుతున్న కొంగు, తీక్షణమైన చూపులతో ఆమె ఇస్తున్న ఫోజులకు కుర్రకారు కవితలు కడుతున్నారు. ఒక పిక్ లో ఆమె గ్లాస్సెస్ ఆమె అందాన్ని మరింత పెంచేశాయి. ఒకవైపు గ్లామర్‌ను ప్రదర్శిస్తూనే, మరోవైపు భారతీయ నారిగా చీరలో ఉన్న హోయలు ఆమెకే చెల్లాయి. దివి ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్ది నిమిషాల్లోనే వేల సంఖ్యలో లైకులు, కామెంట్లు వచ్చి చేరాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044